JEE MAIN - 2023
ఆలిండియా టాప్ ర్యాంకులతో జెఈఈ చరిత్రను తిరగరాసిన నారాయణ
ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 3 ర్యాంకులు నారాయణవే
2 5 6
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

JEE MAIN - 2023
వివిధ కేటగిరీలలో 5 ఫస్ట్ ర్యాంకులు నారాయణవే
1 1 1 1 1
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95, పేజీలు : 12 వెల : 6.50

44 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

# నారాయణ
విద్యాసంస్థలు - ఇండియా

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో

## ఆలిండియా టాప్ 10లో 3 ర్యాంకులతో, ఆలిండియా టాప్ 100లోపు 25 ర్యాంకులతో
## ప్రత్యర్థుల రికార్డులను బ్రేక్ చేసిన నారాయణ

1st Rank — P LOHIT ADHITYA SAI, HT No. 230310112476
1st Rank — SAI DURGA REDDYNANDIPATI, HT No. 230310273976
1st Rank — DHEERAVATH THANUJ, HT No. 230310378987
1st Rank — DESHANK PRATAP SINGH, HT No. 230310167803
1st Rank — MD SAHIL AKHTAR, HT No. 230310765433



2 — LOHIT ADITYA SAIP, HT No. 230310112476
2 — BAGADI SHASHANK, HT No. 230310333539
3 — SUJAY A, HT No. 230310210373
3 — BAGADI SHASHANK, HT No. 230310333539
5 — N.K.VISHWAAJITH, HT No. 230310366546
5 — KAUSHAL VIJAYVERGIYA, HT No. 230310233253
6 — SAI DURGA REDDY N, HT No. 230310273976
6 — MANYAK SONI, HT No. 230310210909
7 — RAJAT DAS, HT No. 230310126416
7 — SURAJ GURUNATH K, HT No. 230310296132
8 — S VENKATA ADITYA, HT No. 230310655506
9 — BAVURUPUDI RITWIK, HT No. 230310276153

## JEEలో నారాయణే అసలైన లీడర్ అనటానికి కొన్ని కారణాలు

All India Open Category

3 Top Ranks in Below 10

25 Top Ranks in Below 100

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో
తెలుగు రాష్ట్రాల్లో టాప్ 6 ర్యాంకుల్లో 3 ర్యాంకులు వస్తే 2 నారాయణవే
66% నారాయణ ర్యాంకులే
ప్రత్యర్థులెవ్వరికీ ఇది లేదు

Narayana School Student
ALL INDIA 1st MARK FROM TELUGU STATES
1st Mark
300/300 Marks
P LOHIT ADHITYA SAI
APPL NO: 230310112476

JEE-MAIN 2023 లో
అన్ని కేటగిరీలలో
5 ఆలిండియా 1st ర్యాంకులు
నారాయణకు మాత్రమే స్వంతం
ఏ ఇతర విద్యాసంస్థ తెలుగు రాష్ట్రాల్లో ఇన్ని 1 ర్యాంకులు సాధించలేదు.
ప్రతి కేటగిరి విద్యార్థి మీద నారాయణ విద్యాసంస్థలు చూపించే వ్యక్తిగత శ్రద్ధకి ఇదే నిదర్శనం.

## ALL INDIA OPEN CATEGORY RANKS IN JEE-MAIN 2023

2nd Rank — P LOHIT ADHITYA SAI, HT No. 230310112476
5th Rank — KAUSHAL VIJAYVERGIYA, HT No. 230310233253 (N-PREP)
6th Rank — N SAI DURGA REDDY, HT No. 230310273976

12 DESHANK PRATAP SINGH, APPL NO: 230310167803
14 SUJAY A, APPL NO: 230310210373
25 M.L.N.MADHAV BHARDWAJ, APPL NO: 230310256940
26 SOHAM DAS, APPL NO: 230310332864
30 N.K.VISHWAAJITH, APPL NO: 230310366546
34 MANYAK SONI, APPL NO: 230310210909
38 ASTEEK NARAYAN, APPL NO: 230310176703
40 C MIKHIL, APPL NO: 230310088534
45 RIDAM JAIN, APPL NO: 230310159797
55 S VENKATA ADITYA, APPL NO: 230310655506
57 KUKKALA AASHRITHA REDDY, APPL NO: 230310281018
65 BALAAJI REDDY NAGIREDDY, APPL NO: 230310107985
66 BAVURUPUDI RITWIK, APPL NO: 230310276153
67 V HEMANTH REDDY, APPL NO: 230310125263
69 SWAYAM SARTHAK, APPL NO: 230310173186
71 M VENKATA PRANAY, APPL NO: 230310180903
72 V VENKATA SAI SURYA PRAKASH, APPL NO: 230310280808
73 DOMA GOWTHAM REDDY, APPL NO: 230310088658
80 B.SOMANATH VASANTH, APPL NO: 230310278801
82 KARTIK GOYAL, APPL NO: 230310053030
85 ACHINTYA MATHUR, APPL NO: 230310138499
100 SUMEDHSS, APPL NO: 230310488287

అన్ని కేటగిరీలలో ఆలిండియా టాప్ 10 లో 17 ర్యాంకులు
నారాయణకు మాత్రమే స్వంతం
ఏ ఇతర విద్యాసంస్థకి ఇన్ని ర్యాంకులు లేవు

Below 100 — All Category Ranks — 112

Below 1000 — Open Category Ranks — 158

Below 1000 — All Category Ranks — 675

మొత్తం దేశంలో 300/300 మార్కులు సాధించిన 4 గురు విద్యార్థుల్లో 1 విద్యార్థి నారాయణ తెలుగు రాష్ట్రాల విద్యార్థే
25% ఫలితాలు నారాయణవే

drusya

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

# NARAYANA BELOW 100 ALL CATEGORY RANKS

| | | |
|---|---|---|
| 11 | V V S S PRAKASH | APPL NO: 230310280808 |
| 11 | V.HEMANTH KUMAR | APPL NO: 230310310804 |
| 12 | DESHANK PRATAP SINGH | APPL NO: 230310167803 |
| 12 | NARAYANA RIKHITH | APPL NO: 230310120392 |
| 13 | B.SOMANATH VASANTH | APPL NO: 230310278801 |
| 14 | SUJAY A | APPL NO: 230310210373 |
| 14 | ABDUR REHMAN MD | APPL NO: 230310517018 |
| 14 | BHARATHYANADI Y | APPL NO: 230310156387 |
| 15 | DHEERAJ NAIK N | APPL NO: 230310230541 |
| 16 | EBRAHIM | APPL NO: 230310410470 |
| 18 | DHEERAJ KUMAR M | APPL NO: 230310241601 |
| 18 | V PREM SANTHOSH | APPL NO: 230310311191 |
| 19 | VENNELA YASASVI NAIDU | APPL NO: 230310115380 |
| 19 | PRANAV MAREPALLI | APPL NO: 230310267766 |
| 19 | BANOTH THARUN TEJ | APPL NO: 230310216243 |
| 20 | B. VAISHNAVI | APPL NO: 230310331282 |
| 21 | AJAY KUMAR PUDI | APPL NO: 230310253414 |
| 23 | SRIRAM MANI TEJ | APPL NO: 230310395230 |
| 24 | HITEESH KUMAR K | APPL NO: 230310750576 |
| 25 | M.L.N.MADHAV BHARDWAJ | APPL NO: 230310256940 |
| 26 | SOHAM DAS | APPL NO: 230310332864 |
| 27 | RAKESH DIVVELA | APPL NO: 230310075687 |
| 27 | KASTURI UMESH | APPL NO: 230310477280 |
| 28 | M NAIDU SUVVADA | APPL NO: 230310160738 |
| 29 | JOEL TENNY S | APPL NO: 230310413898 |
| 30 | L SAI HARSH | APPL NO: 230310233438 |
| 30 | PAARDHEEV KUMAR VOGGU | APPL NO: 230310437446 |
| 30 | N.K.VISHWAAJITH | APPL NO: 230310366546 |
| 32 | MODEM MANOJ VARMA | APPL NO: 230310300379 |
| 34 | MANYAK SONI | APPL NO: 230310210909 |
| 36 | JASWIN REDDY M | APPL NO: 230310080043 |
| 36 | CV KARTHIK SAI | APPL NO: 230310153810 |
| 36 | SURESH GUGULOTH | APPL NO: 230310439597 |
| 37 | K PUSHPA KUMAR REDDY | APPL NO: 230310417393 |
| 38 | ASTEEK NARAYAN | APPL NO: 230310176703 |
| 38 | SHASANK REDDY PINNU | APPL NO: 230310074035 |
| 39 | HARSHA VARDHANM V V | APPL NO: 230310117014 |
| 40 | C MIKHIL | APPL NO: 230310088534 |
| 41 | TEJA SRI PEELA | APPL NO: 230310130947 |
| 43 | VARUNSIVA SAI M T | APPL NO: 230310436436 |
| 44 | RISHI PALLEPOGU | APPL NO: 230310438557 |
| 45 | RIDAM JAIN | APPL NO: 230310159797 |
| 46 | OM CHAUDHARI | APPL NO: 230310621917 |
| 49 | A KAMESHWARA RAO | APPL NO: 230310435335 |
| 49 | JARUPULA ROOPESH | APPL NO: 230310147554 |
| 49 | GUJJULLA NARESH | APPL NO: 230310417572 |
| 50 | HOMA PRAMODH VARRI | APPL NO: 230310176381 |
| 52 | MADHAV POTHINA | APPL NO: 230310178684 |
| 52 | P.B. AKIL TEJA | APPL NO: 230310418687 |
| 55 | S VENKATA ADITYA | APPL NO: 230310655506 |
| 55 | ANANYA LATCHUPATULA | APPL NO: 230310134049 |
| 57 | K AASHRITHA REDDY | APPL NO: 230310281018 |
| 58 | SANCHANA AJAY KUMAR | APPL NO: 230310216081 |
| 58 | GANGADHARA RAO MEDA | APPL NO: 230310422501 |
| 60 | KRISH TUNDWAL | APPL NO: 230310135190 |
| 62 | GONE NISHANTH | APPL NO: 230310133017 |
| 62 | ANKUSH CHOUDARY | APPL NO: 230310051752 |
| 63 | MANOHAR KUMBHA | APPL NO: 230310487154 |
| 63 | K REDDY SAMIREDDY | APPL NO: 230310405497 |
| 65 | BALAAJI REDDY N | APPL NO: 230310107985 |
| 65 | SRUJAN RAJ REDDY CH | APPL NO: 230310099568 |
| 66 | BAVURUPUDI RITWIK | APPL NO: 230310276153 |
| 66 | B SAI AAKARSHA NAIK | APPL NO: 230310184350 |
| 67 | V HEMANTH REDDY | APPL NO: 230310125263 |
| 67 | J ADARSH | APPL NO: 230310132390 |
| 67 | M SAINATH | APPL NO: 230310469546 |
| 69 | SWAYAM SARTHAK | APPL NO: 230310173186 |
| 70 | ANU SRI M | APPL NO: 230310136207 |
| 71 | M VENKATA PRANAY | APPL NO: 230310180903 |
| 72 | VVS SURYA PRAKASH | APPL NO: 230310280808 |
| 73 | DOMA GOWTHAM REDDY | APPL NO: 230310088658 |
| 73 | K RAHUL KUMAR REDDY | APPL NO: 230310206938 |
| 74 | K RAGHAVENDRA REDDY | APPL NO: 230310469960 |
| 76 | CHAGANTI VAMSHI | APPL NO: 230310260455 |
| 79 | AMARA GAYATRIMANAM | APPL NO: 230310373507 |
| 80 | B.SOMANATH VASANTH | APPL NO: 230310278801 |
| 81 | SAI DEEPIKA LAVOORI | APPL NO: 230310280444 |
| 82 | KARTIK GOYAL | APPL NO: 230310053030 |
| 82 | L. NIKHIL | APPL NO: 230310290744 |
| 84 | I. SATHWIK GOUD | APPL NO: 230310429901 |
| 84 | V SRINIVAS KRISHNA K | APPL NO: 230310665030 |
| 85 | ACHINTYA MATHUR | APPL NO: 230310138499 |
| 85 | P. SRUJAN SHYAM | APPL NO: 230310468392 |
| 87 | E. ABHILASH | APPL NO: 230310302605 |
| 90 | YASH KRISHNANI | APPL NO: 230310669290 |
| 92 | VIGNAN SRIKESHBATHINI | APPL NO: 230310189777 |
| 92 | Y. RAGHAVI | APPL NO: 230310242015 |
| 94 | NAGA MANI LAKSHMI S | APPL NO: 230310382833 |
| 95 | THAMMANENI DHEERAJ | APPL NO: 230310420938 |
| 98 | B. PRASANTH | APPL NO: 230310404128 |
| 99 | NAGA SAI MANDA | APPL NO: 230310658207 |
| 100 | SUMEDHSS | APPL NO: 230310488285 |
| 100 | VENKATA PAVAN KUMAR T | APPL NO: 230310179376 |

## ప్రత్యర్థులెవ్వరు సాధించలేని నారాయణ ఫలితాల వృద్ధిశాతం

**10 BELOW ALL CAT.**
2022: 10 → 2023: 17
70% Growth

**100 BELOW OPEN CAT.**
2022: 16 → 2023: 25
56% Growth

**100 BELOW ALL CAT.**
2022: 93 → 2023: 112
20% Growth

**1000 BELOW OPEN CAT.**
2022: 113 → 2023: 158
40% Growth

**1000 BELOW ALL CAT.**
2022: 579 → 2023: 675
17% Growth

**TOTAL QUALIFIED NARAYANA STUDENTS FOR JEE ADV. 2023**
**19129**

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

SRAMAYEVA JAYATHE
# నారాయణ విద్యాసంస్థలు - ఇండియా

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 95, పేజీలు : 12 వెల : 6.50

రెజ్లర్ల డిమాండ్ల పరిష్కారానికి హామీ 5లో
గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్ర చికిత్స


ఎర్ర గంగిరెడ్డి

## వివేకా హత్యకేసు సిబిఐ కోర్టులో లొంగిపోయిన ఎర్ర గంగిరెడ్డి

**పులివెందుల, మే 5, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి అలియాస్ తుమ్మల గంగిరెడ్డి శుక్రవారం హైదరాబాదులోని సీబీఐ కోర్టులో లొంగిపోయారు. ఏప్రిల్ 30వ తేదీన తెలంగాణ హైకోర్టు ఎర్రగంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు సీబీఐ కోర్టులో మే 5లోగా లొంగిపోవాలని, లేనిపక్షంలో సీబీఐ అధికారులు ఎర్రగంగిరెడ్డిని అరెస్టు చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఎర్రగంగిరెడ్డి సీబీఐ కోర్టులో లొంగిపోయారు. వివేకా హత్యకేసులో ప్రధాన నిందితుడిగా, హత్యకు ప్లాన్ రూపకల్పనలో ఎర్ర గంగిరెడ్డి ప్రధానపాత్ర ఉన్నట్లు సీబీఐ అధికారులు గుర్తించారు. ఎర్ర గంగిరెడ్డి ఆదేశాల మేరకే దస్తగిరి, ఉమాశంకర్‌రెడ్డి, సునీల్‌కుమార్ యాదవ్‌లు హత్యచేశారని, ఈ హత్యవెనుక వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలు ఉన్నారని, వారి ఆదేశాలతోనే ఎర్రగంగిరెడ్డి ఈ ముగ్గురితో కలిసి హత్యకు పాల్పడినట్లు దస్తగిరి పలుమార్లు తన వాంగ్మూలంలో తెలిపారు. సీబీఐ అదికారులు కూడా ఎర్రగంగిరెడ్డికి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని తెలంగాణ ≫7



### అమరావతి పరిధిలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి
# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్
### మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలన్న రైతుల పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి పేదల ఇళ్లస్థలాల పట్టాల పంపిణీకి ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఆర్-5 జోన్‌పై రైతుల పిటిషన్ ఏపీ హైకోర్టు తిరస్కరించింది.ఇళ్ళ స్దలాల పంపిణీ కోర్టు తీర్పుకు లోబడి ఉండాలన్నారు. రాష్ట్రంలో సీర్డీఏ పరిధిలోని ఏ ప్రాంతానికి చెందిన పేదలకైనా రాజధాని అమరావతిలో 1134 ఎకరాల్లో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణ యించింది. గుంటూరు(550,65 ఎకరాలు), ఎన్టీఆం(583.93)జిల్లా కలెక్టర్లకు భూబదలాయింపు నిమిత్తం సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతిని ఇస్తూ పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి ఈ ఏడాది మార్చి31 జీవో 45 జారీ చేసారు.ఆ జీవోను సవాలు చేస్తూ రాజధాని ప్రాంత రైతులు యు. శివయ్య,కె.రాజేశ్, బెజవాడ రమేశ్‌బాబు, ఆలూరి రాజేశ్ కుర్రా బ్రహ్మ, కట్టా రాజేంద్రనాధ్ హైకోర్టులో వేర్వేరుగా హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసారు.ఆయా పిటిషన్లపై ఉన్నత న్యాయస్దానం ఈ అంశంపై హైకోర్టు వాదన ప్రతివాదనలు విన్నది,విచారణ ముగించినట్లు ప్రకటించింది. తీర్పును రిజర్వ్ చేసినట్లు వెల్లడించింది.ఈ పిటిషన్ వ్యవహారంపై మధ్యంతరం ఉత్తర్వులు ఇవ్వాలన్న రైతులవాదనలను హైకోర్టు త్రోసిపుచ్చింది.దీనిపై సుప్రీంకోర్టు రైతులకీలక వ్యాఖ్యలు చేసింది. ≫7

### సంపూర్ణ అక్షరాస్యత కోసం..
# 100% పట్టభద్రులు కావాలి
### వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బు జమ
### గత ఆరునెలల్లో 16,668 మందికి ఈరెండు పథకాలతో లబ్ధి: సీఎం జగన్



శుక్రవారం విజయవాడలో వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా ఖాతాలకు సంబంధించి భారీ నకలు చెక్కును ఆవిష్కరిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడంలేదన్నారు.నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు,షాదీతోఫా కార్యక్రమం ద్వారా లబ్దిలభించాలంటే వధువు,వరులు ఇద్దరు కచ్చితం 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు.బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు చదువులనుప్రోత్సహించడం,పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్ళిళ్ళకు అరడగా నిలుస్తున్నామన్నారు.ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి 2023 జనవరి- మార్చి త్రైమాసికం(మూడు నెలల్లో)లో వివాహం చేసుకున్న అర్హులైన 12,131 మంది లబ్దిదారులకు వైఎస్సార్ కల్యాణ మస్తు, వైఎస్సార్ షాదీతోఫా కింద రూ.87.32కోట్లు ఆర్థిక సాయాన్ని వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్‌నొక్కి సీఎం జగన్ ప్రారంభించారు.ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు. నేడు సీఎం జగన్ లబ్ది దారులకు అందించిన సాయంతో కలిపి గడిచిన ఆరు నెలల వ్యవధిలో 'వైఎస్సార్ కల్యాణ మస్తు', 'వైఎస్సార్ షాదీతోఫా' కార్యక్రమం కింద 16, 668మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.125.50 కోట్లు జమ చేసినట్లు ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు,కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు.జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా స్దాయి ఉన్నతాధికారులతో నిర్వ హించిన వర్చువల్ సమావేశంలోసీఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చది వించి,వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్‌సి,ఎస్‌టీ. బీసీ, మైనార్టీలు,దివ్యాంగులు,భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్సార్ కల్యాణమస్తు కార్యక్రమంద్వారాను మైనార్టీ యువతులకు వైఎస్సార్ షాదీతోఫాను అందిస్తున్నామన్నారు. ≫7

## ఇక ఆర్టీసీలో బ్రేక్ జర్నీకి అవకాశం,మల్టీ టికెటింగ్ సదుపాయం కూడా.. 7లో
ఏ బస్సు మారినా
ఏకకాలంలో రిజర్వేషన్
మొదటి దశలో 137 పట్టణాలలో అమలు

## దక్షిణ మధ్య రైల్వేలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణ
రికార్డు నెలకొల్పిన ద.మ.రైల్వే 9లో



## మంటల్లో మణిపూర్
### తీవ్ర రూపం దాల్చిన హింస
### బిజెపి ఎమ్మెల్యేపై మూకదాడి
### పలు ప్రాంతాల్లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

**ఇంఫాల్, మే 5:**ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఉంగ్జాగిన్‌వాల్టేపై ఆ రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వాల్టేను ఇంఫాల్‌లోని రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌మెడికల్ సైన్సెస్(రిమ్స్)లో చేర్పించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గురువారం సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌తో మాట్లాడి ఇంటికి తిరిగి వెళ్తుండగా ఆయనపై ఓ మూకదాడికి పాల్పడింది. దాడిలో ఆయన డ్రైవర్ కూడా గాయపడ్డారు. ఆయన వ్యక్తిగత కార్యదర్శి దాడి నుంచి తప్పించుకున్నారు. బిజెపి గతప్రభుత్వంలో వాల్టే గిరిజన వ్యవహారాలశాఖ మంత్రిగా పని చేశారు. వాల్టే గిరిజన కుకీ తెగకు చెందినవారు. ఎస్‌టి హోదా కోసం డిమాండ్ చేస్తున్న మైతై వర్గానికి వ్యతిరేకంగా మణిపూర్‌లోని గిరిజన సంఘాలు బుధవారం నుంచి ఆందోళనలు చేపట్టాయి. పర్వత ప్రాంతంలోని 10 జిల్లాల్లో గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. దాంతో, మైతై వర్గానికీ, గిరిజనులకూ మధ్య పలు చోట్ల ఘర్షణలు తలెత్తాయి. ప్రార్థనా స్థలాలు, వాహనాలు, దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘర్షణలను కట్టడి చేయడం కోసం సైనిక బలగాలను రంగంలోకి దించారు. పలుచోట్ల కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేశారు. ఆ రాష్ట్ర జనాభాలో మైతై వర్గానికి చెందినవారు 53 శాతం వరకూ ఉండగా, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన వర్గాలు 40 శాతం వరకూ ఉన్నారు. దాంతో, మణిపూర్ సమాజం నిట్టనిలువునా చీలిపోయిన పరిస్థితి.ఈ హింసాత్మక ఘర్షణల్లో ఇప్పటికే పలువురుమరణించినట్లు తెలుస్తోంది. అయితే, మరణాల సంఖ్య ఎంత అనేది ≫7

# ఆరోగ్య సేవలు భేష్
### ప్రజావైద్యంపై రాష్ట్రప్రజలకు పెరిగిన నమ్మకం
### ఇంకా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నాం
### నాడు- నేడు వైద్యం పథకానికి రూ.3,830 కోట్లు వ్యయం: రాష్ట్ర ఆరోగ్యమంత్రి విడదల రజిని


శుక్రవారం అనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రజల్లో ప్రజా వైద్యంపై నమ్మకం గొప్పగా వుందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మరియు వైద్య విద్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఎలాంటి వైద్యసేవలు అందుతున్నాయి, లంచాలు ఎవరైనా అడుగుతున్నారా, మందులు ఉచితంగా ఇస్తున్నారా, టెస్టులు బయట చేయించుకోవాలని సూచిస్తున్నారా అని ప్రభుత్వం తరుపున తామే ప్రశ్నలు అడుతున్నప్పుడు మెజార్టీ ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య మంత్రి విడదల రజిని శుక్రవారం అనంతపురం జిల్లాలో పర్యటించారు. మొదట ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ప్రజాప్రతినిధులను కలిసి నేరుగా సర్వజన ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించారు. ఆసు పత్రిలో పిల్లల విభాగం, గర్భిణీల విభాగంలో రోగులను ఆత్మీయంగా పలుకరిస్తూ వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఎంఒటి ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. అటు నుండి సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావైద్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో వైద్యులు ఇం టింటికి వెళ్లి రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టే ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. 49 వేల మంది పైచిలుకు మంది వైద్యసిబ్బంది నియామకాలు చేపట్టడంపై ఇతర రాష్ట్రాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రజావైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం జీరో వేకెన్సీ విధానాన్ని అవలంభిస్తోందన్నారు. 3820 కోట్ల ఖర్చుతో చేపట్టిన నాడు-నేడు వైద్యం పనులతో మౌళిక వసతులు ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించామన్నారు. వాటిలో ఐదు కాలేజీల్లో వచ్చే విద్యాసంవత్సరం ≫7

## పది రోజుల్లో టీచర్ల బదలీ ప్రక్రియ
### విద్యామంత్రి బొత్స



**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో పది రోజుల్లో ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియ ప్రారంభిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో శుక్రవారం మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశం అయ్యారు. కొత్త విద్యా సంవత్సరంలో తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చించారు.బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వ ఆలోచనను ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ప్రభుత్వ ప్ర తిపాదనలు ఉపాధ్యాయ సంఘాలు ఆమోదించాయని బొత్స సత్యనారాయణ వెల్లడించారు.యాప్ వల్ల సమయం వృథా అవుతోందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయన్నారు.దీని ద్వారా పని ఒత్తిడి తగ్గిస్తామని బొత్స తెలిపారు. టీచర్లను బోధనపైనే దృష్టి పెట్టాలని సూచించినట్లు చెప్పారు. డిజిటలైజేషన్ చేసేలా అన్ని జిల్లాల్లో బైజూస్ కంటెంట్ పెడుతున్నామని తెలిపారు.అందుకు కావాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలు మొదలైన 3 రోజుల్లోనే విద్యా కానుక అందిస్తామన్నారు. విద్యా కానుకను ఒకే కిట్‌గా చేసి స్కూల్ పాయింట్లకు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.పిల్లలకు మెరుగైన విద్య అందించడం కోసం ప్రభుత్వ కొత్త విధానాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ ఏడాది కేవలం 18రోజుల్లోనే పదో తరగతి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు.ఎలాంటి లీకేజీ లేకుండాపారదర్శకంగా ఫలితాలు విడుదలచేయబోతున్నమన్నారు.ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి మేరకు బదిలీలకు సంబంధించి పాత సర్వీసులనే పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి ≫7


చేతికొచ్చిన పంటతో మిర్చి రైతు

## గుంటూరు మిర్చిని ముంచిన అకాల వర్షం
### ధరలేక దిక్కుతోచని స్థితిలో రైతులు
### ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు

**కె.సురేష్‌బాబు/ గుంటూరు**

రాష్ట్రంలో పలు చోట్ల అకాల వర్షాలతో వాణిజ్య పంట రైతులు లబోదిబోమంటున్నారు. విస్తారంగా వర్షాలు కురవటంతో వాణిజ్యపంటల్లో ముఖ్యమైన ≫7

# రాపాకకు ఇసి తాఖీదు
### దొంగ ఓట్ల వ్యవహారంలో విచారణకు ఆదేశాలు
### వెంకటపతి రాజా ఫిర్యాదుపై స్పందించిన ఎన్నికల కమిషన్



**కోనసీమ బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** రాజోలు శాసనసభ్యుడు రాపాక వరప్రసాదరావుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఝలక్ ఇచ్చింది. గడిచిన మార్చి 24న సఃనేటిపల్లి మండలం అంతర్వేదిలో 2019 సార్వత్రిక ఎన్నికలలో తన గెలుపుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తలలోకి ఎక్కారు. అంతేకాకుండా ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపికి ఓటు వేస్తే తనకి 10కోట్లు ఇస్తామని టిడిపి నుండిభారీ ఆఫర్ వచ్చిందని అయితే తాను తిరస్కరించానని గొప్పలకు ఒక ప్రముఖ నాయకుని మెప్పు కోసం ఉత్తమ కుమార ప్రగల్భాలు పలికారు. తనరాజకీయ ప్రస్థానం గ్రామసర్పంచ్‌గా తన సొంత గ్రామం చింతలమోరిలో ప్రారంభమైయిందని, అక్కడి నుండి ప్రతి ఎలక్షన్‌లో వేరే ప్రాంతం నుండి తనకు అనుకూలంగా ఉండే కొంతమంది వ్యక్తులు వచ్చితనకు ఓట్లేసే వారని చెప్పుకొచ్చారు. చింతలమోరిలో తన నివాసానికి సమీపంలో ఉండే పోలింగ్‌బూత్‌లో ఇతరపార్టీల అభ్యర్థులు ఎవరూ పోలింగ్ కేంద్రాల్లో ఉండరని ఒకవేళ ఉన్నా కూడా దొంగ ఓట్ల కోసం ఎవరు అభ్యంతరాలు పెట్టేవారు కాదని, ఆ ఓట్లే తనకు గెలుపునకు కారణం అయ్యేవని అన్నారు. 2019 ఎన్నికల్లో కూడా తన అనుచరులు ఇదేవిధంగా పాల్పడటంతో గెలిచినట్లు పేర్కొనడంతో ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై పలు ప్రసారమాధ్యమాలు విపరీతంగా చర్చలు నిర్వహించడం, వివాదాస్పద వ్యాఖ్యలు వ్యవహారం రోజుకో మలుపు తిరిగింది. దీంతో రాపాక అప్పట్లో కొన్నాళ్ళు అజ్ఞాతంలో ఉన్నారు కూడా. మరోపక్క టిడిపి, జనసేన పార్టీలు రాపాక వరప్రసాదరావు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం సఖినేటిపల్లి మండలం కేసవదాసు పాలెంకు చెందిన జనసైనికుడు యెనుమల వెంకటపతి రాజా ఈ మెయిల్ ద్వారా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్ మీనాకు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు.

**రాపాక ఎన్నికపై విచారణ చేయండి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ శాసనసభ్యుడు రాపాక వరప్రసాద్ ఎన్నికపై విచారణ జరిపి నివేదిక పంపాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ ≫7

వార్త

సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు.

-వర్డ్స్ వర్త్

# 'ధరణి' ఇక్కట్లు ఇకనైనా తొలగేనా?


భూ హక్కుల రికార్డులను పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కొత్త రెవెన్యూచట్టం ఇన్నాళ్లయినా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది భూ యజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారో తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. తాజాగా ఈ విషయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కూడా ధరణిపోర్టల్‌తో మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించింది. న్యాయస్థానానికి వచ్చిన పిటిషన్ల ఆధారంగా పరిశీలిస్తే ముఖ్యంగా ఇరవై సమస్యలకుపైగా ఉన్నట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. వీటికి సంబంధించి జిల్లాకలెక్టర్ల ద్వారా మండలి రెవెన్యూ అధికారుల నుంచి అభిప్రాయాలు తీసుకొని చట్టప్రకారం నాలుగువారాల్లో సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిసిఎల్ఏను ఆదేశించారు. ధరణి సమస్యలు పరిష్కారం కొరకు విసిగివేసారిన కొందరు భూయజమానులు హైకోర్టును ఆశ్రయించారు. ధరణి సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. కనీసం ఇప్పుడైనా పాలకులు శ్రద్ధతీసుకొని ఈ సమస్యలు పరిష్కారం వైపు అడుగులు వేస్తారని ఆశించవచ్చు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకత్వంతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ఈ ధరణిపోర్టల్ సమస్యలవలయంగా మారింది. ఈ విషయాలు గతంలోనే ప్రభుత్వ దృష్టికి వస్తే ఉన్నతాధికారులతో సమీక్షించి క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేశారు. మెదక్‌జిల్లాలో ఒక గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై దరఖాస్తులు తీసుకున్నారు. ఆ చిన్న గ్రామం నుంచి దాదాపు రెండు వందలకుపైగా దరఖాస్తులురాగా పరిశీలించి పరిష్కారం చేస్తామని ఆనాడు హామీ ఇచ్చారు. కానీ వాటిలో కొన్ని ఇప్పటికీ పరిష్కారం కాలేదు. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనంచేసి ఆచరణసాధ్యం అవుతుందా?అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి సాంకేతిక నైపుణ్యం ఉందా? తదితర అంశాలు పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయా? అయితే ఎవరు పరిష్కరించాలి. తదితర కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గురించి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గత పాలకులు ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గలేదని చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానంలో కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం రికార్డుపరంగా ఎంతో ఉపయోగకరంగా కన్పిస్తున్నా ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరిగిసమయాన్ని వృధా చేసుకోవడమేకాదు ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో జరిగిన పొరపాట్లకు ఇప్పటికీ కొందరు రైతులు ప్రభుత్వం నుంచి పొందాల్సిన రైతుబంధులాంటి పథకాలు పొందలేకపోతున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల రికార్డుల నిర్వహణ కోసం భూమి హక్కుల చట్టం,1346ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358 ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేసింది. ఇన్నిచేసినా కచ్చితమైన రికార్డులు తయారు చేయలేకపోయారని చెప్పొచ్చు. శాసనసభలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆతర్వాత భూ కమాందుల మధ్య చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. రాజకీయాల అవసరాల కోసం పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్న విమర్శలు ఏనాటినుంచో వినిపిస్తున్నాయి. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచనాధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతూనేఉన్నారు. ఏదిఏమైనా ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణిపోర్టల్ చట్టం ఉపయోగకరంగా కన్పిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. అధికారులు చేసిన చిన్నచిన్న పొరపాట్లకు రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. దీన్ని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు ఉపయోగించుకొని పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. న్యాయస్థానం జోక్యం చేసుకున్న ఈతరుణంలో పాలకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెప్పించుకొని సమస్యలకు పరిష్కారం చూపగలిగితే ధరణిపోర్టల్ చట్టానికి అర్థంపర్థం ఉంటుంది.

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

పువ్వును గాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు గాని, మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్యలేవి?

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సింగ్‌పైచర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మహిళాలోకం విస్తుపోతుంది. నిరసన దీక్షకు నాయకత్వం వహించిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ సంబంధిత అధికారులపై విరుచుకుపడింది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వెనుక వేసుకొని రావడం తప్పు పట్టడం జరిగింది. మహిళాలోకం పిడికిలి బిగించి దేశమంతా ఉద్యమాలు చేపట్టక ముందే అతనిపై చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. వేధింపులకు గురి చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదు. కమిటీ వేసి విచారించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మగువలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### రయ్..రయ్..రాజకీయం

నిన్నమొన్నటి దాకా గతుకుల రోడ్డులో చెతక్ బండిపోయినట్టు సాగిన రాజకీయం ఇప్పుడు నేషనల్ హైవే మీద జెట్ స్పీడ్‌లో రయ్‌రయ్ మనిఊరుకుతోంది. రాజకీయ సమీకరణాలు బుల్లెట్ ట్రైన్ వేగంతో చాలాతొందరగా మారుతున్నాయి. ఇక తెలంగాణ అసెంబ్లీకి ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. దాంతో ప్రధాన రాజకీయ పార్టీల నేతలు జనంతో మమేకమయ్యే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే పావులు వేగంగా ఎవరికి వారు కదుపుతున్నారు. మొన్నటివరకు అధికార బిఆర్ఎస్‌పార్టీ, కేంద్ర అధికార పార్టీ బిజెపి మధ్యనే పొలిటికల్ ఫైట్ వెరీ టఫ్‌గా ఉంటుందనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉండేది. కాగా ఇటీవల టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య మాటల యుద్ధం చూస్తే ఒకసారి రసవత్తరంగా రాజకీయ ముఖచిత్రం మారింది.

-అంబీర్ శ్రీకాంత్, హైదరాబాద్

### ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు,మెనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చిన పార్టీలు ఖచ్చితంగా అమలుచేయాల్సిన అవసరం ఉంది. ఇచ్చిన హామీలను అధ్యయనం చేయాలి.ఇచ్చిన హామీలు నీటిమూటలు కాకుండా ఉండేలా చూడాలి. ప్రతిపక్షాలు బలంగా తయారవుతున్నాయి. ఈ తరుణంలో ఇచ్చిన హామీలు నెరవేర్చితే ప్రతిపక్షాలకు చెంపపెట్టు అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రచారం కోసమే ఆదేశాలు

గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో పంటనష్టం తీవ్రంగా జరిగింది. ఈ సందర్భంగా నష్టం అంచనా లెక్కలను త్వరగా తయారు చేయమని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అయితే గత మార్చి మాసంలో కూడా అధికవర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టం అంచనాలే ఇంకా పూర్తికాలేదు. ఇచ్చే సాయం అరకొర. అందులో అంతులేని జాప్యం. ముఖ్యమంత్రి నిత్యం అన్నిఅధికార,అనధికార కార్యక్రమాలకుహాజరు కావడం చూస్తున్నాం. నష్టపోయిన రైతులను పరామర్శించకపోవడం వారికి రైతులపైఉన్న ప్రేమకు అద్దంపడుతున్నది. 70శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడిన మన రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. పంటలు నష్టపోయిన రైతులు రుణాల ఊబిలో కూరుకుపోయి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతాంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

ప్రజాస్వామ్యానికి గుండెకాయలాంటి రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, విధులు బాధ్యతలు సుమారు 75 సంవత్సరాల ముందే బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరచడం ఆయన ముందు చూపునకు నిదర్శనం. కానీ సామాన్య ప్రజలకు పౌర విధులు, బాధ్యతలపై అవగాహన తక్కువ. అందువల్ల విద్యార్థి దశలో ఇప్పటికే ఉన్న పాఠ్యపుస్తకాలతోపాటుగా వేరుగా తప్పనిసరి ఉత్తీర్ణత పొందేలా రాజ్యాంగం ప్రత్యేక పాఠ్యపుస్తకంగా సిలబస్‌లో పొందుపరచాలి. అంతేగాక స్వచ్ఛంద సంస్థలు, మీడియా, రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### చైన్ స్నాచర్ల ఆగడాలు

రోజురోజుకి చైన్ స్నాచర్ల ఆగడాలు పెరిగిపోతున్నాయి. ఒక టూవీలర్, ఒక మనిషి సహాయం ఉంటే చాలు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కొందరి మహిళల మెడలో గొలుసు లాగే సమయంలో మహిళలు కిందపడి గాయాలపాలవుతున్నారు. కొందరు టూ వీలర్ మీద వచ్చి అడ్రెస్ అడిగినట్టుగా నటించి గొలుసు లాక్కెళ్లిపోతున్నారు. వీరి దుశ్చర్యలు సమీపంలోని సిసికెమెరాల్లో రికార్డుఅవుతున్నాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు లేకపోవడం వల్ల పోలీసులు కూడా వీరిని పట్టుకోలేకపోతున్నారు. మహిళలు బయటకి వెళ్లేటప్పుడు నగలు ధరించకపోవడం మంచిది.

-ఎస్.కె. యాకూబ్ పాషా, ఖమ్మం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మేనిఫెస్టోలతో ప్రజాస్వామ్యం అపహాస్యం!

**ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటు చట్టాల్లో కానీ లేకపోవడం వల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. ఫలితంగా ఇష్టానుసారంగా మేనిఫెస్టోల్లో హామీల వర్షం కురిపిస్తున్నారు. అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తన మేనిఫెస్టోల ద్వారా ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతుంది. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకాని హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో, లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందూ వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, లేక ఆవేశంతోనో ప్రకటించడం, ఆ తర్వాత మాటమార్చడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిదికాదు. కీలకపదవుల్లో ఉన్న నేతలు అన్ని కోణాల్లో ఆలోచించి పెదవి విప్పాలి. వచ్చిన వాడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువని తనను అంతం చేయడానికే వచ్చాడని కులగురువు శుక్రాచార్యులు ఎన్ని విధాలుగా చెప్పినా మాటతప్పనని ప్రాణత్యాగానికి ఆనాడు బలిచక్రవర్తి సిద్ధపడ్డాడు. ఇలా పురాణ ఇతిహాసాల్లో ఎందరో మహానుభావులు ఇచ్చిన మాట కోసం సకలకష్టాలు అనుభవించి చివరకు ప్రాణాలు త్యాగం చేయడానికి కూడా వెనుకాడలేదు. మారిన కాలమాన పరిస్థితుల్లో అలా ఉంటారని, ఉండాలని అనుకోవడం అత్యాశేకాదు అవివేకం అవుతుందేమో. ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యంపాలవుతుందో అర్థం అవుతుంది. ప్రస్తుతం పోరుగునున్న కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఓట్లకోసం, సీట్ల కోసం అధికార కోసం, పదవుల కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలిగిస్తుంది. ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. చాలా మందినేతలు చేస్తున్న విన్యాసాలు, వ్యవహరిస్తున్న తీరుకు ప్రజాస్వామ్యవాదులే విస్తుపోతున్నారు. నిత్యం ప్రజలను ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించడం లేదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవని చెప్పొచ్చు. గతంలో ప్రచారం చేసిన నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము చేసిన కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమం, సేవలు,అలాగే భవిష్యత్తులో చేసే కార్యక్రమాలు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతో హుందాతనం ఉండేది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి మొదలుపెడితే శాసనసభ అయినా, పార్లమెంటు అయినా అదే తంతు జరుగుతున్నది. కొందరు బాజాభజంత్రీలతో ఊరేగింపుగా వెళుతున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు అందుకుంటున్నారు. చిరుహోటళ్లకు వెళ్లి తామే తినుబండారాలు తయారు చేస్తున్నారు. ఇంకొందరు చీపురు పట్టుకొని ఊడుస్తున్నారు, ఇలాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించాలనే ఆలోచనతో, ఆశతో ఈ కళలన్నీ ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక అభ్యర్థి ఒక అడుగు ముందుకు వేసి ఓటర్లను ఆకర్షించేందుకు రష్యా అమ్మాయిలతో డ్యాన్సు ప్రదర్శనలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని ఏకంగా ఎన్నికల అధికారులకు దరఖాస్తు చేసుకొన్నారు. అంతేకాదు మద్యం ఉచితంగా పంపిణీ చేసేందుకు అనుమతించాలని కూడా ఆ దరఖాస్తులో విన్నవించాడు. ఇదంతా ఒక ఎత్తైతే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక ప్రహసనంగా మారుతున్నాయి. పోటీలు పడి వరాలజల్లులు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవి కాదు,అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోల్లో పొందుపరుస్తున్నారు. జాతీయ పార్టీల నేతలమని చెప్పుకునే పెద్దలు కూడా ఆయా ప్రాంతాల వారిని ఆకట్టుకునేందుకు మేనిఫెస్టోలను కూడా విడదీసి ప్రకటిస్తున్నారు. ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకొనే పార్టీల నేతలు కూడా ఈ పోటీని తట్టుకొని తమ అభ్యర్థులను విజయ పథంవైపు నడిపేందుకు అదేబాటపడుతున్నారు. పోని గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలు ఏమేరకు పట్టించుకున్నారో, వాటిలో ఎంతోమేరకు అమలయ్యాయి? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? తదితర ప్రశ్నలకు జవాబుదొరకదు. ప్రస్తుతం కర్ణాటక అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో చిన్నాచితక పార్టీల సంగతి అలావుంచితే ప్రధాన పార్టీలు చేస్తున్న వాగ్దానాలు విస్మయం కలిగిస్తున్నాయి. బిజెపి ఎన్నికల ప్రచారం, వ్యూహం అటు ప్రధానమంత్రితోసహా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు నిర్విరామంగా పర్యటిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నుండి ఢిల్లీలోని కాంగ్రెస్ దిగ్గజాలతోపాటు వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెసు పార్టీనేతలు కాలికిబలపం కట్టుకొని ఊరూరా తిరుగుతున్నారని చెప్పొచ్చు. ఈ ఆరాటపోరాటంలో ఏమి హామీలిస్తున్నారో, అవి ఎంతవరకు అమలు చేయగలుగుతారో ఆలోచించడం లేదు. అసలు మేనిఫెస్టోల తయారీకే పెద్దఎత్తున కసరత్తు చేశారు. సమగ్ర కర్ణాటకకు భాజాపా భరోసాఅనే నినాదంతోఅన్నం, అక్షరం, అభయం, అభివృద్ధి, ఆరోగ్యం, ఆదాయం వంటి కార్యక్రమాలను బిజెపి ఎన్నికల ప్రణాళికలో చేర్చింది. బెంగళూరు, కేంద్ర కర్ణాటక, కరావళి, ఇత్తూర్, కళ్యాణ్ కర్ణాటకతోపాటు పాత మైసూర్‌లలో ఆయా ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించారు. మూడు పండుగలకు మూడు ఉచిత సిలిండర్లు, అటల్ ఆహార్ కేంద్రాలు, రోజూ అరలీటరు పాలను అందిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఇక కాంగ్రెస్ ఐదు గ్యారంటీపథకాలతో పేదలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నది. 'కాంగ్రెస్ వస్తుంది ప్రగతిని తెస్తుంది' అనే నినాదంతో రూపొందించిన ప్రణాళికలో ప్రతినెలా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, నిరుద్యోగులకు రూ.4500ఇచ్చే యువనిధి, ప్రతినెలా పదికిలోల ఉచిత బియ్యం అందించే అన్నభాగ్య, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇక జనతామిత్ర, పంచరత్నయోజన, జనతాజలధారీ వంటి కార్యక్రమాలతో జెడిఎస్ ప్రణాళికను రూ పొందించింది. ఇలా బిజెపియే కాదు ప్రధాన పార్టీలు ఓటర్లలో ఎన్నోఆశలు కల్పిస్తున్నాయి. విజయమే లక్ష్యంగా ఏ హామీ ఇవ్వడానికి అయినా వెనుకాడడం లేదు. ముందూవెనుక ఆలోచించకుండా వాగ్దానాలు చేయడం గతంలో కూడాఉండేది. గతంలో ఒకసారి ఒక నాయకుడు ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నవాగుపై వంతెనను నిర్మించాలనే గ్రామస్తుల కోరికను వెంటనే అంగీకరించారట. యేడాదిలోపలే వాగుపైవంతెననిర్మాణం చేయిస్తానని ప్రకటిస్తూ మాటనిలబెట్టుకోకపోతే ఆ గ్రామానికే రానని సభాముఖంగా ప్రకటించారు. మరుసటిరోజు అదే ప్రాంతంలో మరొక గ్రామానికివెళ్లి వారు అడగకుండానే మీకూ వంతెన కట్టిస్తానని సభాముఖంగా ప్రకటించారు. ఆయన హామీలు విన్న ఆ గ్రామస్తులు విస్తుపోయారు. మా గ్రామానికి ఏవైపుకూడా వాగులేనే లేదు, మాకు వంతెనలు ఎందుకు? ఎక్కడ కడతారని ప్రశ్నించారు. అయినా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వాగులేకపోతే ఏమిటి వాగును తెప్పించి మరీ దానిపై వంతెనను నిర్మిస్తామని వెల్లడించారు. ఇప్పటికీ అలాంటి నేతలు ఉన్నారని చెప్పొచ్చు. ఇది ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలన్నింటిని ఐదేళ్లల్లో పూర్తి చేయాలంటే ఎంతవ్యయం అవుతుందో ఆర్థిక నిపుణుల అంచనాకే అందడంలేదు. ఆ డబ్బు ఎలాసేకరిస్తారు? ఎలా ఖర్చు చేస్తారు? పర్యవేక్షణకు అవసరమైనసిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. వాగ్దానాల సంగతి అలావుంచితే కనీసం పార్టీలు అధికారికంగా ప్రకటిస్తున్న మేనిఫెస్టోల్లోని అంశాలకు చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఈ మేనిఫెస్టోలకు జవాబుదారీతనం లేకపోవడం వల్లనే రాజకీయ నేతలు ఇష్టానుసారంగా వాగ్దానాలు, మేనిఫెస్టోలో అంశాలు పొందుపరుస్తున్నారు. ఈఅంశాలను చట్టపరిధిలోకి తీసుకురావాల్సిన అవసరంఉంది. ప్రస్తుతంఎలాంటి చట్టబద్ధత లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికను కచ్చితంగా నెరవేర్చేలా చూడాలని గతంలో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. మేనిఫెస్టోల్లో ప్రకటించి ఆ మేరకు నెరవేర్చాలనే అంశం గురించి పట్టించుకోవాల్సిన అవసరం న్యాయస్థానాల పరిధిలో లేదని తేల్చిచెప్పింది. ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చినహామీలు కచ్చితంగా నెరవేర్చాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటు చట్టాల్లోకానీ లేకపోవడం వల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. ఫలితంగా ఇష్టానుసారంగా మేనిఫెస్టోల్లో హామీల వర్షంకురిపిస్తున్నారు. అందుకే ఎన్నికల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ఎంతో కీలకమైనవి. ఆ ఎన్నికల్లో ఏ పార్టీ అయినా తన మేనిఫెస్టోల ద్వారా ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతుంది. అందుకే రాజకీయపార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. అలాంటి మేనిఫెస్టోల ద్వారా ఆచరణసాధ్యంకాని హామీలు ప్రకటించి ఆ తర్వాత విస్మరించడమో, లేక మాటమార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి. ●

## ఒక్క మాట

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగనభట్ల

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగుచేస్తూ కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒకరకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం ధృవపరుస్తున్నది. జంతువుల పట్ల జాలి,పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమైన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశువైద్యుడి దగ్గరికి తీసుకెళ్లడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ పరిమితులు దాటరాదు. కానీ వాటిని అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్ని చోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలుకోవాలనే అంశంపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్టనష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు అవసరాలకు జంతువులను ఉపయోగించుకుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా కానీ, నిర్లక్ష్యంగా కానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబరు 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11(1) నుండి (ఓ) ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారు. జంతురవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్లు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్లే వారికి రూ.100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షాస్మృతి సెక్షన్ 428, 429 కింద జంతువులను భయపెట్టడం, గాయపరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయకంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువుల పట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియచేయడం అవసరం, అనివార్యం. ●



# ప్రపంచ ఆహార సంక్షోభాన్ని నియంత్రించేదెలా?

బొల్లిముంత సాంబశివరావు

ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదులు సృష్టించిన సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వలన సంపద కేంద్రీకరణ పెరిగి ధనిక, పేద వ్యత్యాసాలు తీవ్రరూపం దాల్చింది. వెనుకబడిన దేశాల్లోని పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకోసం ఆహార పంటలను నియంత్రించడం వలన ఆహార ధాన్యాల కొరత ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో వాటి ధరలు పెరగడం వలన పేదలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఆహారం కోసం ప్రజలు అత్యధికంగా ఉపయోగించేది బియ్యం. వ్యవసాయ కార్పొరేట్ల సంస్థలపరం కావటం వలన ఆహార ధాన్యం ఉత్పత్తులు తగ్గి బియ్యం కొరత ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్నది. ఈ సంవత్సరం బియ్యం కొరత తీవ్ర రూపం దాల్చనుందని అనేక సంస్థలు తెలుపుతున్నాయి. గడచిన 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రపంచ మార్కెట్లో బియ్యం తగ్గుదల ఏర్పడుతుందని ఫిచ్ సొల్యూషన్స్ సంస్థ పేర్కొంది. 2003-04 సంవత్సరంలో 18.6 మిలియన్ టన్నుల బియ్యం కొరత ఏర్పడగా 2022-23లో 8.6 మిలియన్ టన్నుల లోటు నమోదు కానున్నది. బియ్యం కొరత వలన డిమాండ్‌పెరిగి ధర ఆకాశాన్ని అంటుతుంది. ఫలితంగా ఆసియా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022 ఫిబ్రవరి నాటికి సంవత్సరానికి ఆహార పంటల ధరలు 20శాతం పెరిగాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికానున్నారు. ప్రపంచం మొత్తం మీద చూస్తే 90 శాతం బియ్యాన్ని ఈ ప్రాంత ప్రజలే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పదేళ్లలో ఎన్నడూలేని విధంగా బియ్యం ధరలు పెరిగాయని ఫిచ్ సొల్యూషన్‌కి చెందిన ఛార్లెస్ హార్ట్ అనే కమోడిటీ ఎక్స్‌పర్ట్ చెప్పారు. ఇవే ధరలు వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతాయని ఈ సంస్థ రూపొందించిన కంట్రీ రిస్క్ అండ్ ఇండస్ట్రీ రీసెర్చ్ రిపోర్టు హెచ్చరిక చేసింది. చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా,యూరప్ ఉత్పత్తి కూడా తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యంఉత్పత్తి తగ్గడానికి ఒక కారణం. చైనాతోపాటు ఫ్రాన్స్,జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్లలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారతదేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యంకాగా, 2022లో



231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది. 35.46 లక్షల హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది. ప్రపంచంలో ఆకలికేకలపై ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ 2022 నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 8.28 కోట్ల ప్రజలు ఆకలితో నిద్రపోతున్నారు. 45 దేశాల్లో 50 లక్షల మంది కరవుతో కొట్టుమిట్టాడుతున్నారు. ఆహార కొరత ఎదుర్కొంటున్న జనాభా గత మూడు సంవత్సరాలలో 34 కోట్ల 50 లక్షలకు చేరుకుంది. మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికా దేశాల్లో ఆహార భద్రత తీవ్ర సమస్యగా మారింది. ప్రపంచవ్యాప్తంగా 2022 చివరి నాటికి మరిన్ని కరవులు సంభవిస్తాయని తెలిపింది. 2023లో ఆకలి కేకలు మరింత భయానకంగా ఉండవచ్చని ప్రపంచ ఫుడ్ ప్రోగ్రామ్ నివేదిక హెచ్చరిక చేసింది. భారతదేశంలో 40 లక్షల ఎకరాల సాగుభూమి ఉంది. దేశ ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాల ఉత్పత్తిని రైతులు పండిస్తున్నారు. గోదాముల్లో ఆహార ధాన్యాలకు కొదవలేదు. కరోనాకాలంలో గోదాముల్లోని బియ్యం కొంతమేర ఉపయోగపడ్డాయి. మోడీ ప్రభుత్వం ఆహార కొరతను పరిగణనలోకి తీసుకోకుండా వరి పంటను నియంత్రించి ఉత్పత్తులు ఆపాలని చూస్తున్నది. పాలకుల విధానాల ఫలితంగా దేశంలో ఆకలిచావులు పెరుగుతూనే ఉన్నాయి. యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ ఆహార ప్రోగ్రామ్ సంస్థ, ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా ప్రకటించిన నివేదికలో 2018-21 మధ్యకాలంలో భారత్‌లో 56 కోట్ల మంది తీవ్ర ఆకలి కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సురక్షిత ఆహారంలేని వారిలో 37 శాతం భారత్‌లోనే ఉన్నారని ఆ నివేదిక పొందుపర్చింది. నేటికీ తిండి లేక ఎక్కడ బడితే అక్కడ అడుకుంటున్నారు. ప్రతిరోజూ 20 కోట్ల మంది ఆకలితో జీవిస్తున్నారని జాతీయ ఆరోగ్యసంస్థ నివేదిక పేర్కొంది. పోషకాహార లోపంతో ప్రతి సంవత్సరం మూడు లక్షల మంది బాలలు మరణిస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాల పిల్లల ఎదుగుదల లోపంలో 20శాతంతో భారత్ ముందువరసలో ఉంది. 2025 కల్లా పౌష్టికాహార లోపాన్ని రూపుమాపాలని, 2030 నాటికల్లా జీరో అంగర్ ప్రపంచంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయం ఊహాలోకంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పేదరికం పెరుగుతూ, కొద్దిమంది వ్యక్తులు బడా కుబేరులుగా ఉండి, వర్గ, వ్యత్యాసాలు తీవ్రమవుతున్నాయి. ఐక్యరాజ్యసమితి చెప్పింది జరగాలంటే ప్రపంచంలోని సంపదలు, సమాజపరం చేయడంతోపాటు కుబేరుల వద్దఉన్న ఆస్తులను, బడా భూస్వాములు, కార్పొరేట్ల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని గ్రామీణ, పట్టణ పేదలకు పంపిణీ చేయాలి. ఐక్యరాజ్య సమితి ఈపని చేయలేదు. చేయదు. దానికి ఆ శక్తి లేదు. అందువలన ఐక్యరాజ్యసమితి మాటలు నీటి మూటలుగానే ఉంటాయి. ●

# కొడుకు ప్రమాణ స్వీకారానికి మాజీ ప్రధాని డేట్ ఫిక్స్

**బెంగళూరు, మే 5:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీ విజయం సాధిస్తుందో చెప్పడం సాధ్యం కావడంలేదని కొందరు రాజకీయ నాయకులు అంటున్నారు. అయితే తన కుమారుడు హెచ్ డి. కుమారస్వామి కర్ణాటకకు మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, ఆయన ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనే డేట్ కూడా చెప్పిన మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ అందరికి షాక్ ఇచ్చారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో జెడిఎస్ పార్టీ తరపున మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ మాజీ సిఎం కుమారస్వామి పలు నియోజక వర్గాల్లో ప్రచారం చేస్తున్నారు. జెడిఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని హాసన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ప్రధాని హెచ్ డి. దేవేగౌడ సంచలన వ్యాఖ్యలు చేశారు. మే 10వ తేదీన మన జెడిఎస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేస్తారని, 13వ తేదీ ఎన్నికల ఫలితాలు వస్తాయని, తర్వాత కర్ణాటకలో మన పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ ప్రధాని దేవేగౌడ అన్నారు. మే 18వ తేదీన మీ కుమారన్న (హెచ్‌డి. కుమారస్వామి) కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ బాంబు పేల్చారు. మేము ఇప్పటికే బిజెపి హైకమాండ్‌తో అలాగే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌తో టచ్‌లో ఉన్నామని, త్వరలో కర్ణాటకలో అద్భుతం జరగబోతున్నదని మాజీ ప్రధాని హెచ్‌డి దేవేగౌడ అన్నారు. కర్ణాటకలో బిజెపి, కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజారిటీ రాదని పలు సర్వేలు చెప్పడంతో ఆ రాష్ట్రంలో మేమే కింగ్ మేకర్లు అని జెడిఎస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు. కర్ణాటకకు తానే ముఖ్యమంత్రి అవుతానని రెండు రోజుల క్రితం మాజీ సిఎం కుమారస్వామి బహిరంగ సభలో ధీమా వ్యక్తం చేశారు. ఇంతకుముందు కూడా ఇలాగే లక్కీఛాన్స్‌తో కుమారస్వామి సిఎం అయ్యారు. అయితే ఒక అడుగు ముందుకు వేసిన మాజీ ప్రధాని హెచ్‌డి. దేవేగౌడ ఆయన కుమారుడు హెచ్‌డి. కుమారస్వామి ఏ రోజు సిఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు అనిడేట్ కూడా ఫిక్స్ చేయడం ఇప్పుడు కర్ణాటకలో హాట్ టాపిక్ అయింది.





# బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 5:** ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్‌లోజరిగే బాసిల్లీ డే పెరేడ్‌కు విశిష్ట అతిథిగా హాజరు కాబోతున్నారు. భారత్‌ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం 25వ వార్షికోత్సవం సందర్భంగా మోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానానికి స్పందించారు. జులై14వ తేదీ ప్యారిస్‌లో జరిగే బ్యాసిల్లీ పేరేడ్‌కు విశిష్ట అతిథిగా రావాలని ఫ్రాన్స్ కోరింది. ఫ్రెంచ్ సాయుధ బలగాలతోపాటే భారత్ సాయుధ బలగాల కంటింజెంట్ కూడా ఈ ప్రదర్శనలో పాల్గొంటుంది. భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య వ్యూహాత్మక, సాంస్కృతిక, శాస్త్రీయ విద్యాపరమైన ఆర్థిక పరస్పర సహకారం కోసం మరోసారి అగ్రనేత లభేటీ ఉంటుందని తెలుస్తోంది. ప్రధానిమోడీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్‌లు జి7 సదస్సు సందర్భంగా హిరోషిమాలో సమావేశం కానున్నారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు మ్యాక్రాన్‌కూడా జి20 నేతల సదస్సుకు హాజరయ్యేందుకు భారత్‌కు రానున్నారు. ఇండోపసిఫిక్‌ప్రాంతంలోను, యూరోప్ దేశాల్లో భారత్ ఫ్రాన్స్ రెండుదేశాలు సుస్థిర శాంతిభద్రతలకోసం సమిష్టికృషిచేస్తాయని ఈసందర్భంగా ఇరుదేశాలప్రతినిధులు వెల్లడించారు. వాతావరణ మార్పులు, బయోడైవర్సిటీ నష్టాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై చర్చలుజరుగుతాయని చెప్పారు. ఫ్రాన్స్‌లో బాసిల్లీడే వేడుకలు అత్యంత ప్రధానమైవని. అంతేకాకుండా ఫ్రెంచ్ జాతీయ దినోత్సవంగా భావిస్తారు. 1789 జులై 14వ తేదీ ఫ్రెంచ్ విప్లవంలో అత్యంత కీలకమైన రోజు కావడంతో 14వ తేదీని బాసిల్లిడేగా పరిగణిస్తారు. 1790లో ఫ్రెంచ్‌ప్రజల సమైక్యతకు గుర్తుగా బాసిల్లీ డేను పాటిస్తారు. యూరోప్‌లో అత్యంత పురాతనమైన మిలిటరీ పేరేడ్‌గా బాసిల్లీడేను భావిస్తారు.

# గర్భస్థ శిశువుకు మెదడులో అరుదైన శస్త్రచికిత్స

## బోస్టన్ వైద్యుల అరుదైన అద్భుత ఘనత

**న్యూయార్క్, మే 5:** వైద్యశాస్త్రంలో మరో అద్భుత ఘట్టం వెలుగులోకి వచ్చింది. గర్భస్థ శిశువుకి అమెరికా వైద్యులు బ్రెయిన్ సర్జరీ విజయవంతంగా పూర్తిచేసారు. తల్లి గర్భంలో ఉండగానే శిశువుకు బ్రెయిన్ సర్జరీ నిర్వహించడంప్రపంచంలో ఇదే తొలిసారి అని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక వెల్లడించింది. గర్భస్థ శిశువులో మెదడులో రక్తనాళాల అసాధారణ స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా సరిచేసారు. బోస్టన్‌లోని బ్రిగమ్ అండ్ ఉమెన్ ఆసుపత్రి బోస్టన్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌నిర్వహించారు. అరుదైన మెదడుపరిస్థితిని వీనస్ ఆఫ్ గాలెన్ డిజెబులిలీగా పరిగణిస్తున్నారు. మెదడునుంచి గుండెకు రక్తాన్ని సరఫరాచేసే రక్తనాళం సరిగా అభివృద్ధి చెందనపుడు ఈపరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా అధికమొత్తంలో సిరలు, గుండెపై రక్తం ఒత్తిడితెచ్చి అనారోగ్యసమస్యలకు దారితీయవచ్చని నివేదించింది. ఈ సమస్య కారణంగా పుట్టిన తర్వాత శిశువు భయంకరమైన మెదడుగాయాలు గుండె వైఫల్యం వంటి రెండు పెద్ద సమస్యలు ఎదుర్కొంటారని, బోస్టన్ చిల్డ్రన్ ఆసుపత్రి రేడియాలజిస్ట్ డారెన్ ఓర్బాచ్ తెలిపారు. శిశువులు పటిట్టన తర్వాత రక్తనాళాల్లోప్రవాహాన్ని తగ్గించే చిన్న కాయిల్స్ చొప్పించడానికి కాథెటర్‌ను ఉపయోగిస్తారని ఇది చాలా ఎక్కువ సమయం తీసుకుంటుందని తెలిపారు. మొత్తంశిశువుల్లో 50 నుంచి 60శాతంమంది వెంటనే అనారోగ్యం పాలవుతారు. మరణాల రేటు కూడా సుమారు 40శాతానికిపైగా ఉంటుంది. బతికున్న శిశువుల్లో సగం మంది తీవ్రమైన నరాలు, మెదడు సంబంధిత సమస్యలు ఎదుర్కొంటారని వైద్యులు వెల్లడించారు. అల్ట్రాస్కానింగ్‌లోనే బిడ్డ మెదడులో అరుదైన రక్తనాళ అసాధారణత ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం శిశువు గుండె ఒత్తిడిని ఎదుర్కొని ప్రమాదకరంగా ఉందని, కాబట్టి గర్భం దాల్చిన 34 వారాల్లో శస్త్రచికిత్స నిర్వహించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. గర్భాశయంలో ఉన్నపుడే అల్ట్రాసౌండ్ గైడెన్స్, అమ్నియోసెంటిసిస్‌కోసం ఉపయోగించే సూది, చిన్న కాయిల్స్‌ని ఉపయోగించి రక్తనాళాల్లో అసాధారణ ప్రవాహాన్ని నిలువరించి వైకల్యం సరిదిద్దారు.



# జెలెన్‌స్కీని మట్టుబెట్టడమే ముందున్న లక్ష్యం!

## క్రెమ్లిన్ దాడి అనంతరం భద్రతామండలి డిప్యూటీ హెచ్చరిక

**మాస్కో, మే 5:** తమ దేశ అధ్యక్షభవని క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడిచేసి తమ అధినేత వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేయడానికి ఉక్రెయిన్ కుట్రలుచేసిందని ఆరోపిస్తున్న రష్యా ఇపుడు ఏకంగా తన ధృఢనిర్ణయాన్ని ప్రకటించింది. జెలెన్‌స్కీ, ఆదేశ సేనలను మట్టుబెట్టడమే తమ ప్రధాన లక్ష్యంగా రష్యా భద్రతా మండలి డిప్యూటి చీఫ్ మెద్వెదేవ్ ప్రకటించారు. ప్రస్తుతంభద్రతా కారణాల రీత్యా అధ్యక్షుడు పుతిన్‌ను బంకర్‌లోకి తరలించారు. రెండోరోజు కూడా పుతిన్ బంకర్‌నుంచే కార్యకలాపాలు సాగించారు. ఈ దాడితో తమకు ఉఎలాంటి సంబంధం లేదని ఉక్రెయిన్‌చెపుతున్నా రష్యా మాత్రం తీవ్రంగాపరిగణిస్తోంది. రష్యా అధ్యక్షభవనం క్రెమ్లిన్‌పై రెండు ఉక్రెయిన్‌డ్రోన్‌లు దాడికి దిగాయని, ఎలాంటినష్టం లేకుండా తమ సైన్యం ఈ రెండింటినీ కూల్చివేసిందని చెప్పారు. ఇది పుతిన్ హత్యకు జరిగిన ప్రయత్నంగా మాస్కో ఆరోపిస్తోంది. ఈక్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ, ఆతడి బలగాలను భౌతికంగా మట్టుబెట్టడం మినహా తమకు మరోదారిలేదని ఒకవేళ ఆయన లొంగిపోతానన్నా వదిలి పెట్టేదిలేని దిమిత్రి మెద్వెదేవ్ పేర్కొన్నారు. దాడి లక్ష్యాలను అమెరికా ఎంపిక చేస్తుందని, వాటిని ఉక్రెయిన్ అమలు చేస్తోందని చెప్పారు. వీటిగురించి రష్యాకు తెలుసునని వాషింగ్టన్ గ్రహించాలన్నారు. వీటి కి ప్రతీకారం తీర్చుకునే హక్కు మాకుందని, బేషరతుగా లొంగిపోయే పత్రంపై జెలెన్‌స్కీ సంతకంచేస్తానన్నా అంగీకరించేదిలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ స్పష్టంచేసారు. ఉక్రెయిన్‌ప్రభుత్వాన్ని ఉగ్రవాద ఇస్లామిక్‌రాజ్యంతో పోల్చారు. ఆదేశాన్ని నాశనంచేసే ఆయుధాలను ఉపయోగించాలని రష్యా దిగువసభ ఛైర్మన్ వ్యచెస్లావ్ వొలొడిన్ డిమాండ్‌చేసారు. కాగా ఏడాది దాటినప్పటికీ ఉక్రెయిన్‌పై యుద్ధం రూపు రేఖలు మారుతోంది. క్రిమియాలోని రష్యా ఆయిల్ గోదాములపై ఉక్రెయిన్ డ్రోన్లు దాడులుచేసాయి. డ్రోన్‌దాడి తర్వాత రష్యా మంత్రి మాట్లాడుతూ పుతిన్‌ను మట్టుబెట్టేందుకు ఉక్రెయిన్ చేసిన యత్నం అధ్యక్షుడిపై చేసిన హత్యాయత్నం అని రష్యా సమాజం పైనా తీవ్రమైన దాడి అని పేర్కొన్నారు. విద్యుత్‌సరఫరా నిలిపివేత, మౌలిక వనరుల విధ్వంసం, క్రెమ్లిన్‌పై దాడి, రాజకీయ నేతల హత్యయ్నాతలు, రైళ్లలో విధ్వంసక చర్యలు, క్రిమియా వంతెన, గ్యాస్ పైపులైన్ల పేలుళ్లు క్యీవ్‌పాలన ఉగ్రవాద కార్యకలాపాలకు రుజువులని దిగువ సభ పక్షనేత వ్లాదిమిర్ వాసిలీవ్ విమర్శలుచేసారు.



# మన్‌కీబాత్ వీక్షించలేదని విద్యార్థులకు రూ.100 జరిమానా

## డెహ్రాడూన్‌లోని పాఠశాల యాజమాన్యం నిర్వాకం

**డెహ్రాడూన్, మే 5:** ప్రధాని నిర్వహించిన మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను చూడలేదని రాష్ట్రరాజధాని నగరంలోని ఒక పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి వంద రూపాయలు చొప్పున జరిమానా వసూలుచేసింది. ఇందుకు సంబంధించి మేనేజ్‌మెంట్ స్కూలు వాట్సాప్‌గ్రూప్‌లో ఆదేశాలు జారీచేసి విద్యార్థుల నుంచి వందరూపాయలుచొప్పున జరిమానా వసూలుచేయాలని ఆదేశించింది. జాతీయ తల్లితండ్రులు,విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్‌ఖాన్ ఇందుకు సంబంధించి డెహ్రాడూన్ ప్రధాన విద్యాశాఖాధికారికి లేఖరాసి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వెనువెంటనే విద్యాశాఖ స్కూలు యాజమాన్యానికి నోటీసులు జారీచేసి మూడురోజుల్లో జవాబివ్వాలని ఆదేశించింది. డెహ్రాడూన్‌లోని జిఆర్‌డి నిరంజన్‌పూర్ అకడామీ సంస్థలు తమ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మన్‌కీబాత్ చూడనందుకు గాను వందరూపాయలు చొప్పున జరిమానా చెల్లించాలని లేదా ఆరోజు పాఠశాలకు రాలేని విద్యార్థులు మెడికల్ సర్టిఫికేట్ అయినా అందచేయాలని ఆదేశాలు జారీచేసింది. వీటిపై విద్యార్థుల తల్లితండ్రులు సీరియస్ అయ్యారు. ఈ ఉత్తర్వుల స్క్రీన్‌షాట్లను కూడా సర్క్యులేట్‌చేసారు. విద్యాశాఖ స్పందిస్తూ మూడు రోజుల్లోపు స్పందించనిపక్షంలో ఈ వసూలుచేసిన సొమ్ముస్కూలుకోసమేనని భావిస్తామని, తర్వాత శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రధాని ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీబాత్ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. వీటిపై కేంద్రం, రాష్ట్రాలుకూడా అనేక కార్యక్రమాలు నిర్వహించాయి.

# టిల్లు హత్యజరుగుతుంటే చోద్యం చూసిన పోలీసులు

## జైలు సిసిటివి ఫుటేజిల్లో కనిపించిన దృశ్యాలు

**న్యూఢిల్లీ,మే 5:** ఢిల్లీలోని తీహార్‌జైలులో అత్యంత భద్రతకలిగిన సెల్‌లోనే గ్యాంగ్‌స్టర్ టిల్లు తేజ్‌పురియాను హతమార్చినతీరు చూస్తే ఒళ్లు గగుర్పొడిచేదిగా ఉంది. మృతుడి శరీరంపై వందకుపైగా కత్తిగాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ సంఘటన జరుగుతున్నంతసేపూ జైలు పోలీసులు అక్కడే ఉండి చోద్యం చూసినట్లు సిసిటివి ఫుటేజిలో స్పష్టం అయింది. ఇపుడు వైరల్ అవుతున్న సిసిటివి ఫుటేజిని చూస్తే జైలు అధికారులు, సిబ్బంది ప్రోత్సాహంతోనే టిల్లు హత్యజరిగిందన్న అనుమానాలు వెల్లువెత్తాయి. అయితే గ్యాంగ్‌స్టర్‌పైనా హత్యకేసులుండటంతో వైరివర్గాలపోరులోనే హతమయ్యాడని బావించేవిధంగా పోలీసులు వ్యూహం పన్ని హతమార్చినట్లు టిల్లు గ్యాంగ్ వర్గీయులు, కుటుంబీకులు పేర్కొంటున్నారు. పై అంతస్తులోని సెల్‌నుంచి కిందికి దిగేందుకు గోగిగ్యాంగ్ సభ్యులు దుప్పట్లను తాడుగాచేసుకుని కిందికివచ్చి టిల్లు ఉంటున్న సెల్‌లోనికి ప్రవేశించి ఆతడిపై దాడికి దిగారు. ముందు ఇద్దరువెళ్లి ఆతడిని పదేపదే కొట్టుకుంటూ మారణాయుధాలతో దాడులుచేస్తూ బయటికి ఈడ్చుకుని వచ్చినట్లు సమాచారం. నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలతో ఉన్న టిల్లును బయటికి ఈడ్చుకుంటూ వచ్చారు. అక్కడ పడేసి ఆతడిపై సుమారు 90కిపైగా కత్తిపోట్లు పొడిచారని పోలీసులు గుర్తించారు. తలపైనా, వెనుకభాగం, భుజాలు, మెడప్రాంతాల్లోనే ఈ కత్తిపోట్లు ఉన్నాయి. హత్యసమయంలో టిల్లు తన ముఖాన్ని కప్పుకునేందుకు ప్రయత్నిస్తే హంతకులు ఆతనిపై లంఘించి సెల్‌నుంచి బయటికి ఈడ్చుకువచ్చి మరీ చంపారని తెలుస్తోంది. ఏదో అడ్డుకున్నామన్న చందంగాపోలీసులు వ్యవహరించి ఆపై గ్యాంగ్‌స్టర్లు పైకి లంఘించడంతో వెనక్కి తగ్గారు. తీహార్‌జైలులో ఉదయం 6.15 గంటలకు ఈ హత్యజరిగింది. హత్యలో మొత్తం ఆరుగురు పాల్గొన్నట్లు జైలు అధికారులు వెల్లడించారు. 2021లో రోహిణి కోర్టులోనే ఒక కేసు విచారణకు హాజరయిన జితేందర్‌గోగిని న్యాయవాదుల యూనిఫాంలో వచ్చి కాల్పులు జరిపి హతమార్చారు. అందులో తాజ్‌పూరియా ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. అయితే ఈ హత్యజరిగిన సమయంలో అక్కడ నియమితులయిన సిబ్బంది తమిళనాడు స్పెషల్ పోలీస్‌ఫోర్స్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. తీహార్‌జైలులో నెలరోజుల్లోనే మరో గ్యాంగ్‌స్టర్ హత్య జరిగింది. అంతకుముందు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడు ప్రిన్స్ తెవాటియాను ప్రత్యర్థి గ్యాంగ్ జైలులోనే మట్టుబెట్టింది. బిష్ణోయి సిద్ధూమూసేవాలాను హత్యచేసిన కేసులో నిందితుడుగా ఉన్నాడు.




# ఒక్కరోజులో కరోనా కేసులు 3602, మృతులు 27

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,64,289

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3602 కేసులు నమోదయ్యాయి. మృతి 27 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,64,289కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,99,415మంది కోలుకోగా 33,232 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31, 642చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మంణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,66,867కి చేరగా, 80, 15,860మంది వరకు కోలుకున్నారు. 1,48,532మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,98,928కి చేరింది. అందులో 68,18,928 మంది కోలుకున్నారు. 71,861 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,86,958కి చేరింది. అందులో 40,45,771మంది కోలు కున్నారు. 40,351 మంది మరణించారు.

# రాహుల్‌కు శిక్ష విధించిన జడ్జి సహా 68మంది పదోన్నతిపై సుప్రీంకోర్టులో సవాల్..

**న్యూఢిల్లీ, మే 5:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని ఇటీవల సూరత్ కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి హరీశ్ హస్‌ముఖ్ బాయివర్మ..రాహుల్‌కు రెండేళ్ల శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇటీవల హెచ్‌హెచ్ వర్మసహా మొత్తం 68మంది న్యాయమూర్తులకు జిల్లా జడ్జి హోదా కల్పించారు. వీరి పదోన్నతిని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సీనియర్ జడ్జి కేడర్‌కు చెందిన ఇద్దరు అధికారులు ఈ పదోన్నతులను సవాల్ చేశారు. మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కాకుండా.. సీనియారిటీ కమ్ మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టారని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే గుజరాత్ హైకోర్టు జారీ చేసిన సెలెక్షన్ జాబితాను, వారిని నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌నూ రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. జ్యుడిషియల్ అధికారుల నియామకానికి సంబంధించి మెరిట్ కమ్ సీనియారిటీ ఆధారంగా కొత్త జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై మే 8న విచారణ చేపట్టనున్నది.




# సెర్బియాలో మరోసారి కాల్పుల కలకలం - 8 మంది మృతి

**బెల్‌గ్రేడ్, మే 5:** సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. మ్లాడెనొవాక్ సమీపంలో గురువారం ఓ దుండగుడు కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధానిలో కాల్పులు జరగడం వారంలో ఇది రెండోసారి. రెండు రోజుల క్రితం ఓ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కాల్పులు మరువక ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో బెల్‌గ్రాడ్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మ్లాడెనొవాక్‌సమీనంలో ఓ యువకుడు (21) కదులుతున్న కారులోంచి తుపాకీతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. దీంతో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# రష్యా ప్రతినిధితో ఉక్రెయిన్ ఎంపి గొడవ

**అంకారా, మే 5:** తమ స్థాయి, స్థానం మరిచి రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధులు అంతర్జాతీయ వేదికపై గొడవకు దిగారు. రష్యా ప్రతినిధి కవ్వింపు చర్యలతో ఆగ్రహానికి గురైన ఉక్రెయిన్ ఎంపీ ఆయనపై దాడికి దిగారు. ఈ ఘర్షణ టర్కీ రాజధానిలో చోటు చేసుకుంది. ప్రస్తుతం ఈ ఘటన దృశ్యాలు వైరల్‌గా మారాయి. గత 14 నెలలుగా ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో మొదటిసారి అంకారాలో 'బ్లాక్ సీ ఎకనామిక్ కమ్యూనిటీ' 61వ సమావేశం జరుగుతోంది. ఈ వేదికగా ఉక్రెయిన్ ఎంపీ ఒకరు తన దేశ జెండాను ప్రదర్శిస్తూ ఉన్నారు. అదే సమయంలో రష్యా ప్రతినిధి ఒకరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఆ జెండాలను లాక్కొని దూరంగా వెళ్లబోయారు దీంతో ఆగ్రహానికి గురైన ఎంపీ, ఆ రష్యా వ్యక్తిపై వేగంగా దూసుకెళ్లి, దాడి చేశారు. ఆ తర్వాత తన జెండాలను వెనక్కి తీసుకున్నారు. ఈ ఆకస్మిక చర్యతో అక్కడున్నవారు ఒక్క క్షణం అవాక్కయ్యారు. ఆ తర్వాత ఇద్దరిని విడదీశారు. ఉక్రెయిన్‌కు చెందిన ఓ మీడియా సంస్థ ఈ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు ఛాయలు కనిపించకపోగా, రోజురోజుకూ ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. రష్యా అధ్యక్ష కార్యాలయమైన క్రెమ్లిన్‌పై రెండు డ్రోన్లు దాడికి యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం విదితమే. ఈ ఘటన నేపథ్యంలో ఉక్రెయిన్‌పై రష్యా తీవ్రంగా మండిపడుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని చంపడం మినహా మరో మార్గంలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఉక్రెయిన్ ఈ దాడికి తాము కారణం కాదని వెల్లడించింది.



# రెజ్లర్ల డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తాం

## ముందు ఢిల్లీ పోలీస్ దర్యాప్తు పూర్తి కానీయండి

## దీక్షలు విరమించాలని కోరిన కేంద్ర క్రీడల మంత్రి

**న్యూఢిల్లీ, మే 5:** దేశరాజధానిలోని జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్ల డిమాండ్లన్నింటినీ పరిశీలించామని, వాటన్నింటిని కూడా పరిష్కరిస్తామని కేంద్ర క్రీడాసమాచారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు. ఢిల్లీపోలీసులు నిష్పాక్షిక దర్యాప్తుచేసిన తర్వాత వాటన్నింటినీ పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇప్పటికైనా క్రీడాకారులు అందరూ కూడా దీక్షలు విరమించి ఆటపై దృష్టిపెట్టాలని ఆయన కోరారు. కోర్టుసైతం ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేసిందని, నిష్పాక్షిక దర్యాప్తును పూర్తిచేసేందుకు అవకాశం ఇవ్వాలని మంత్రి సూచించారు. ఢిల్లీపోలీసులు దర్యాప్తుపరంగా పాలనుంచి పాలు, నీళ్లనుంచి నీళ్లు తీయగలరని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేసారు. గతనెల 23వ తేదీనుంచి క్రీడాకారులు రెజ్ల ర్లు జంతర్ మంతర్‌వద్ద నిర సన దీక్షలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ మహిళా అథ్లెట్లపట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని వీరు ఆరోప ణలుచేసారు. ఒకదశలో సుప్రీం కోర్టునుసైతం ఆశ్రయించారు. కోర్టుసైతం నిష్పాక్షిక దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలని సూచించింది.

ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ ఎంపి అయిన బ్రిజ్‌భూషణ్‌శరణ్ రెజ్లింగ్ సమాఖ్యకు అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. కనీసం ఏడుగురు మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలను ఆయన ఎదుర్కొంటున్నారు.



# ప్రపంచదేశాల్లో 68.76 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు

## 68.69 లక్షలకు చేరుకున్న మహమ్మారి మృతులు

**జెనీవా, మే 5:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో వెల్లువెత్తుతున్నవైరస్‌కేసులతోప్రజలు మరింత భయాందోళనలకు లోనవుతున్నారు. శుక్రవారం నాటికిప్రపంచదేశాల్లో మొత్తం 68.76 కోట్లమందికి కరోనా బాధితులుపెరిగారు. వారిలో 68.69 లక్షలమందిచనిపోయారు. మరో 39,225 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.89 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.53 లక్షలమందిచనిపోయారు. మరో 6359 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లమందివరకూ నమోదుకాగా మరో 21.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లమందికిపైగ ఆబాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 12.21 కోట్లకుపైగా ఉంటే మరో 25.89 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో 21.67 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,682 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమంది వైరస్‌బారినపడి 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా ఉంటే మరో 7,96,509 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,7831 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,856 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,640 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెల్లడించాయి.

# జెట్ ఎయిర్‌వేస్ సిఇఒ ఇంటిపై సిబిఐ దాడులు

**న్యూఢిల్లీ మే 5:** జెట్ ఎయిర్‌వేస్ కార్యాలయాలు, సంస్థ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ నివాసంతోపాటు పలుచోట్ల కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ దాడులునిర్వహించింది. 538 కోట్ల రూపాయలవరకు బ్యాంకులను మోసంచేసారన్న అభియోగాలపై నరేష్‌గోయల్, జెట్ ఎయిర్‌వేస్ ఇపుడు సిబిఐ దర్యాప్తును ఎదుర్కొంటున్నది. గోయల్‌తోపాటు ఆయన భార్య అనిత, మాజీ డైరెక్టర్ గౌరంగ్ ఆనందశెట్టి, మరికొందరు బ్యాంకు అధికారులపై కేసునమోదుచేసింది. కెనరాబ్యాంకు ఉన్నతస్థాయి మేనేజ్‌మెంట్ తమ మంజూరుచేసిన రుణమొత్తాలను ఇతర అవసరాలకు బదలాయించి, చెల్లింపులు చేయకుండా బ్యాంకు నష్టాలకు కారణమయ్యారని సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. ఏడు ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. జెట్ ఎయిర్‌వేస్ కొత్త యజమానులు జలాన్ కార్లోక్ కన్సార్టియంపైనా, గుర్‌గాంవ్‌లోని ప్రధాన కార్యాలయాలవద్దకూడా దాడులుజరిగాయి.

ఆర్థిక సమస్యలతోనే 2019 ఏప్రిల్‌నుంచే జెట్‌ఎయిర్‌వేస్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసింది.

ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద ఎయిర్‌లైన్‌గా నిలిచిన జెట్ ఎయిర్‌వేస్ 2019నుంచి తన కార్యకలాపాలనునిలిపివేసింది. పెరిగిపోయిన రుణభారానికి తోడు ఆర్థిక సమస్యలు కూడా సంస్థను వెంటాడాయి.

ఎయిర్‌లైన్‌ను యుఎఇ కేంద్రంగాఉన్న వ్యాపార వేత్త మురారిలాల్‌జలాన్, లండన్ కేంద్రంగ ఆఉన్న కాల్‌రోక్ క్యాపిటల్‌సంస్థలు 2021జూన్‌లో సొంతంచేసుకున్నాయి. అప్పటివరకూ కూడా జెట్ ఎయిర్‌వేస్ సుదీర్ఘకాలం దివాలాప్రక్రియలోనే నడిచింది.



### కేంద్ర పథకాలకు రాష్ట్ర స్టిక్కర్లు
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి

# బిజెపితోనే దేశాభివృద్ధి

**కాకినాడ బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే దేశం అభివృద్ధి చెందుతుందని తద్వారా అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగం ద్వారా అమలు అవుతాయని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ముగింపు సభ కాకినాడ అంబేద్కర్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన దగ్గుబాటి పురందేశ్వరి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానం, బిజెపి అమలు చేస్తోందన్నారు. మహనీయుల ఆలోచనలు అమలు చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారాన్ని సేవా మార్గంగా భావిస్తుందని, ప్రధాని మోడీ తాను ప్రధాని అని చెప్పుకోకుండా సేవకుడిని అని చెప్పిన సామాన్యుడని మోడీని కొనియాడారు. దళిత సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆస్తి హక్కులో సమాన వాటా ఇచ్చిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. అంబేద్కర్ నివసించిన ప్రాంతాలు అభివృద్ధి



శుక్రవారం కాకినాడ సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి

చేసిన పార్టీ బిజెపి అని అన్నారు. అంబేద్కర్కు నిజమైన గుర్తింపు, గౌరవం ఇచ్చిన పార్టీ బిజెపి మాత్రమే అన్నారు. కేంద్రం అందించే 23పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఎస్సీ,ఎస్టీలు ఓటు బ్యాంకుగా కాకుండా రాజ్యాధికారం కోసం ఎదగాలని సూచించారు. ఆదర్శ గ్రామ పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడీతో ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. 2014 తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ పౌరునికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. దేశ సురక్షితంగా ఉందంటే నరేంద్ర మోడీ నాయకత్వం తప్పనిసరి అని పేర్కొన్నారు. మనను దోచుకునే వారిని కాకుండా, మన అభివృద్ధి కోరుకునే వారినే ఎన్నుకోవాలని కోరారు. అప్పుడే నిజమైన లబ్ధిచేకూరుతుందన్నారు. అనంతరం పురందేశ్వరి ఆధ్వర్యంలో పలువురు బిజెపిపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి వక్రదర్శి, బిజెపి మేధావుల ఫోరం కన్వీనర్ ముత్తా నవీన్, అధికార ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొండయ్య, క్రమ చిట్టిబాబు, జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్కుమార్, పైడా కృష్ణమోహన్, గట్టి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ, పైడా కృష్ణ మోహన్, కవి కొండల భీమశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి కూడలిలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ 93 బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి భాస్కర్ గణేష్ ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ భవన్ చేరుకున్నారు. అంబేద్కర్ భవన్లో సభ ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభలో పలువురు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## వైభవంగా కపిలేశ్వరునికి పుష్పయాగం

**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి గురువారం మధ్యాహ్నం వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, నుంచి దాతలు 3టన్నుల పుష్పాలు, పత్రాలు విరాళంగా ఇచ్చారు. ఇందులో 12 రకాల పుష్పాలు, 6రకాల పత్రాలు ఉన్నాయి. ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల,అధికార అనధికారుల వల్ల భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వారికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. ఉదయం కపిలేశ్వరస్వామిని సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30గంటల నుంచి 9.30గంటల వరకు కపిలేశ్వరస్వామి,కామాక్షిఅమ్మవారి ఉత్సవర్లకు పాలు, పెరుగు,తేనె, పంచామృతం, చెరుకురసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంతో నవకళ స్నపన తిరుమంజనం అభిషేకం నిర్వహించారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు చామంతి, గన్నేరు, మొగలి,సంపంగి, జాజి,రోజా,తామర, మల్లి,వృక్షి, కనకాంబరాలతో పాటు బిల్వపత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి,అమ్మవార్లకు పత్రపుష్పయాగం నిర్వహించారు. ఈ పుష్పయాగం కన్నులపండుగగా జరిగింది.



## 700 వేదపారాయణ పోస్టుల భర్తీ శుభపరిణామం

### హిందువులు అన్యమతస్థులుగా మారకుండా గిరిజన ప్రాంతాల్లో టిటిడి ఆలయాలు: విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి

**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో దేవాదాయశాఖ 700 వేదపారాయణదారుల పోస్టుల భర్తీ చేయడం శుభపరిణామమని,హిందువులు అన్యమతస్థులుగా మారకుండా గిరిజన ప్రాంతాల్లో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలు నిర్మించడం జరుగుతోందని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి తెలిపారు. వేదాల పరిరక్షణకోసం దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుడని, వేదపారాయణానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకోసం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి చేస్తున్న కృషిఅభినందనీయమన్నారు. భక్తులకు త్వరగా వెంకన్న దర్శనం చేయించేందుకు టిటిడి అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం మంచిదన్నారు. ఆంధ్రప్రదేశ్లో హిందువులు మన మతాన్ని, ధర్మాన్ని గౌరవించాలని, ఇతర మతాలవైపు వెళ్ళకుండా సనాతన హిందూ ధర్మ వ్యాప్తికి టిటిడి విశేష కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖ పనితీరుపై ఆ శాఖ మంత్రిని అడిగితే చెబుతారని వ్యాఖ్యానించారు. తిరుమలకు వచ్చానని, ఆధ్యాత్మికక్షేత్రంలో ఇతర వ్యాఖ్యలు చేయదలచుకోలేదని స్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందస్వామి ఆలయం వద్దకు విచ్చేశారు. మహద్వారం వద్ద టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా విశాఖ శారదాపీఠాధిపతులకు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు.అనంతరం ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## బెజవాడలో డ్రైనేజిలో పడి బాలుడు గల్లంతు

### దొరికిన మృతదేహం కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రులు

**విజయవాడ క్రైం,మే 5,ప్రభాతవార్త:** విజయవాడలోని గురునానక్ కాలనీలో ఉదయం అభి అనే ఆరేళ్లబాలుడు ఆడు కుంటూ వెళ్ళి ఆడుకుంటూ వెళ్ళి ఆ కాలనీ లోని మురుగు కాల్వలో పడి గల్లంతయ్యాడు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో నగరంలోని డ్రెయిన్లు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పాటు శుక్రవారం ఉదయం కూడ కురిసిన వర్షానికి డ్రైనేజి ఉపొంగి ప్రవహిస్తుం డటంతో ఆ ప్రవాహంలో పడి కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, మున్సిపల్ సిబ్బంది బాలుని ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని గంటలపాటు శ్రమించగా అక్కడికి కిలోమీటరు దూరంలో ఉన్న భాంతీనగర్కాలనీవద్ద మురుగుకాల్వలో బాలుని మృతదేహంలభ్యమయ్యింది. కుమారుని మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరవుతున్న తల్లిదండ్రుల ఆవేదన అక్కడికి చేరిన వారిని కలిచివేసింది.డ్రైనేజిలపై పై కప్పులేకపోవడం వలనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజిలపై పైకప్పులు వేసి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.



## వై.ఎస్.ఆర్.కళ్యాణమస్తు, షాదీతోఫా నిధులు జమ
## జిల్లాలో 764 జంటలకు 4.36 కోట్ల రూపాయలు లబ్ధి

**విజయనగరం, మే5 ప్రభాతవార్త:** వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద జనవరి, మార్చి2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాసరావు జిల్లాలోని లబ్ధిదారులకు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కును అందజేశారు. ఈపథకం క్రింద జిల్లాలో మొత్తం 764 మంది జంటలకు 4.36కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది. వీరిలో బీసీ కులానికి చెందినవారు 694మంది, ఓసీలో ఒకరు, ఎస్సీ కులానికి చెందిన వారు 63, ఎస్టీలో ఆరుగురు లబ్ధి పొందారు. వీరిలో వికలాంగులకు చెందినవారు 10మంది, కులాంతర వివాహం చేసుకున్నవారు 31, మైనారిటీలు 3, ఒకేకులానికి చెందిన జంటలు 720 మంది ఉన్నారు. ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ జంటలకు ఒక లక్ష రూపాయల చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్.సి,ఎస్.టిలకు లక్షా 20వేల చొప్పున, బి.సిలకు 50 వేలు, బిసి కులాంతర వివాహం చేసుకున్న వారికి 75 వేలు, వికలాంగులకు లక్ష 50వేలు, రిజిస్టర్ అయిన భవన కార్మికులకు 40 వేలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల తల్లులఖాతాలకు, తల్లులు లేని యెడల ఆడ పిల్లల ఖాతాలకునేరుగా జమచేస్తోంది.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పిడికల్యాణ చక్రవర్తి,డిఎల్డి.ఓనిర్మలాకుమారి,సోషల్వెల్ఫేర్ డిడిరత్నం,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చదువులు పూర్తి చేసుకున్న ట్రిపుల్ ఐటి విద్యార్థులకు షాక్

**విజయవాడ,ఏప్రిల్25,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యను ముగించుకుని ఇంటికి వెళ్ళేందుకు సన్నద్ధమైన ట్రిపుల్ ఐటి విద్యార్థులకు ఆ విద్యా సంస్థ అధికారులు షాకిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నూజివీడు,శ్రీకాకుళం, ఇడుపులపాయ, ఒంగోలు క్యాంపస్లలో ఫీజులు చెల్లించని 4వేల మంది ఆఖరి ఏడాది పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను ఆర్జీయూకేటీ నిలిపివేసింది.విద్యా దీవెన,వసతి దీవెన పథకా ద్వారా తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ అయినప్పటికి ట్రిపుల్ ఐటీలకు విద్యార్థుల తల్లిదండ్రులు చెల్లించలేదు.దాంతో విద్యను పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లాలనుకున్న విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ యాజమాన్యాలు అనుహ్యంగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు అంగీకరించలేదు,అంతేకాకుండా ఫీజులు చెల్లింపులు జరకపోతే అల్పాహారం, వసతి నిలిపివేస్తామని ఆర్జీయూకేటీ ఉత్తర్వులు జారీ చేసింది.యాజమాన్యం నిర్ణయంతో ప్రాంగణ ఎంపికల్లో ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. రీఎంబర్స్ మెంటు ఫీజులు పడలేదని,అందువలనే కళాశాలకు చెల్లించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.వారికి ఫీజులు ఎప్పుడు పడిందీ యాజమాన్యం పూర్తి వివరాలు సేకరించి వెల్లడించింది.ఈ వివరాలు సరికాదని కొందరు తల్లిదండ్రులు వాదిస్తున్నా,బ్యాంకు రికార్డు వివరాలను సైతం కొన్ని ట్రిపుల్ ఐటీ యాజమాన్యాలు చూపిస్తున్నాయి.ఏలూరు జిల్లా నూజివీడులోను ఇదే పరిస్థితి ఉంది.యాజమాన్యాలు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వనుండడంతో అక్కడి విద్యార్థులు ఆందోళనకు దిగారు.ఈ క్రమంలో ఆందోళనకు స్పందించిన నూజివీడు ట్రిపుల్ ఐటీ ఎవో ప్రదీప్ విద్యార్థులకు ఫీజు బకాయి చెల్లింపుకు మరో నెల గడువును ఇచ్చారు.విద్యార్థులు తాము ప్రభుత్వం నుంచి పెండింగ్ ఉన్న బకాయిలు చెల్లించమనలేదని,వారికి ప్రభుత్వం అందించిన ఫీజు మొత్తాలను కట్టమన్నామన్నారు.విద్యార్థులనుంచి తగిన పూచీకత్తుతో వారికి అవసరమైన మేరకు ధ్రువీకరణ పత్రాలు ఇస్తామన్నారు.

# పట్టాల స్వాధీనం సరే! వాటి స్థలాలు ఉన్నాయా?

## ఎవరు అమ్మారు? ఎవరు కొన్నారు?


రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న పట్టాలు

**శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి పట్టణ పొలిమేరల్లో సాగుతున్న పట్టాల భాగోతంలో రోజుకొక ట్విస్ట్ చోటు చేసుకుంటుంది.నాలుగురోజుల క్రితం ఓ మున్సిపల్ చిరుద్యోగి ఇంట్లో 1621 పట్టాలను స్వాధీనంచేసుకున్నట్లు రెవెన్యూ,పోలీసు, మున్సిపల్ అధికారులు ప్రకటించారు.ఈ మేరకు వివిధ సమీకరణలు పరిశీలనల తరువాత తహశీల్దార్ ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసులు 'చీటింగ్'కేసు నమోదు చేసారు.ఇక విచారణ వారి పరిధిలో ఉందని రెవెన్యూశాఖ ఊపిరి పీల్చుకున్నారు.


**ఇంత పెద్ద కుంభకోణం గురించి ఉన్నతాధికారల మౌనం వెనుక ఏమిటి?**
శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు సంబంధించిన పట్టాలు కొందరు దళారులు తమ చేతుల్లో పెట్టుకొని విచ్చల విడిగా విక్రయాలు జరుపుతున్నారు. రాజీవ్నగర్లో కోట్ల రూపాయల విలువ కల్గినో కుంభకోణం' బయటపడితే జిల్లా అధికారులు పెదవి విప్పకపోవటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.ఇందులో అంతర్యమేమిటి? ఈ విచారణలు పరిశీలనలు కూడా గతంలో 2014,2016లో జరిగిన విచారణలేనా? గతంలో స్పష్టంగా వేల పట్టాలుఅనర్హుల చేతుల్లోఉందని వెల్లడైనప్పటికి తరువాత విచారణ జరపలేదు. ప్రస్తుతం ఓ ఉద్యోగి ఇంట్లో 1621 పట్టాలు ఉన్నాయని నిర్ధారించారు. కేసు నమోదు చేసారు. శ్రీకాళహస్తి రాజీవ్నగర్కు సంబంధించి నాడు ఏడువేల మందికి పట్టాలు, పక్కాగృహాలు అందించారు. అయితే అప్పటిలోనే సుమారు 3వేల మంది అనర్హులులని నిర్ధారించారు. కానీ నాడు రెవెన్యూశాఖ ఖచ్చితంగా వ్యవహరించి పట్టాలు రద్దు చేసి ఉంటే నేడు వివాదాలు ఉండేవి కాదు.కానీ నాడు ఆ పని చేయటంతో దళారులకు వరంగా మారింది. ముఖ్యంగా కొందరు అధికార పార్టీ ముసుగులో విచ్చల విడిగా విక్రయాలు సాగుతున్నాయి. ఇక మున్సిపల్ ఉద్యోగి అల్లూరయ్య నుంచి పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. బాగుంది. అయితే ఆ పట్టాలకు సంబంధించిన స్థలాలు ఉన్నాయా? లేదా? అనే దిశగా విచారణ జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది.

**విచ్చల విడి వ్యాపారం:** శ్రీకాళహస్తికి సమీపంలో రాజీవ్నగర్, జగనన్నకాలనీల్లో గత రెండేళ్లుగా విచ్చల విడిగా ఇంటి స్థలాల వ్యాపారం సాగుతుంది. అమ్మకం దారులు అధికార పార్టీ మద్దతు దారులు, మీడియాకు సంబంధించిన వారు కాబట్టి కొనుగోలు దారులు కళ్ళు మూసుకొని కొనుగోలు చేస్తున్నారు. పట్టా లేదు. ఎలాంటి కాగితం లేదు అయినా తెల్లకాగితంపై లావాదేవిలు సాగుతున్నాయి.ప్రస్తుతం పట్టాల వివాదం చోటు చేసుకుంది.దాంతో గత రెండేళ్ళుగా కొనుగోలు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.మా పరిస్థితి ఏమిటని మలగుల్లాలు పడుతున్నారు. కాగా కాగితాల దళిత వాడ వాసులకు 2007లో ఇచ్చిన పట్టాలకు సంబంధించి ఇప్పటి వరకు స్థలాలు చూపలేదు.దాంతో వారు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతం కూడా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసారు. మరి ఈ పట్టాల భాగోతం ను అధికారులు ఎలా పరిష్కరిస్తారో లేక కేసులతో సరిపెడతారో వేచి చూడాలి.

# అడిగేవారు లేకే వెలిగొండ ప్రాజెక్టు ఆలస్యమని రైతుల ఆవేదన

### టన్నల్ బోరింగ్ మిషన్తో సొరంగాలు తవ్వాలి..
### కానీ మధ్యలో మాన్యువల్తో జరిగిన తవ్వకంతోనే తిప్పలు

**పెద్దదోర్నాల, ప్రభాతవార్త:** శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పెద్దదోర్నాల మండలం కొత్తూరు నుండి నల్లమల అరణ్యంలో కొల్లంవాగు కృష్ణా నది ఒడ్డు వరకు 18 కిలోమీటర్ల మేర భూమి లోపల టన్నల్ బోరింగ్ మిషన్తో మాత్రమే సొరంగాలు తవ్వేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం డిజైన్ చేసి అలైన్మెంట్ మంజూరు చేశారు. దీంతో మొదటి, రెండు సొరంగాల తవ్వకం పనులు టన్నల్ బోరింగ్ యంత్రాల ద్వారా చకచక చేపట్టారు. ఆ తదుపరి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కూడా టన్నల్బోరింగ్ మిషన్తోనే పనులు కొనసాగించారు. మొదటి సొరంగం 15 కిలోమీటర్లు మేర తవ్వకం పూర్తి చేశారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పనులు వేగవంతం చేసి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మిగిలించిన 5 కిలోమీటర్ల మొదటి సొరంగం పనులు టన్నల్ బోర్ మిషన్లోనే పూర్తి చేయించగలిగారు. ఇక రెండో సొరంగం గమనిస్తే ఇక్కడ తిరుకాసు చోటుచేసుకుంది. రెండో సొరంగాన్ని టన్నల్ బోరింగ్ మిషన్తో కాకుండా బ్లాస్టింగ్లు పెట్టి మ్యానువల్తో తవ్వుతున్నారు. తవ్విన వ్యర్థాలు కొల్లం వాగు వద్ద ఆటంకంగా మారాయి. అడవిలో పడిన వర్షపు నీరు నేరుగా కృష్ణానది శ్రీశైలం డ్యామ్లో చేరుతాయి. అయితే కొల్లం వాగు వద్ద అడ్డుగా ఉన్న తవ్వకం వ్యర్థాలు వలన వర్షపు వరద ప్రవహం కృష్ణా నదిలోకి వెళ్లకుండా హెడ్ రెగ్యులేటర్ లోకి నేరుగా వచ్చి ప్రవేశిస్తున్నాయి. దీనికి తోడు హెడ్ రెగ్యులేటర్ వద్ద తలుపులు కూడా మూత వేయకపోవడంతో రెండో సొరంగంలోకి వరద నీరు ఉధృతంగా చేరాయి. మొదటి సొరంగం వద్ద అప్రోచ్గా తీసిన కాలువ ద్వారా కూడా నీరు ఉధృతంగా వస్తుండటంతో నీటి ప్రవహంతో టన్నల్ ఎగ్జిట్ పాయింట్ వద్ద జలమయమైంది. దీంతో లోకో రైల్ పట్టాలు కొట్టకపోయాయి. పరికరాలు మునిగిపోయాయి. పనులు నిలిచిపోయాయి. కొండల నుంచి కొల్లం వాగు వద్దకు ప్రవహించే అధికారులు ప్రయత్నాలు సాగించారు. వరద నీటి ఉధృతి పెరగడంతో పనులన్నీ నిలిచిపోయాయి. ఇదిలా ఉంటే మొదటి సొరంగం నుండి రెండో సొరంగంలోకి అడ్డదారులు చేసి తవ్వకం పనులు చేపట్టడంతోనే ఇలా జరిగిందని



ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి గుడూరి ఎరిక్షన్బాబు ఆరోపించారు. ఒకే సమయంలో మూడు ప్రదేశాల్లో పనులు చేపట్టి మట్టి రాళ్ల వ్యర్థపదార్థాలు కొల్లం వాగులో వేశారని దీంతో వర్షం నీరు నేరుగా కృష్ణానదిలోకి వెళ్లకుండా త్వవకం జరిపిన వ్యర్థాలు అడ్డుగా మారాయని అన్నారు. ఇదిలా ఉంటే అడిగేవారు లేకనే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఇలా సాగుతున్నాయని రైతులు గుజిగుంట్లు పడుతున్నారు. ముందుచూపు లేకనే వెలిగొండ ప్రాజెక్టు పనులు ఆలస్యమవుతున్నాయని, టన్నల్ బోరింగ్ మిషన్తో తవ్వకాలు జరిపి ఉంటే ఇలాం ఆటంకాలు ఉండేవి కావని, ఈపాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యేదని, ఈ ప్రాంత రైతులు ఆవేదన చెందుతున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా కూడా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోవడంతో రైతులు పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉంటే ఫీడర్ కాలువపై వంతెనలు నిర్మాణ పనులు మరికొన్ని స్ట్రక్చర్ పనులు పెండింగ్లో ఉన్నాయి. తీగలేరు కాలువ పనుల పరిస్థితి కూడా ఇదే. ముంపు గ్రామాలను అక్కడి నుంచి ఇంకా తొలగించలేదు. వారికి పునరావాసం కల్పించలేదు. ఆర్ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం వంటివి ఇంకా అందలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇవ్వన్నీ జరిగి ఎన్నికల లోపు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం జరగాలని ఆశిద్దాం. ఇదిగో అదిగో అంటూ వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభించకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా పాలకులు కాలం గడిపితే ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పాలకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చంద్రబాబు పర్యటనపై ప్రభుత్వ ఆంక్షలు సిగ్గుచేటు

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 5,ప్రభాతవార్త:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలలో రైతులు కష్టాలు తెలుసుకునేందుకు స్వయంగా పంట నష్టాన్ని పరిశీలించేందుకు ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలలో పర్యటిస్తున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనపై ఆంక్షలు విధించడం ప్రభుత్వ నిరంకుశ వైఖరి తేటతెల్లమవుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఎద్దేవా చేశారు. పంట నష్టం పరిశీలించకుండా ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని చంద్రబాబు పోలాల్లోకి వెళ్లకుండా ఆంక్షలు విధించడం ఎంతవరకు సమంజసమన్నారు. రామచంద్రపురం మండలం వెగాయమ్మపేట సహా పలు ప్రాంతాల్లో పోలీసులు ఆంక్షలు విధించుతుంటే ఇది ప్రజాస్వామ్య



దేశమేనా అని జ్యోతుల నెహ్రూ అన్నారు. పోలీసులు వైసిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా దెబ్బతిన్న పంటలను పరిశీలించాలని చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకమైనదని మునిగిపోయిన వరి పోలాలకు ఎకరాకు నష్ట పరిహారం రూ.30వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసిన మా అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని జ్యోతుల నెహ్రూ అన్నారు. అవసరమైతే పొలాలకు నడుచుకుంటూ వెళ్లాలని భావిస్తున్న చంద్రబాబునాయుడు రైతులకు ఆపద్భాంధవుడిగా మారాడని ఆయన పర్యటనవల్లే ప్రభుత్వం దిగివచ్చి రైతులను ఆదుకొంటుందని జ్యోతుల నెహ్రూ అన్నారు.

## ప్రజలు సంతోషంగా ఉండాలి

### వెంకన్నను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరి



**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జికె మహేశ్వరి తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి జస్టిస్ మహేశ్వరి ఆలయం వద్దకు రాగానే మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## దేశవ్యాప్తంగా గ్రామాలలోని ఆలయాలలో ధూపదీప నైవేద్యాలు జరగాలి

### కుంభాభిషేకాలు,హోమాలతో పుష్కలంగా వర్షాలు

### కంచికామకోటిపీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుపతి,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉన్న ఆలయాలలో ధూపదీపనైవేద్యాలు నిరంతరాయంగా జరగాలని, కుంభాభిషేకాలు, హోమాలు జరిపించడం వల్ల పుష్కలంగా వర్షాలు కురుస్తాయని కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి ఉద్ఘాటించారు. దేశంలో ఉన్న తీర్థక్షేత్రాలను శుభ్రంగా,ఆధ్యాత్మికభావం ఉట్టిపడేలా ఉండేలా సకలజనులు సహకరించాలన్నారు. ప్రతి గ్రామంలో ఆలయాలు పునఃనిర్మాణాలు చేపట్టి కుంభాభిషేకాలు నిర్వహించాలని, అప్పుడే గ్రామం,జిల్లా,రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని సూచించారు. గంగ పుష్కరాలు సందర్భంగా తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ తల్లికి మహా కుంభాభిషేకం నిర్వహించడం శుభసూచకమని అన్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మహాకుంభాభిషేకం వైదిక కార్యక్రమాల్లో కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి పాల్గొని పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మించిన గర్భాలయంలో గంగమ్మ తల్లి విగ్రహ పున:ప్రతిష్టచేసి ప్రత్యేక పూజలు చేశారు. గర్భాలయం శిఖర కలశ ప్రతిష్ట మహాకుంభ సమర్పణ కార్యక్రమాలు స్వామి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిత్యం భగవంతుని స్మరిస్తూ ,జపిస్తూ ఉండాలని, అందరూ మంచి సంకల్పం కలిగి ఉండాలని, అదిమీకు సమాజానికి మంచిగా ఉపయోగపడుతుందన్నారు. 18వ శతాబ్దంలో కంచి కామాక్షమ్మ ఆలయంలో తెలుగులో ఇలా రాసి ఉందని కుంభాభిషేకం చేసిన సకల జనులు"సంతోషించెదరి అన్నారు. తిరుపతిలో గంగమ్మకు కుంభాభిషేకం చేయడంతో తిరుపతి ప్రజలందరూ సంతోషంగాఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్రస్వామి ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి, రాష్ట్రమంత్రి ఆర్కె రోజా, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్రెడ్డి, గంగమ్మ ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్,ఆలయ ఇఒ ఎం.మునికృష్ణయ్య పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నంనుంచి నూతన ఆలయంలో గంగమ్మతల్లి దర్శనం కల్పించారు.

## వైఎస్సార్సీ పాలనలో నిరుద్యోగ యువత భవిష్యత్తు అంధకారం

### విచ్చలవిడి మాదకద్రవ్యాల నియంత్రణలో సర్కార్ వైఫల్యం

**తిరుపతి,మే 5 ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగుసంవత్సరాల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్రాష్ట్రం అభివృద్ధిలో వెనుకంజలో ఉందని, యువతకు ఉపాధిఉద్యోగాలు లేక నిరుద్యోగంతో భవిష్యత్తు అంధకారం చేసిందని తెలుగుదేశంపార్టీ, తెలుగు యువత నిరసన తెలిపింది. రాష్ట్రంలో పరిశ్రమలు, ఉద్యోగాలకు బదులు మాదకద్రవ్యాలు, గంజాయి,డ్రగ్స్ విక్రయాలు పెరిగిపోయాయని ఆరోపించారు. శుక్రవారం తిరుపతిలోని ఎన్టీఆర్ కూడలిలో తిరుపతి ఇన్ఛార్జి సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్ఛార్జి నరసింహయాదవ్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, వట్టికుంట చిన్నబాబు, మహేష్యాదవ్, ఊకా విజయకుమార్, మునిశేఖర్రాయల్, తెలుగుయువత నాయకులు ఆర్పి శ్రీనివాస్, కంకణాల రజినీకాంత్, ఆనంద్గౌడ్, పెరుమాళ్ ,మధు, సందీప్, రాఘవ తదితరులు నల్లదుస్తులుధరించి డ్రగ్స్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలనచేతగానీ సిఎం డౌన్డౌన్ అంటూ విమర్శలు చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మాదకద్రవ్యాలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.





శుక్రవారం మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ జయంతి సందర్భంగా ఒడిశాలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ముంచిన అకాల వర్షం

>>మిర్చి సాగు రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. అకాల వర్షాలు ప్రధానంగా మిర్చి రైతులకు శరాఘాతంగా సంభవించాయి. నిండైన సాగుతో మిర్చిఅధికంగా పండినప్పటికీ చేతికొచ్చే సయయంలో విస్తారంగా వర్షాలు కురవటంతో సంబంధిత రైతులు ఒకింత నష్టపోయారు. బాగా ఎదిగిన మిర్చి తాలుకాయగా మారటంతో మార్కెట్ రేటు తీవ్రంగా క్షీణించింది.. పంట కొనేందుకు వ్యాపారులు ఒకింత ముందుకురాని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా మిర్చిరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, ఆరగాలం కష్టించి పండించిన మిర్చి అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. మిర్చికు సంబంధించి రాష్ట్రంలో పేరొన్నికగల గుంటూరు జిల్లాలో మిర్చి రైతులు ఇపుడు అల్లాడిపోతున్నారు.. మిర్చి కోత పూర్తయి పంటను ఆరబెట్టుకుంటున్న తరుణంలో అకాల వర్షంతో పరిస్థితి తలకిందులైంది. దీంతో జోరు వాన నుంచి చేతికొచ్చిన మిర్చిని సంరక్షించుకునే పనిలో రైతులు నిద్రాహారాలుకు దూరమై పంటను రక్షించుకునేందుకు ఒకింత శ్రమిస్తున్నారు.. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధానంగా మిర్చిసాగు చేసే రైతులు అన్నింటా నష్టపోయారు.. ఒకవైపు కోసిన పంట వర్షాలకు దెబ్బతినటం, మరోవైపు కోత పూర్తిచేసుకుని కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షం పాలు కావటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పండినపంట కోత పూర్తయ్యాక ఆరబెట్టిన మిర్చికి పట్టాలు కప్పినప్పటికీ చాలా మిర్చి బస్తాలు పూర్తిగా వర్షం కారణంగా తడిసిపోయాయి.. మరో వైపు కొన్ని ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షం పాలైంది.. దీంతో మిర్చిలో తేమశాతం ఎక్కువగా ఉండటంతో ఇపుడుఆరబెడుతున్నారు.. ఇదిలా ఉండగా గత అయిదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పండిన మిర్చి ఆరబెట్టే దశలో ఉండికూడ బూజుపట్టింది.. పలు ప్రాంతాల్లో ఆరబెట్టిన మిర్చి కుళ్లిపోయింది.. అధికశాతం ఈఏడాది మిర్చి పంట తాలుకాయలుగా మారిపోయాయి.. కనీసం ఎకారానికి 5 నుంచి 6 క్వింటాళ్ల దాకా తారు కాయలుగా మారిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమిస్తే తమకు దక్కేది తారు కాయలేనా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా మార్కెట్ పరంగా చూస్తే తడిసిన మిర్చికు ధర తగ్గిపోయే ప్రమాదంఉంది.. గతంలో క్వింటా మార్చి రూ.20 వేలు ఉండగా, ఇపుడు పండిన పంట తడిసిపోవటంలో రూ.15 వేలకు దిగజారిపోయింది.. కాగా తాలుకాయలకు సంబంధించి గతంలో రూ.10 వేలు ఉండగా, ఇపుడు సగానికి సగం రూ.5వేలు మాత్రమే ఉంది.. దీనికి ప్రధాన కారణం అకాల వర్షంతో మిర్చి కాయలకు మచ్చ పడటమే అని అంటున్నారు. దీంతో ధర సగానికి పడిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అంతేకాదు ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ముఖ్యంగా మిర్చి సాగుచేసిన కౌలు రైతులు ఒకింత తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి రూ.20 వేల చొప్పున కౌలుకు తీసుకున్న రైతులు తీవ్ర వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నారని తెలుస్తోంది. ఇపుడున్న పరిస్థితుల్లో చేతికొచ్చిన పంటను కాపాడుకోవటం కౌలు రైతులకు శక్తికి మించిన భారంగా మారింది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మిర్చి పంట సాగు చేసిన రైతులు, కౌలురైతుల ఆశలను ఈఏడాది మే నెలలో కురుస్తున్న వర్షాలు అడియాశలు చేసింది..దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట అయిన మిర్చిని సాగు చేసిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వమే తమ పంటను కొనుగోలుచేసి తమను ఆదుకోవాలని రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# 100% పట్టభద్రులు కావాలి

>> వధూవరుల వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్ధికసాయం అందుతుందన్నారు. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు. 17,709 మంది లబ్ధిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ.68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందన్నారు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్ళికి ఇస్తామని, కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్ళికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు, ఎస్‌టీ వధువు పెళ్ళికి రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు, బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు, బీసీ వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు, మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష, విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవననిర్మాణ కార్మికవర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యావంతులైన కుటుంబాలు పూర్తిస్థాయిలో వృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ రెండు పథకాలు అందించడానికి 10వ తరగతి విద్యార్హతను తప్పని సరి చేసామన్నారు. చిన్నారులు పదో తరగతికి వచ్చే సరికి వారికి 15ఏళ్ళు వస్తాయన్నారు. మన ప్రభుత్వం 1వ తరగతి నుంచిఅమ్మఒడికింద అందిస్తున్న రూ.15000వేల సాయాన్ని ఇంటర్ వరకు వర్తింప చేసిందన్నారు. కల్యాణ మస్తు, షాదీతోఫాలలో వధువు 18ఏళ్ళు, వరునికి 21 ఏళ్ళ వయోపరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ.20వేలు వరకు ఆర్ధికసాయం అందిస్తుండటంతో పాటు ప్రోత్సహకాలు కూడా ఉండటంతో వారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తారన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా"లకు సంబంధించిన సలహాలు. సూచనలను, ఫిర్యాదుల 1902టోల్ ఫ్రీ నెంబర్‌కు చేయవచ్చునన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమానికి వచ్చిన ఎంపిక చేసిన మైనార్టీ, ఇతర వర్గాలకు చెందిన లబ్దిదారుల అభిప్రాయాలను సీఎం జగన్ అడిగి తెలుసుకున్నారు. వారికి ఆశీస్సులు అందించారు. సీఎం జగన్ ఈ కార్యక్రమానికి మంత్రులు మేరుగ నాగార్జున గుమ్మనూరు జయరామ్, కెవి ఉషాశ్రీచరణ్, బీసీ వేల్ఫేర్ స్పెషల్ సీఎస్ జి.అనంతరాము, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సీఎస్ అజయ్‌జోన్, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ కె.విజయ, గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ లక్ష్మీషా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

>>అక్కడ పేదలకు ఎందుకు భూములు ఇవ్వకూడదని రైతులను ప్రశ్నించింది. హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీంకోర్టుకు రావడంపై ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో రైతులు సుప్రీంకోర్టులో తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామాలనడుమ హైకోర్టు ఆర్-5 జోన్ అంశంపై తీర్పును రిజర్వు చేసింది. నేడు తీర్పును ఇస్తామని తెలిపింది. అన్నట్లుగా హైకోర్టు చీఫ్‌జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తీర్పును వెలువరించారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ మిశ్రా కొన్ని కీలక వ్యాఖ్యలు చేసారు. రాజధాని ఏ ఒక్కరికో, ఒక వర్గానికో పరిమితం కాదని వ్యాఖ్యానించారు. సీఆర్డీఏకి అప్పగించిన తరువాత రాజధాని భూములు ఆ పరిధిలో ఉంటాయన్నారు. ఇప్పుడు భూములు రైతులవి కావు. వాటి విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ భూముల్లో నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించలేమన్నారు. నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వవిధుల్లో భాగం అన్నారు. హైకోర్టు రైతుల పిటిషన్‌ను కొట్టివేయడంతో రాజధానిపరిధిలో పేదలకుప్రభుత్వం ఇళ్లస్థలాలు కేటాయించడానికి మార్గం సుగమమం అయ్యింది.

# రాపాకకు ఇసి తాఖీదు

>> మీనా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ఈ మెయిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు లోతైన విచారణ జరిపి సమగ్ర నివేదిక పంపాలని మీనా ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం రాజోలు ఎంఎల్‌ఎ గడిచిన మార్చి 24న అంతర్వేదిలో మాట్లాడుతూ తన ఎన్నికలో గెలుపొందడం కోసం పెద్దఎత్తున ఓట్ల వంచనను ప్రోత్సహించి, కొన్ని ఎన్నికల నేరాలకు పాల్పడినట్లు తానే అంగీకరించిన వీడియోను సఖినేటిపల్లికి చెందిన జనసేన నాయకులు యెనుమల వెంకటపతి రాజా ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ముఖేష్ కుమార్ మీనా స్పందించి, వారం రోజులు లోగా విచారణ చేసి నివేదిక పంపవలసిందిగా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆదేశాలు జారీ చేశారు.



శుక్రవారం అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో రోగిని పరామర్శిస్తున్న మంత్రి విడదల రజని

# ఆరోగ్య సేవలు భేష్

>>నుండి అడ్మిషన్లు బోధన తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం కాలేజీల్లో అడ్మిషన్లకు అనుమతులు వచ్చాయని, రాజమండ్రి మెడికల్ కాలేజీకి సైతం అనుమతి దక్కుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. జిల్లాలో మెడికల్ కాలేజి విస్తరణ కోసం మంజూరు చేసిన 300కోట్ల విలువైన పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రత్యేక బడ్జెట్ కావాలి:అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి:** అనంతపురం సర్వజన ఆసుపత్రికి ఇతర జిల్లాల నుండి సైతం ప్రజలు రావడం వల్ల నిత్యం 1800 నుండి 2 వేల మంది ఒపి సేవలు వద్ద వుండే పరిస్థితి వుందని, రద్దీకి అనుగుణంగా సరస్వజన ఆసుపత్రి సామర ్థ్యం 550 పడకలకు, ఎంసిహెచ్ బ్లాక్ సామర ్థ్యం 600పడకలకు, ఎంసిసి సామర్థ్యం 200 పడకలకు పెంచాల్సి వుంది. క్యాజువాలిటీని సైతం 75 పడకలకు పెంచాలని, పడకల ఏర్పాటు చేసుకునేందుకు నూతన గదులు నిరి ్మంచుకోవాల్సిన అవసరం వుంది. మెడికల్ కాలేజీ విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. కోవిడ్ సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వాసుపత్రులపైనే జనాలు ఆధారపడ్డారు. ప్రభుత్వాసుపత్రులకు క్రమం తప్పకుండా రద్దీ పెరుగుతోంది. అందుకు తగ్గట్టు వసతులు పెంచాలి. ప్రభుత్వాసుపత్రిలో రోజు వారి ఖర్చులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

**వైద్యసేవలు మెరుగు పర్చడంలో ప్రభుత్వం నిమగ్నం: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి:** కోవిడ్ తరువాత వైద్య సేవలు మెరుగుపరిచే కార్యక్రమంలో ప్రభుత ్వం నిమగ్నమైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయడం జరిగింది. జిల్లాలోని ఇతర పట్టణాల్లో 30పడకల ఆసుపత్రులను 50 పడకలకు పెంచడం, 50పడకలను 100కు పెంచడం వల్ల రానున్న రోజుల్లో జిల్లా సర్వజన ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఉచిత, నాణ్యమైన వైద్యసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపిఎంఎస్ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిఎం ఇ సత్యవరప్రసాద్, సూపరింటెండెంట్ రఘునందన్, డిఎంహెచ్ఓ వీరబ్బాయి, ఆర్డీఓ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో మణిపూర్

>> ఇంకా వెల్లడి కాలేదు.

## రాష్ట్రపతి పాలనకు కాంగ్రెస్, ఆర్‌జెడి డిమాండ్

మణిపూర్‌లో శాంతి, భద్రతలను కాపాడటంలో అటు రాష్ట్రంలోనూ..ఇటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. ప్రధాని మోడీ కర్నాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనే బదులు మణిపూర్‌పై దృష్టి సారించాలని కాంగ్రెస్ సూచించింది.

హింసను అదుపు చేయడంలో విఫలమైనందుకు హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రినాటే ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

మరోవైపు మణిపూర్ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్‌జెడి రాజ్యసభ సభ్యుడు మనోజ్‌ఝా..రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు లేఖ రాశారు. అక్కడ పరిస్థితి హింసాత్మకంగా మారినందున రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పలు జాతులతో కూడిన మణిపూర్‌లో నెలకొన్న సమస్యలు సంక్లిష్టమైనవని, వలస పాలనా కాలం నుంచే ఆ ప్రాంతంలో జాతుల మధ్య సమస్యలున్నాయని ఆయన లేఖలో గుర్తు చేశారు. తమకు ఎస్‌టి హోదా కల్పించాలన్న మైతై వర్గానికీ, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన ఇతర వర్గాలకు మధ్య వివాదం ఇప్పటిది కాదని ఆయన లేఖలో పేర్కొన్నారు.

మైతై వర్గానికి ఎస్‌టి హోదా కల్పించే అంశాన్ని.. ఎస్‌టి హోదా పొందిన వర్గాలు గతంలోనే గట్టిగా వ్యతిరేకించాయని ఆయన తెలిపారు.

# బదలీ ప్రక్రియ

>> చెప్పారు. అవసరమైతే బదలీలకోడ్ తీసుకుని వస్తామన్నారు. పాత జీవోను యథాతథంగా అమలు చేస్తామన్నారు. 1752 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీని చేపడతామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భర్తీ ప్రక్రియను మొదలపెడతామన్నారు.

## సిబిఐ కోర్టులో లొంగిపోయిన ఎర్ర గంగిరెడ్డి

>> హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఇతను బయట ఉంటే సాక్షులను ప్రలోభ పెడుతున్నారని వాదించడంతో తెలంగాణ హైకోర్టు బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం సీబీఐ కోర్టులో లొంగిపోయిన ఎర్రగంగిరెడ్డిని చెంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతేకాకుండా ఇతనిని విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ అధికారులు అఫిడవిట్ దాఖలు చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితులుగా ఉన్నవారందరు సీబీఐ అదుపులో ఉన్నట్లు అయింది. మరి కొంతమందిని త్వరలో అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

**6-5-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి
పాడ్యమి రా.09-50; విశాఖ 09-31
వర్జ్యం రా.01-27 ల 03-01
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

# పవార్ రాజీనామా ఉపసంహారణ

**ముంబయి, మే 5:** ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ తన రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆ పార్టీలో జరిగిన అనూహ్య పరిణామాలతో ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుంటున్నట్లు స్వయంగా వెల్లడించారు. పార్టీ కార్యకర్తల ప్రేమ, అభిమానం, నమ్మకం తనను కదలించాయని పవార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి అభీష్టం మేరకే రాజీనామాను ఉపసంహరించుకుంటున్నానన్నారు. పార్టీ కార్యకర్తల సెంటిమెంట్‌ను తాను కాదలనలేనన్నారు. ఎన్నోయేళ్లుగా వాళ్లు తనతో ఉంటున్నారంటూ పవార్ ఒకింత భావోద్వేగంతో మాట్లాడారు. తనరాజీనామా అనంతరం కొన్ని పుకార్లు ప్రచారమయ్యాయని, వాటిలో నిజంలేదని పవార్ అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు కొందరు బిజెపిలో చేరుతున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని పవార్ అన్నారు. మంగళవారం తన ఆత్మకథ రెండోభాగం పుస్తకం విడుదల సందర్భంగా ఎన్‌సిపి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు శరద్‌పవార్ ప్రకటించారు. ఆయన ప్రకటనపట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

# గణనీయంగా తగ్గిన ఎపి విద్యుత్తు గ్రిడ్ డిమాండ్

## కొత్త రికార్డు నమోదు చేసిన విద్యుత్తు గ్రిడ్

**విజయవాడ,మే5,ప్రభాతవార్త ప్రతినిధి:** అనుహ్యంగా ఈ వేసవిలో గత కొద్ది రోజులుగా ఏపీ విద్యుత్తు గ్రిడ్ డిమాండ్ తగ్గింది. దీంతో గ్రిడ్ కొత్త రికార్డును నమోదు చేసింది. ఇటీవల కురుస్తున్న వరుస వానల కారణంగా ఈ రికార్డును గ్రిడ్ సాధించినట్లు ఇంధనశాఖాధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ నెల14న గ్రిడ్ గరిష్ట డిమాండ్ 12,494 మెగా వాట్లుగా నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో12,293 మెగా వాట్ల గరిష్ట డిమాండ్‌న్ దాటింది. ఈ నెల ఆరంభం నుంచి గ్రిడ్ డిమాండ్ 10 నుంచి 12వేల మెగావాట్లు మధ్య ఉంటుంద. విద్యుత్తు డిమాండ్లు సర్దుబాటుకు మార్కెట్లో కొనుగోళ్ళు అధికారులు చర్యలు తీసుకున్నారు, దీంతో పాటు జెన్‌కో, ఇతర ఉత్పత్తి సంస్థల నుంచి గరిష్ట స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి జరిగ విధంగా చర్యలను అధికారులు తీసుకున్నారు. గత కొద్ది రోజులుగా వానలతో అంచనాలకు భిన్నంగా విద్యుత్తు డిమాండ్ పడిపోయింది. గ్రిడ్ డిమాండ్ 8,500లకు తగ్గింది. గ్రిడ్ కొత్త రికార్డు పమోదు చేసినట్లయింది. మే నెలలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం రివాజు, అందువలన ఈ నెలలో విద్యుత్తుకు తీవ్ర డిమాండ్ ఉంటుంది. అయితే తాజా పరిస్దితి వలన విద్యుత్తు డిమాండ్‌తగ్గడంతో ఉత్పత్తిని తగ్గించాల్సి ఉంది. అధికారులు చెప్పిన సమాచారాన్ని అనుసరించి విద్యుత్తు వినియోగం 188ఎంయూలకు తగ్గింది. డిమాండు అధికంగా ఉన్నప్పుడు గ్రిడ్ ఫ్రీకెన్సీ దెబ్బతినకుండా నిర్వహించడం స్టేట్‌లోడ్ డిస్పాచ్ సెంటర్(ఎస్ఎల్‌డీసీ)కు ఇబ్బందికరంగా ఉండేది. పునరుత్పాతక విద్యుత్తుసంస్థలకు ముందుగా షెడ్యూల్ నిర్ణయం జరిగేది. డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు జెన్‌కో థర్మల్, జలవిద్యుత్తు యూనిట్లు నుంచి గరిష్టంగా 107.942 ఎంయూల విద్యుత్తు ఉత్పత్తి చేయాలి. కేంద్ర విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి రోజుకు సుమారు40 ఎంయూల విద్యుతును డిస్కంలు తీసుకున్నాయి. ఇప్పుడు వానలు కారణంగా డిమాండ్ తగ్గడంతో గ్రిడ్‌పై ఒత్తిడి చేసే పరిస్దితి లేదు. దీంతో జెన్‌కో థర్మల్ యూనిట్లునుంచి 10ఎంయూలు, కేంద్ర విద్యుత్తు ఉత్పత్తిసంస్థల నుంచి 25ఎంయూలు తగ్గించాల్సి ఉంటుంది. వాతావరణ మార్పులతో పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి 40 ఎంయూలు తగ్గింది.

# ఆర్టీసీలో బ్రేక్ జర్నీకి అవకాశం,మల్టీ టికెటింగ్ సదుపాయం

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికుల కోసం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తోంది. తాజా ప్రయాణికుల కోసం బ్రేక్ జర్ని అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు కోసం మల్టీ టిక్కెటింగ్ సదుపాయాన్ని కల్పించింది. విమానాల్లో అందుబాటులో ఉండే ఈ సదుపాయాన్ని ఆర్టీసీ కుడా ప్రయాణకులకు కోసం తీసుకుని వచ్చింది. దీని వలన ఆర్టీసీ ప్రయాణికులకు నేరుగా తమ గమ్యానికి చేరడానికి ఆర్టీ బస్సు సర్వీసు లేనప్పుడు మార్గంలో మరో బస్ స్టేషన్‌లో ఆగి, అక్కడ నుంచి మరో బస్సులో వెళ్ళడానికి వీలు కలుగుతుంది. ప్రయాణీకుడు ప్రారంభం స్ధానం నుంచి ఎక్కే బస్సుకు, అక్కడ నుంచి బ్రేక్ అయి తన గమ్యస్ధానానికి ఎక్కే బస్సుకు ఏకకాలంలో ఆర్టీసీ రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తుంది. తిరుపతి నుంచి భద్రచలానికి వెళ్ళేందుకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశాలున్నాయి, ఇక ముందు అలా కాకుండా తిరుపతి నుంచి విజయవాడ, అక్కడ నుంచి భద్రచలానికి ఒకేసారి రిజర్వేషన్ చేసుకోవచ్చు. అదే విధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చెన్నయి, బెంగుళూరు వంటి దూరప్రాంతాలకు కుడా బస్ రిజర్వేషన్ చేసుకునే వీలు కల్పించారు. ఇక బ్రేక్ జర్నీ సమయం కనీసం రెండు గంటల నుంచి గరిష్టంగా 22 గంటల వరకు ఉండవచ్చునని ఆర్టీసీ తెలిపింది. దీని వలన ప్రయాణికులకు ఇతరత్రామంచి వెసులుబాటు కలుగుతుందని ఆర్టీసీ అభిప్రాయపడింది. మొదటి దశలో రాష్ట్రంలోని 137 పట్టణాలు, నగరాల నుంచి ఈ మల్టీటికెటింగ్ సదుపాయాన్ని ఆర్టీసీ ప్రవేశపెట్టింది. క్రమంగా ఈ మల్టీ టిక్కెటింగ్ సదుపాయాన్ని ఇతర పట్టణాలకు, నగరాలకు విస్తరిస్తామని ఆర్టీసీ తెలిపింది.

## వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది. గృహ సౌఖ్యం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుపుతారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ధన లాభం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కన్య:** గృహ రుణాలు తీరుస్తారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** మొండి బకాయిలు వసూలు. చిరు వ్యాపారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఇష్టమైన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 987275
2nd Prize Rs.7000/- 81262
3rd Prize Rs.3500/-
04655 07299 23719 36848 37834
40406 42294 45670 46601 61507
4th Prize Rs.200/-
0324 1486 1514 4098 4509 4513 5302
6599 8241 8750
5th Prize Rs.100/-
1407 1897 2408 2930 2961 4965 5660
5934 7713 9003
6th Prize Rs.50/-
0149 1707 3456 5352 6638 8532 9526
0166 1729 3773 5383 6706 8655 9554
0660 1751 3925 5513 6738 8725 9555
0726 1894 3964 5643 6752 8758 9637
0804 2014 3983 5832 7099 9099 9653
0808 2031 4385 5884 7300 9116 9658
0899 2101 4408 6023 7341 9122 9778
1095 2359 4414 6033 7665 9155 9940
1186 2509 4439 6194 7939 9325 9967
1345 2584 4788 6258 7984 9359 9989
1470 2615 4887 6301 8107 9370
1512 2884 4983 6363 8228 9406
1518 2972 5255 6364 8256 9465
1566 3330 5274 6397 8328 9489
1650 3377 5306 6524 8510 9519

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 136523
2nd Prize Rs.7000/- 33993
3rd Prize Rs.3500/-
05948 07060 13464 25557 31959
47837 65203 87285 91550 97750
4th Prize Rs.200/-
1808 1835 1940 2058 3296 3576 6278
7052 7710 7796
5th Prize Rs.100/-
0750 0804 1512 1531 2304 3456 4048
4128 9135 9610
6th Prize Rs.50/-
0352 1669 2963 4201 5897 7107 8519
0397 2092 3253 4215 6104 7168 8690
0435 2144 3391 4218 6257 7272 9162
0447 2284 3475 4266 6299 7412 9283
0513 2285 3483 4343 6417 7458 9343
0661 2386 3495 4466 6451 7509 9535
0919 2400 3529 4851 6582 7604 9644
0951 2467 3637 4906 6658 7798 9748
1007 2511 3741 4910 6697 7807 9785
1288 2644 3746 4914 6805 7809 9890
1332 2678 3804 5018 6808 7839
1401 2794 3849 5134 6832 8155
1526 2851 4027 5803 6833 8268
1542 2881 4043 5839 6908 8277
1645 2882 4157 5889 7007 8359

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:05/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 665251
2nd Prize Rs.7000/- 58791
3rd Prize Rs.3500/-
19339 25199 39113 40558 44551
54386 54590 57164 59808 61441
4th Prize Rs.200/-
0402 0594 2167 2189 2502 2684 4398
7197 9044 9221
5th Prize Rs.100/-
0180 0295 0709 1078 1307 1567 2092
2324 6222 7961
6th Prize Rs.50/-
0201 1560 2729 4571 5998 7617 8541
0231 1720 3071 4582 6137 7668 8799
0442 1782 3388 4604 6342 7696 8882
0509 1788 3480 4684 6408 7777 9076
0516 1841 3639 4889 6466 7963 9100
0783 1890 3708 5013 6530 8006 9370
0791 1906 3723 5021 6819 8023 9515
1094 1997 3767 5179 6870 8031 9668
1193 2158 3851 5206 6892 8061 9680
1297 2163 4012 5478 7079 8214 9951
1324 2346 4143 5480 7150 8241
1342 2441 4160 5484 7191 8253
1351 2481 4184 5777 7287 8259
1418 2583 4268 5857 7428 8344
1473 2611 4492 5990 7455 8531

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 783949
2nd Prize Rs.7000/- 99545
3rd Prize Rs.3500/-
03437 09677 11564 14986 26066
44904 48186 51571 59829 87200
4th Prize Rs.200/-
1408 2267 3351 3477 3922 4897 6830
8485 8696 9265
5th Prize Rs.100/-
0212 1439 1466 2848 4003 5850 6032
7748 8540 9427
6th Prize Rs.50/-
0367 1596 2780 4358 6040 7958 9081
0415 1603 2788 4518 6254 8029 9392
0543 1748 2837 4567 6602 8162 9441
0761 1752 2916 4739 6685 8403 9589
0769 1827 2962 4772 6789 8481 9614
0916 1961 3045 5078 6861 8529 9680
0931 1990 3106 5104 6900 8539 9704
1044 2070 3180 5164 6913 8603 9847
1083 2138 3388 5292 7118 8678 9906
1102 2159 3640 5393 7223 8701 9940
1144 2168 3828 5403 7324 8770
1162 2384 3834 5634 7407 8784
1178 2557 3907 5839 7620 8840
1270 2655 4031 5984 7865 8888
1310 2773 4127 5986 7868 8964

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 542964
2nd Prize Rs.7000/- 74921
3rd Prize Rs.3500/-
19105 47067 52672 58656 62254
78125 82009 83667 89077 93410
4th Prize Rs.200/-
0719 2737 2887 3519 5426 6181 7044
7624 8023 9816
5th Prize Rs.100/-
1561 1720 2115 5097 6133 7272 7929
8434 8968 9364
6th Prize Rs.50/-
0148 1477 3634 5366 6314 7642 8879
0158 1594 3682 5406 6430 7660 9058
0262 1655 3829 5611 6551 7718 9098
0317 1965 4082 5612 6701 7840 9304
0597 2053 4213 5629 6742 7883 9362
0656 2082 4344 5802 6761 7971 9438
0744 2246 4407 5816 6812 8010 9525
0785 2593 4498 5820 6863 8028 9858
0887 2690 4512 5887 7095 8152 9910
0899 2879 5065 5913 7266 8420 9984
0906 3273 5073 6050 7317 8604
1281 3328 5153 6053 7330 8639
1338 3392 5167 6070 7483 8644
1344 3489 5183 6088 7555 8684
1457 3516 5313 6135 7568 8822

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 257486
2nd Prize Rs.7000/- 92056
3rd Prize Rs.3500/-
10132 18457 26775 30126 36930
42270 46364 76308 88069 89361
4th Prize Rs.200/-
0218 0565 1276 1403 2842 3162 6515
8316 8858 9817
5th Prize Rs.100/-
1015 3417 3530 5721 6205 6233 7023
9540 9628 9905
6th Prize Rs.50/-
0008 1622 2931 4303 6190 7590 8934
0016 1717 3071 4304 6417 7707 8990
0055 1787 3083 4341 6456 7931 9095
0131 1790 3121 4578 6762 7991 9124
0447 1804 3270 4698 6782 8041 9390
0619 2160 3271 4785 6845 8210 9481
0788 2177 3326 4822 6925 8393 9732
0867 2253 3562 4837 6951 8435 9789
0885 2295 3727 4875 7118 8444 9947
1050 2332 3784 5340 7256 8456 9994
1096 2514 3844 5373 7306 8502
1101 2561 3858 5406 7446 8643
1215 2567 3968 5614 7502 8663
1232 2744 4082 5898 7505 8835
1553 2748 4286 6063 7522 8856

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 815831
2nd Prize Rs.7000/- 60063
3rd Prize Rs.3500/-
08875 34699 39019 41259 42284
56071 71569 80544 85483 88429
4th Prize Rs.200/-
1009 1537 1806 3544 4217 6684 6864
8690 8820 9367
5th Prize Rs.100/-
0137 0190 1768 3597 5176 5182 5508
5551 6041 7633
6th Prize Rs.50/-
0083 1063 2838 4493 5961 7321 8683
0129 1156 3008 4558 5994 7347 8892
0296 1234 3175 4591 6018 7551 9123
0309 1256 3224 4931 6040 7639 9252
0339 1367 3301 5067 6073 7679 9517
0397 1407 3354 5165 6139 7724 9621
0455 1450 3407 5178 6174 7829 9639
0493 1469 3439 5304 6253 7952 9723
0530 1555 3540 5323 6470 7968 9892
0533 1698 3643 5615 6602 8005 9997
0620 1797 3713 5627 6737 8033
0668 1906 3995 5725 6865 8149
0698 2018 4006 5750 6959 8258
0706 2037 4134 5816 7001 8414
0772 2234 4354 5889 7302 8614

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 591985
2nd Prize Rs.7000/- 27283
3rd Prize Rs.3500/-
02808 05192 15715 18903 22242
22344 24994 62339 73973 92337
4th Prize Rs.200/-
2463 2873 5015 5549 7785 7895 8174
8293 8757 9556
5th Prize Rs.100/-
0351 1658 2624 3628 5808 6175 6909
7275 8510 9911
6th Prize Rs.50/-
0426 1257 2957 4626 5541 7081 9463
0495 1339 3105 4627 5610 7137 9491
0520 1568 3132 4635 5683 7217 9617
0910 1598 3166 4654 5730 7314 9673
0919 1609 3362 4845 5822 7400 9683
0981 1674 3671 4890 5907 7643 9694
1055 1859 3748 4936 5954 7872 9714
1093 1912 3832 5058 6268 8187 9718
1104 2020 4029 5068 6330 8247 9761
1123 2220 4082 5094 6404 8399 9893
1174 2286 4090 5141 6406 8732
1205 2376 4164 5325 6409 8847
1206 2442 4381 5337 6710 9345
1242 2450 4573 5379 6827 9425
1248 2815 4598 5499 6953 9426

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 934642
2nd Prize Rs.7000/- 55124
3rd Prize Rs.3500/-
18286 36537 51459 51626 69410
77046 79072 93057 96692 99455
4th Prize Rs.200/-
0973 1532 2656 5898 6042 6768 8585
8913 9242 9584
5th Prize Rs.100/-
0073 5138 5876 6200 7059 8462 8494
8509 9295 9703
6th Prize Rs.50/-
0035 1315 2673 4098 6143 7813 9183
0312 1406 2735 4154 6152 7916 9219
0420 1470 2838 4290 6384 8080 9389
0467 1488 2894 4336 6587 8093 9515
0480 1539 2977 4384 6807 8185 9539
0519 1679 3054 4590 6967 8210 9555
0666 1898 3076 5017 7074 8419 9562
0857 2013 3185 5125 7196 8586 9622
0870 2076 3368 5201 7198 8686 9799
0981 2459 3457 5204 7249 8769 9971
1079 2472 3462 5248 7575 8875
1092 2474 3632 5546 7698 8974
1150 2493 3795 5667 7748 9089
1226 2524 3845 5806 7764 9115
1259 2625 4082 6045 7769 9151

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 853692
2nd Prize Rs.7000/- 73332
3rd Prize Rs.3500/-
02085 12732 35804 37861 66079
86488 88662 90315 91904 99277
4th Prize Rs.200/-
1068 1460 1732 5080 5802 8205 8736
9063 9438 9641
5th Prize Rs.100/-
0041 0918 1402 1484 2503 3986 4029
7528 7607 9563
6th Prize Rs.50/-
0025 1370 2961 5003 5919 7948 9069
0101 1377 3118 5098 5941 8073 9107
0153 1534 3243 5124 6324 8083 9162
0223 1667 3265 5248 6447 8202 9319
0250 1712 3687 5276 6554 8286 9557
0269 1829 3731 5478 6583 8312 9691
0346 2007 3796 5531 6614 8531 9837
0355 2305 3797 5690 6801 8591 9922
0417 2338 3818 5703 7160 8614 9974
0503 2414 3965 5807 7530 8619 9991
0649 2523 4133 5817 7606 8678
0924 2656 4168 5848 7619 8739
1014 2711 4186 5859 7660 8794
1260 2780 4648 5861 7715 8802
1346 2853 4970 5891 7767 8853

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 625345
2nd Prize Rs.7000/- 58100
3rd Prize Rs.3500/-
14300 25824 36125 36741 47243
58539 69730 71971 82336 82906
4th Prize Rs.200/-
0846 1730 5611 6270 6347 6857 7139
8309 8419 9113
5th Prize Rs.100/-
0196 0528 0986 2244 2933 5059 5098
5134 6642 7816
6th Prize Rs.50/-
0111 1827 2842 3682 5385 6813 8952
0138 1862 2888 3918 5435 7181 9201
0260 1926 2930 3986 5934 7344 9214
0299 2094 3021 4013 6064 7347 9474
0521 2227 3057 4373 6082 7351 9513
0585 2248 3108 4387 6208 7361 9574
0885 2317 3143 4523 6261 7375 9585
0918 2330 3200 4548 6301 7602 9649
0954 2377 3291 4574 6326 7652 9904
0998 2418 3330 4623 6440 7775 9932
1161 2427 3358 4658 6495 7837
1220 2431 3388 4663 6537 8153
1398 2568 3460 4735 6570 8191
1616 2610 3489 4791 6704 8397
1741 2658 3670 5280 6786 8819

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 357252
2nd Prize Rs.7000/- 68135
3rd Prize Rs.3500/-
13122 13796 35840 46345 46841
57594 68468 79422 81316 92167
4th Prize Rs.200/-
2056 2762 2784 4009 4157 4199 6924
7493 9011 9968
5th Prize Rs.100/-
0276 0856 1180 2187 3545 6267 7515
7802 8786 9462
6th Prize Rs.50/-
0063 1179 2105 3296 5714 7301 9101
0118 1214 2264 3593 5777 7396 9268
0153 1257 2308 3678 6020 7405 9366
0168 1427 2413 3695 6036 7440 9387
0233 1537 2577 3837 6091 7665 9451
0268 1543 2666 4179 6337 7948 9468
0392 1591 2917 4307 6400 7995 9586
0481 1607 2923 4474 6574 8239 9740
0533 1609 2959 4602 6656 8249 9829
0833 1616 3056 4646 6916 8362 9838
0929 1629 3168 4879 6940 8367
0946 1729 3175 5103 7036 8375
1032 1882 3177 5316 7176 8686
1063 2069 3211 5467 7277 8746
1155 2073 3218 5525 7285 9073

వార్త, రాజమహేంద్రవరం, శనివారం 6, మే 2023

# గోనె విమర్శలపై మండిపడ్డ బాలినేని

## - నాపై విమర్శలు చేసే నీచులకు పార్టీపై ప్రేమలేదు

## - గడపగడపకు తిరిగేందుకే కోఆర్డినేటర్ పదవికి రాజీనామాచేశా

**ఒంగోలు, ప్రభాతవార్త** తనపై తెలంగాణాకు చెందిన గోనె ప్రకాష్‌రావు విమర్శలు చేయడాన్ని, అదే విధంగా కొంతమంది నీచులు తనపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి భావోద్వేగానికి గురై కండతడి పెట్టారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలులోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, తనపై బురదజల్లే ఆరోపణలు గోనె ప్రకాష్‌రావు చేశారని, అదే విధంగా వందల కోట్లు సంపాదించాననడంపై మండిపడ్డారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని పొగిడిన గోనె ప్రకాష్ .. సియం జగన్ జైలు కెళతాడనడం.. భారతికి నోటీసులు వస్తాయనడం, తనను తిట్టడాన్ని ఏవిధంగా చూడాలో అర్థంకావడం లేదన్నారు. వైజాగ్‌లో భూఆరోపణలు, సినిమాల్లో పెట్టుబడులు పెట్టారని తనపై లేనిపోని ఆరోపణలు పనికట్టుకుని చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తాను నెల్లూరు, చిత్తూరు, కడప మూడు జిల్లాలో తిరగలేకనే, ఒంగోలు నియోజకవర్గంలో పార్టీని ప్రతిష్టంచేసేందుకు కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేశానని ఆయన స్పష్టంచేశారు. తాను పార్టీకి నిబద్ధతతో కట్టుబడి ఉన్నానని, అయితే కొంతమంది దానిని అలుసుగా తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో తాను టికిట్ ఇప్పించినవారే తనపై అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తాను ఎన్నడూ పార్టీకి నష్టంచేయలేదని, తనపై ఆరోపణలు చేసేవారికి పార్టీపట్ల ప్రేమలేదన్నారు. తాను వైయస్ కుటుంబానికి వీరవిధేయుడునని పేర్కొన్నారు. 1999 ఎన్నికల్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఒంగోలు టికెట్ ఇప్పించారని, నాకు రాజకీయ భిక్షపెట్టింది వైయస్సేనని పేర్కొన్నారు. 2004,2009లో కూడా టికెట్ ఇచ్చి గెలిపించారని, ఆ తరువాత మంత్రి పదవికూడా ఇవ్వడం జరిగిందన్నారు. వైయస్ మృతి అనంతరం జగన్ ఓదార్పుయాత్ర చేపడితే నేను కూడా మంత్రి పదవికి రాజీనామచేసి జగన్ బాటలో పయనించానన్నారు. అయితే కొంతమంది ఇప్పుడు తనపై బురద జల్లుతున్నారన్నారు. పార్టీ కోసం పాటుపడతానని పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులకు తాను వెన్నంటి ఉంటానన్నారు. ఒంగోలు డిఎస్పీ పోస్టింగ్ వ్యవహారంపై కొంతమంది విలేకరులు ప్రశ్నించగా ఆయనను మారుస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం మీద ఆయన విలేకరుల సమావేశంలో భావోద్వేగానికి లోనైయ్యారు. సమావేశంలో బాలినేని తనయుడు ప్రణీత్‌రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, వైకాపా నాయకులు గంటా రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవునికి హైదరాబాదు వాస్తవ్యులు బంగారు కవచం

**శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న సేవలు,పూజలకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోని



కాలభైరవ స్వామి ఆలయం వద్ద బంగారు ఉరువులను అందిస్తున్న భక్తులు

ఈశాన్యమూల వెలసిన కాలభైరవునికి హైదరాబాదు వాస్తవ్యులు బంగారు కవచాలను బహూకరించారు. లక్షల విలువ చేసే దీనిని వారు ఆలయంలోని కాలభైరవుని ఆలయం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు.

విరాళాల వెల్లువ: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా గత మార్చి 1న అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఆయన వచ్చిన అతిథులకు అందిస్తున్న ఆతిథ్యంతో మంచి స్పందన వస్తుంది. విరాళాల వెల్లువ కురుస్తుంది. ముఖ్యంగా పరివార దేవతలకు బంగారు ఆభరణాలు, ఉరువులు అందిస్తున్నారు. నిత్యాన్న పథకానికి లక్షల్లో విరాళాలు అందిస్తున్నారు. ఒక్క తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా శ్రీనివాసులు బాధ్యతలు తీసుకున్న తరువాత పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటకలే కాకుండా విదేశాల నుంచి కూడా విరాళాలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాదుకు చెందిన సీతారాంరెడ్డి కుటుంబసమేతంగా శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. తరువాత ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును కలసి తాము గత కొన్ని సంవత్సరాలుగా ఆలయానికి నిత్యభక్తులుగా వస్తున్నామన్నారు. తాము మొక్కుకున్న మేరకు 'కాలభైరవునికి' బంగారు కవచాలు తయారు చేసామని వాటిని అందించాలని కోరారు. ఛైర్మెన్ వెంటనే స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డికి సమాచారం అందించగా ఆయనహాజరయ్యారు. ఆయన సమక్షంలో సీతారాం రెడ్డి కుటుంబం బంగారు ఉరువులు అందించారు. పూజలు జరిపి కాలభైరవునికి అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతోపాటు బోర్డు సభ్యుడు బుల్లెట్‌జయశ్యామ్, దేవస్థానం సూపరింటెండెంట్ నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వేదపండితులు పాల్గొన్నారు.

# దేశ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్‌ను నిర్మూలించండి

## - బళ్లారి బహిరంగసభలో ప్రధాని నరేంద్రమోడీ

**బళ్లారి, మే05, ప్రభాతవార్త ;** స్వాతంత్ర్యానంతరం దేశ వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని, దేశంలో ధర్మపరిరక్షణకు పాటుపడే ఆధ్యాత్మిక, ధార్మిక సంస్థలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందని, కాంగ్రెస్‌ను నిర్మూలించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆరోపించారు. బళ్లారి నగరశివారులో జరిగిన బీజేపీ నవకర్ణాటక సంకల్ప సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అవినీతి, అక్రమాలు చేసి దేశ ప్రజల్ని కాంగ్రెస్ వంచనకు గురి చేసిందని, కర్ణాటకలోనూ కాంగ్రెస్ నకిలీ సర్వేలు జరిపింది, డబ్బు మదంతో నకిలీ సర్వేలు సృష్టించి ప్రజల్లో గంధరగోళం సృష్టిస్తున్నారని, కర్ణాటకను దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అన్ని అంశాలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీమ్‌ల పేరిట ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిందని, అవన్నీ ఉత్తుత్తి మూటలేనని, ఎన్నికల ప్రణాళికలో భజరంగదళ్‌ను నిషేధిస్తామని ప్రకటన చేశారని, దమ్ముంటే భజరంగదళ్‌ను నిషేధం చేసి చూడాలని బీజేపీ కార్యకర్తల హర్షధ్వానాల మధ్య సవాల్ విసిరారు. సుడాన్‌లో అంతర్గత యుద్ధం జరుగుతుండగా చిక్కుకున్న వేలాది మంది భారతదేశం ప్రజలను, ముఖ్యంగా కన్నడిగులను సురక్షితంగా సొంత ఊళ్లకు చేర్చామని, ఆపరేషన్ కావేరి పేరిట సుడాన్ నుంచి భయాందోళనతో కాలం గడుపుతున్న భారతీయుల్ని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చిన ఘనత తమదేనని చెప్పారు. ఎటువంటి కఠిన పరిస్థితులు ఎదురైనా విదేశాల్లో చిక్కుకున్న భారతీయులకు అండగా తాము ఉంటామని చెప్పారు. ఇదే సందర్భంలో వింగ్ కమాండర్ అభినందన్‌వర్ధమాన్ గురించి ప్రస్తావన తెచ్చిన ప్రధాని పాకిస్థాన్ నుంచి సురక్షితంగా అభినందన్‌ను తీసుకొచ్చామని చెప్పారు. వేలాది మంది విద్యార్థుల్ని ఉక్రెయిన్ నుంచి తీసుకొచ్చామని, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నడుమ చిక్కుకున్న విద్యార్థులతో పాటు వేలాది మంది భారతీయుల్ని క్షేమంగా తీసుకొచ్చామని వివరించారు. బళ్లారి ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానం, విశ్వాసం తాను ఎన్నటికీ మరిచిపోలేనని, కార్యకర్తల కేరింతల నడుమ తెలిపిన మోదీ బీజేపీ ఆదివాసీ, గిరిజన సముదాయాల ప్రజలను ముఖ్యవాహినిలోకి తీసుకొచ్చి వారికి ఉన్నతమైన పదవుల్లో కూర్చోబెడుతున్న ఘనత తమ బీజేపీదేనని చెప్పారు. అదే కాంగ్రెస్ వారు గిరిజనులకు, ఆదివాసీలను అవమానం చేస్తున్నదని, దేశప్రజలు ఇదంతా గమనిస్తున్నారని చెప్పారు. ఆదివాసీ తెగలకు చెందిన మహిళను రాష్ట్రపతిగా చేస్తే కాంగ్రెస్ వారు జీర్ణించుకోలేక ఏవేవో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో ఈసారి తిరిగి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తీరుతుందని, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచి తీరుతారని తెలిపిన ప్రధాని, మీరంతా నా సమావేశానికి రావడం సంతోషంగా ఉన్నది, అయితే మీరు నాకు ఓ పని చేసి పెట్టాలి.



పెడతారు కదా ప్రజలకు అభివాదం చేస్తూ ప్రసంగంలో తెలపగా, అందుకు హాజరైన జనం నుంచి మేము చేస్తామని చేతులెత్తి ప్రధాని మాటకు స్పందన తెలపగా, మీరు ఇళ్లకు వెళ్లి మీ చుట్టుపక్కల, మీ వీధుల్లో, మీ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ మిమ్మల్ని పేరుపేరున అడిగారని, మీకందరికీ నమస్కారాలు తెలిపారని, బీజేపీకి ఓటువేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేయాలని పిలుపునివ్వగా, అందుకు హాజరైన కార్యకర్తలు, బీజేపీ మద్దతుదారులు, అభిమానులు, తాము చేస్తామని ముక్తకంఠంతో సమాధానం ఇవ్వగా మోదీ నవ్వుతూ వారికి చేతులెత్తి నమస్కరించి అభివాదం చేసి ప్రసంగాన్ని ముగించారు. ఇదే సందర్భంలో వేదికపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన బళ్లారి, బళ్లారి రూరల్, సిరుగుప్ప, కంప్లీ, సండూరు నియోజకవర్గాల నుంచి వచ్చిన బీజేపీ అభ్యర్థుల్ని వేదికపై పలకరించి తప్పనిసరిగా ఎన్నికల్లో గెలిచి తనకు సందేశం పంపాలని చెప్పడం కనిపించింది. అభ్యర్థులు గాలి సోమశేఖర్‌రెడ్డి, ఎం.ఎస్. సోమలింగప్ప, సురేష్‌బాబు, శిల్పా రాఘవేంద్ర, బి.శ్రీరాములను ప్రధాని మోదీ కరచాలనం చేసి విజయసంకేతం చూపారు. బి.శ్రీరాములు తన ప్రసంగంలో మోదీ సాధించిన ఘనతను బీజేపీ హయాంలో జారీలోకి తెచ్చిన అనేక చారిత్రక అభివృద్ధి యోజనల గురించి వివరించారు.

# హైకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంప పెట్టు

## - మంత్రి రోజా విమర్శలు

**అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త** అమరావతి ప్రాంతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని హై కోర్టు ఇచ్చిన తీర్పుచంద్రబాబునాయుడుకు చెంప పెట్టు లాంటిదని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా పేర్కొన్నారు. అనంతపురం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్ రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రోజా, అంజాద్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సినీ నటుడు అలీ తదితరులు పాల్గొన్నారు. హోటల్ ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రి రోజా విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం పేదలకు, పెత్తందారులకు జరిగిన పోరాటంలో నేడు హైకోర్టు తీర్పు ద్వారా పేదలు గెలుపొందారన్నారు. అమరావతి ప్రజా రాజధాని అని చెప్పుకున్న చంద్రబాబునాయుడు పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు లేకుండా అది ప్రజారాజధాని ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు. నేడు హై కోర్టులో పేదలకు అమరావతి ప్రాంతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం కానీ, మొన్న అమరావతి ప్రాంతంలోజరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌లో సిట్ దర్యాప్తునకు సు ప్రీం కోర్టు అనుమతి ఇవ్వడం కానీ శుభ పరిణామం అన్నారు. నెట్‌కెంట్ చంద్రబాబునాయుడుకి ఈ రెండు తీర్పులు చెంప పెట్టు లాంటివని, ఈ తీర్పులతో చంద్రబాబునాయుడుకు బ్యాడ్‌టైం స్టార్ట్ అయిందని ఆమె పేర్కొన్నారు. పాపాలు పండే రోజులు దగ్గర్లో ఉన్నాయని జగనన్న చెప్పినట్లు దేవుడు ఉన్నాడని, తప్పు చేసిన చంద్రబాబుతోపాటు అమరావతి ప్రాంతంలో బినామీల పేరిట భూములు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరూ తొందరలోనే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ గతంలో ఎన్ని ఊర్లు ఉన్నాయో నేడు అన్ని జగనన్న కాలనీలను నిర్మిస్తున్నఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. పేదలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంత వరకైనా మ ఉందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అమరావతి ప్రాంతంలో జరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌లో చంద్రబాబునాయుడు, నారా లోకేష్ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ వియ్యంకులు, పరిటాల సునీత, పయ్యావుల కేశవ్, నారాయణ వంటి ఎందరో టీడీపీ నేతల బాగోతాలు బయటికి వస్తాయని మంత్రి రోజా పేర్కొన్నారు. నేడు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులకు మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని, అందులో భాగంగానే ఏ సీజన్‌లో పంట నష్టపోయిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆ సీజన్‌లోనే సాయం అందిస్తూ రైతు బాంధవుడిగా నిలుస్తున్నారన్నారు. రైతులకు తన పాలనలో ద్రోహం చేసిన చంద్రబాబుకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆమె సూచించారు. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తామని చంద్రబాబు, నారా లోకేష్ చెబుతున్నారని, మీరు వచ్చే దాకా అవసరం లేదని, నేడు అధికారంలో ఉన్న మేము ప్రజలకు అవసరమైన అన్ని చేస్తున్నామని స్పష్టం చేశారు.



అదే విధంగా చంద్రబాబు, నారా లోకేష్‌లు అధికారంలోకి వస్తే అంతు చూస్తామంటున్నారని, రౌడీ ఇజం చేస్తామంటే తోకలు కత్తిరిస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఫయాజ్‌తోపాటు రాష్ట్ర ఉర్దు అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# రైలు మార్గం పనులతో తెలుగు రాష్ట్రాల రైళ్ల నిర్వహణకు అంతరాయం

## - పలు రైళ్ల రద్దు - ఇంకొన్ని పాక్షిక రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మే 5 ప్రభాతవార్త** జోన్‌లలో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది.

రద్దైన రైళ్లు :

దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోని వాల్తేరు డివిజన్‌లోని దువ్వాడ రైల్వే స్టేషన్‌లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా కాచిగూడ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12862 విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 6, 8 తేదీల్లో రద్దు చేశారు. అలాగే ఆగ్నేయ మధ్య రైల్వే జోన్ పరిధిలోని రాయ్‌పూర్ రైల్వే స్టేషన్ యార్డులో జరుగుతున్న పునర్నిర్మాణం, సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 08న విశాఖపట్నం న ఉంచి దుర్గ్‌కు బయల్దేరాల్సిన 10530 ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 09న దుర్గ్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరాల్సిన నెంబర్ 18529 దుర్గ్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :

ఈ నెల 8న సికింద్రాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12771 రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 09న రాయ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12772 సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రాయ్‌పూర్ దుర్గ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 05, 10 తేదీల్లో రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరాల్సిన నెంబర్ 08527 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, ఈ నెల 09 విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 08528 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను మహాసముంద్-రాయ్‌పూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :

ఈ నెల 08న సికింద్రాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12771 రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 9న రాయ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12772 సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రాయ్‌పూర్ దుర్గ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 5, 10 తేదీల్లో రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరాల్సిన నెంబర్ 08527 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, ఈ నెల 09 విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 08528 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను మహాసముంద్-రాయ్‌పూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 08న కొచ్చిన్ నుంచి ఖోర్బా వెళ్లే నెంబర్ 22648 ఖోర్బా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, దర్భాంగ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17008 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు రాయ్‌పూర్‌లో హాల్టింగ్‌ను ఎత్తి వేశారు.

దారి మళ్లించిన రైళ్లు :

ఈ నెల 06, తేదీల్లో బిలాస్‌పూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 17481 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను, రాయ్‌పూర్, గొండియా, బల్హార్షా, వరంగల్, విజయవాడలో మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 09న బిలాస్‌పూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 17481 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను జర్సుగూడ, సంబల్పూర్, తిత్లాఘర్ రైల్వే స్టేషన్ల మీదుగా మళ్లించారు. ఈ నెల 08న అహ్మదాబాద్ నుంచి పూరికు బయల్దేరే నెంబర్ 12844 పూరి ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 08న ముంబై ఎల్‌టిటి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22848 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును సరోన, ఉర్కుర, బిలాస్‌పూర్ జర్సుగూడల మీదుగా మళ్లించారు.

ఈ నెల 09న, కొర్బా నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 18517 ఎక్స్‌ప్రెస్ రైలును జర్సుగూడ సంబల్పూర్ తిత్లాఘర్‌ల మీదుగా మళ్లించారు. ఈ నెల 09న, విశాఖపట్నం నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12807 సమత సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ, బల్హార్షా, నాగ్‌పూర్ మీదుగా మళ్లించారు.

అలాగే ఈ నెల 09న బయల్దేరాలి చేసిన నెంబర్ 17481 బిలాస్‌పూర్-తిరుపతి-కొర్బా-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జర్సుగూడ, సంబల్పూర్, తిత్లాఘర్‌ల మీదుగా మళ్లించారు.



# అద్దంకి ఆర్‌టిసి బస్టాండ్ అంటేనే బెంబేలు ఎత్తుతున్న జనం

## మురికి కుంటలను తలపిస్తున్న ఇన్‌గేటు, అవుట్‌గేటు

**అద్దంకి, మే 5, ప్రభాతవార్త** ఆర్‌టిసిలో ప్రయాణించండి సురక్షితంగా గమ్యం చేరండి అనే నినాదంతో అర్‌టిసి ప్రయాణికులను రాబట్టంలో కొంత మేరకు సఫలమైయిందని చెప్పాలి. అయితే అద్దంకి పట్టణంలో మాత్రం ఆర్‌టిసి బస్టాండ్‌లోకి కొద్దిపాటి వర్షం పడితేనే వెళ్లాలంటే ప్రయాణికులు బెంబేలు ఎత్తిపోతున్నారు. అవుట్ గేటు, ఇన్‌గేటు రెండు పెద్ద మురికి గుంటను తలపిస్తుంది. ఈ రెండు మార్గాల ద్వారా బస్టాండ్‌లోకి వెళ్లాలంటే ఆందోళన చెందుతున్నారు. ఈ నీటిలో గుండా వెళితే ఎక్కడ అంటు వ్యాధులు అంటుకోంటాయే అని అందోళన చెందుతున్నారు. ఈ బస్టాండ్‌లోకి నిత్యమూ ఇటు అద్దంకి డిపోతో పాటు నరసరావుపేట, వినుకొండ, పొదిలి, కనిగిరి తదితర డిపోలతోపాటు, రాత్రి ఉదయ సమయాలలో హైదరాబాద్ నుండి తిరుపతి వరకు వెళ్లె బస్సులు సుమారు 100 నుంచి 150 సర్వీసులు ఈ బస్టాండ్‌లోకి రావాల్సిందే. ఇంత ప్రాధాన్యత కలిగిన బస్టాండ్ ఇన్‌గేటు, అవుట్ గేటు మురికి కూపాన్ని తలిపిస్తుంటే సంబంధిత శాఖ అధికారులు తమకి ఏమి పట్టీనట్లు, వ్యవహరించే దోరణి పట్ల ప్రయాణికులు అవేదన చెందుతున్నారు.ప్రజల భద్రత ఎంత ముఖ్యమో వారి ఆరోగ్యం భద్రత విషయంలో కూడ అంతే శ్రద్ధ తీసుకోవాల్సిన అవశకత ఎంతైనా వుంది. ఈ బస్టాండ్‌లోకి నిత్యమూ వేలాది ప్రయాణికులు వచ్చి పోతుంటారు. ఈ విషయమై స్థానిక ఆర్‌టిసి డిఎం మోహనరావును ప్రభాతవార్త మురికి కుంటలపై వివరణ కోరగా త్వరలో ఈ కుంటలలోకి మట్టితోలిస్తామని వివరించారు.

# సత్యవేడులో గ్రావెల్ విషయంలో రగడ

## - వీధికెక్కిన వైఎస్సార్సీ నేతల తీరు

**సత్యవేడు, మే5 ప్రభాతవార్త:** సత్యవేడులో గత కొంతకాలంగా గ్రావెల్, మట్టి తరలింపు విషయాలపై వైకాపా శ్రేణుల్లో ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగుతోంది. ఇటీవల జగనన్న కాలనీలకు తెలుగుగంగ మట్టి తరలిస్తుండగా వాటిని పోలీస్ అధికారులు అడ్డుకుని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అప్పట్లోనే పట్టుబడ్డ వాహనాలను భారీ మొత్తంలో అపరాధం కూడా చెల్లించారని సమాచారం. దాంతో వైకాపాలోని ఒక వర్గం విరుచుకుపడి తమను దెబ్బతీశారు..అవకాశం వస్తుంది మేము చూపిస్తాం సత్తా అంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇదిలా ఉండగా మండలంలోని కన్నావరం, ఏయం పురం నుంచి టిప్పర్‌లారీల్లో మట్టి తరలిస్తుండగా వైకాపాలోని మరో వర్గం వాటిని అడ్డుకుని అనుమతులు ఒకచోట ఉంటే మరోచోట నుంచి రాత్రుల్లో మట్టిని ఎలా తరలిస్తారని భీష్మించి నిలదీయడం జరిగింది. దాంతో రెవిన్యూ అధికారులు పది టిప్పర్‌లారీలను సీజ్ చేశారు. చివరకు రెవిన్యూ అధికారులు కొంత అపరాధం వసూలు చేసుకుని వాహనాలను వదిలివేసినట్లు సమాచారం. చివరకు వైకాపాలోని వర్గపోరు నేతలు రాజీ దిశగా ఒకేతాటిపై వచ్చి మీ వ్యాపారం మీది..మా వ్యాపారం మాది అనే దిశగా రాజీ ఫార్ములకు వచ్చి సద్దుకున్నారని సమాచారం. ప్రజా సమస్యలు తీర్చాల్సిన అధికార పార్టీనేతలు ఇక్కడ మట్టి తరలింపే ధ్యేయంగా లక్షలాది రూపాయలు జోబుల్లో వేసుకుంటున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. వీరి అక్రమ వ్యాపారాలకు పల్లె సీమలు దుమ్ము దూళితో అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కులేదని, సర్వత్ర విమర్శలు ఉన్నాయి.



# ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి అండగా ఉంటాం

## - టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 5, (ప్రభాతవార్త):** మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆయన తనయుడు ఆదిరెడ్డి వాసులకు టిడిపి పార్టీ అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో అప్పారావు, వాసులను ములాఖాత్ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని కలిసి అన్ని విధాలా ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబానికి ప్రజలలో ఉన్న అభిమానాన్ని ఓర్వలేక అప్పారావు వాసులను అక్రమంగా అరెస్టులు చేయడం సీఎం జగన్ నియంతృత్వ పాలనకు నిలువుటద్దమన్నారు. త్వరలోనే ప్రజలు సీఎం జగన్ పాలనకు చరమగీతం పాడనున్నారని, ప్రజలలో తెలుగుదేశం పార్టీపై పెరుగుతున్న ఆదరాభిమానాలను చూసే సీఎం జగన్ ఆయన మంత్రులు తట్టుకోలేక దేశం పార్టీ నేతలపై అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి తెలపాలి

## -మాయావతికి మహాజన సోషలిస్ట్ పార్టీ డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 5 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై తన స్పష్టమైన వైఖరి తెలపాలని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పి), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) నాయకులు గోపి మాదిగ, తురక అమర్నాథ్‌లు బహుజన సమాజ్ వాదీ పార్టీ(బిఎస్పీ) అధినేత్రి మాయావతిని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తాము ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నాడు కాన్షీరామ్ బిఎస్పీ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాంటి ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మాయావతి సామాజిక న్యాయ సూత్రానికి అనుగుణంగా ఉన్న ఎస్సీ వర్గీకరణపై ఆమె వైఖరేంటో స్పష్టం చేయాలన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు కేంద్రానికి లేఖలు ఇస్తుంటే..మాచావతి మౌనంగా ఉండటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. 6వ తేదీ శనివారం మాయావతి హైదరాబాద్ రానున్నారని, ఆమె తన వైఖరి చెప్పని పక్షంలో అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం శనివారం స్థానిక జగ్జీవన్‌రామ్ పార్కులో ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహిస్తామన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎంఎస్‌పి,ఎంఆర్‌పిఎస్ నాయకులు గోపి మాదిగ,తురక



# నిండుపున్నమిన గరుడునిపై మలయప్ప

తిరుమల, మే 5 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరుడు తనకిష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళరూపంలో చల్లటి వాతావరణంలో...శుక్రవారం రాత్రి భక్తులను కటాక్షించాడు. నిండుపున్నమిరోజు శ్రీమలయప్ప స్వామి రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

# టిడిపి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుంది: చంద్రబాబు నాయుడు



**రాజమహేంద్రవరం బ్యూరో, మే 5, (ప్రభాతవార్త):** దేశానికి వెన్నుముక రైతులు అని... రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు అకాల వర్షాలతో పాడైనప్పుడు వాటిని కొనుగోలు చేయడమే కాకుండా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి స్సన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అటువంటిది సీఎం జగన్ ప్రభుత్వం ఆయన మంత్రివర్గం ఏసీ గదులకే పరిమితమై కష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించేందుకు వచ్చిన వారిపై ఆంక్షలు విధిస్తూ అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రపురం తదితర ప్రాంతాలలో అకాల వర్షాలతో ముంపుకు గురైన వరి పంటలను ఆయన పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. పలువురు రైతులు కన్నీటి పర్యంతమవుతూ వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికందే సమయంలో వర్షాలకు ముంపుకు గురై వారి పంట మొలకలు వచ్చాయని,

వాటిని కొనే నాధుడే కరువయ్యాడని ఆవేదనతో పలికారు. దీంతో స్పందించిన చంద్రబాబు రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వంపై పోరాడుతామని ఆయన హామీ ఇచ్చారు. రైతు సంక్షేమమే టిడిపి పార్టీ ధ్యేయమని రైతుల శ్రేయస్సును కోరుకునేది ఒక తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణ చవితిన లక్ష్మీ గణపతి హోమం

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాతవార్త :** బెజవాడలోని పవిత్ర శ్రీ కృష్ణమ్మ నదీతీరంలో వెలసిన దుర్గమ్మ ఆలయంలో యికపై ప్రతి మాసము పౌర్ణమి తరువాత వచ్చే సంకష్టహర చతుర్ధిన నిర్వహించే ఏర్పాటుతో ఈ నెల 8వ



గిరి ప్రదక్షిణలో ఆలయ ఈవో, చైర్మన్, పాలక మండలి, వైదిక కమిటీ, అర్చకులు, ఆలయ సిబ్బంది

తేదీన ఉదయం 8 నుండి 10 గంటల వరకు చిన్న రాజగోపురం ఎదుట ఏకశిల లక్ష్మీ గణపతి విగ్రహము ఎదుట శ్రీ సంకట హర లక్ష్మీ గణపతి హోమం నిర్వహించుటకు ఆలయ వైదిక కమిటీ నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో దంపతులకు రూ.1,000/- ఉభయ రుసుముగా నిర్ణయించడమైనది. ఈ విశేష సేవలో పాల్గొని తమ సంకటములు పరిహరించుకొనుటకు ఈ సేవలో పాల్గొన్న భక్తులకు 1-శేషవస్త్రము, 1-రవిక, 1-పెద్దలడ్డు, ఉండ్రాళ్లు-5 స్వామి వారి ప్రసాదముగా అందచేయబడుతుందని ఆలయ ఈవో తెలిపారు. అలాగే శుక్రవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ మాతపితలైన దుర్గామల్లేశ్వరులు వెలసిన ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్, కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బచ్చు మాధవీకృష్ణ, చింకా శ్రీనివాసరావు, చింతా సింహాచలం, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక సిబ్బంది, అర్చకులు, లయ ఇంజనీరింగ్ అధికారులు మరియు ఆలయ సిబ్బంది కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ఉదయం అధిక భక్తులతో ఊరేగింపుగా బయల్దేరి కుమ్మరిపాలెం, నాలుగుస్తంబల సెంటర్, కబేళాసెంటర్, మిల్క్‌ఫ్యాక్టరీ, చిట్టినగర్, శ్రీనివాసమహల్, బ్రాహ్మణవీధిల మీదుగా శ్రీ అమ్మవారి ఆలయానికి గిరి ప్రదక్షణ చేయుటకు ఏర్పాట్లు చేసినట్లు ఇఓ దర్బముళ్ల భ్రమరాంబ తెలిపారు. - విచారణ పూర్తయ్యే వరకు వాసా నగేష్ విధుల నుండి సస్పెన్షన్ : ద్వారకా తిరుమల, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి ఇంద్రకీలాద్రికి సాధారణ బదిలీపై వచ్చిన పర్యవేక్షకులు వాసా నగేష్ ఆదాయం మించి ఆస్తులు కలిగివున్న కారణంగా ఏసిబి అధికారులు ఆయనను అరెస్ట్ చేసి, దేవస్థానమునకు రేడియో మెసేజ్ ద్వారా తెలిపిన ప్రకారం వాసా నగేష్‌ను శుక్రవారం నుండి విధుల నుండి విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# దక్షిణ మధ్య రైల్వేలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణ : జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, మే 05, ప్రభాతవార్త** ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్లను సకాలంలో గమ్యస్థానాలకు చేర్చడంతోపాటు సమయపాలనను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1,017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణను పూర్తి చేసినట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. విద్యుత్ భద్రతా, విద్యుత్ శక్తి అంశాలకు



సంబంధించి ప్రస్తుతం రైల్వేలో జరుగుతున్న విద్యుత్ భద్రత వారోత్సవాల నేపథ్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని కేంద్ర రైల్వే విద్యుదీకరణ సంస్థ (కోర్), తమ జోన్ బృందాలు కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా జాతీయ స్థాయిలోనే అత్యధిక రూట్ కిలోమీటర్లను విద్యుదీకరించిన జోన్‌గా దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయిలో నిలవడం అభినందనీయమన్నారు.

రికార్డు స్థాయిలో విద్యుదీకరణను పూర్తి చేసిన దక్షిణ మధ్య రైల్వే :

దక్షిణ మధ్య రైల్వే 2022-23లో తన నెట్‌వర్క్‌ని విద్యుదీకరణ చేయడంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. జోన్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 1017 రూట్ క ఇలోమీటర్ల రైల్వే విద్యుదీకరణ పనులను పూర్తి చేసింది. ఇది జోన్ చరిత్రలో అత్యుత్తమమైన రికార్డు. 2022-23లో భారతీయ రైల్వేలో ఏ జోన్‌లో పోల్చిన విద్యుదీకరణలో అత్యధిక రూట్ కిలోమీటర్ల సాధించిన ఘనత కూడా ఇదే. భారతీయ రైల్వే తన నెట్ వర్క్‌ను విద్యుదీకరించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. మొత్తం 1017 రూట్ కిలోమీటర్ల విద్యుదీకరణలో, 286.4 రూట్ కిలోమీటర్లు తెలంగాణ పరిధిలోకి వస్తాయి. 133.7 రూట్ కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్‌లో, 546 రూట్ కిలోమీటర్లు మహారాష్ట్ర పరిధిలోకి వస్తాయి, 50.8రూట్ కిలోమీటర్లు కర్ణాటక పరిధి దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించినవి. 2022-23లో జోన్‌లో పూర్తి చేసిన విద్యుదీకరణకు సంబంధించిన రాష్ట్రాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే యొక్క తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన 286.4 రూట్ కిలోమీటర్లు భవనపాలెం-సత్తుపల్లి విభాగాలు ఉన్నాయి. మనోహరాబాద్-నిజామాబాద్, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్-అలంపూర్ రోడ్డు, కోసాయి-అంబారి, జాన్కంపేట్-బాసర. దక్షిణ మధ్య రైల్వే ఆంధ్రప్రదేశ్ ్రపంతానికి సంబంధించిన 133.7 రూట్ కిలోమీటర్లు ధర్మవరం-కదిరి వంటి విభాగాలు ఉన్నాయి. అరావళి-నిడదవోలు, న్యూ పిడుగురాళ్ల-శావల్యపురం, అలంపూర్-కర్నూలు సిటీ, గుత్తి బైపాస్ కెబిన్, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మహారాష్ట్ర ప్రాంతానికి సంబంధించిన 546 రూట్ కిలోమీటర్లు వాషిం పూర్ణ వంటి విభాగాలు ఉన్నాయి.

కమల్‌గనర్-పర్లి, అంబారీ-ముద్ఖేడ్, రోటేగావ్-దినేగావ్, పర్లి పర్భాని, ఖానాపూర్-కమల్‌నగర్ మధ్య దక్షిణమధ్య రైల్వే పరిధిలోని కార్ణాటక ప్రాంతానికి సంబంధించిన 50.8 రూట్ కిలోమీటర్లు. రైలు మార్గాల విద్యుదీకరణ ట్రాక్షన్ శక్తిలో మార్పును నివారించడం ద్వారా ప్రయాణికుల, సరకు రవాణా రైళ్ల రెండింటిలో నిర్బంధాన్ని తగ్గించడం ద్వారా అంతరాయం లేని రైళ్ల నిర్వహణను అందించడంలో సహాయపడుతుంది. ఇది రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపర్చడంలో సహ్యాయపడుతుంది.

సెక్షనల్ సామర్థ్యం పెంపుదల కారణంగా ఈ విభాగాలలో మరిన్ని రైళ్లను ప్రవేశ పెట్టవచ్చు. ఇది జీరో కార్బన్ ఉద్గారాలతో రైళ్లకు శక్తినిచ్చే పర్యావరణ అనుకూల మార్గాలను అందిస్తుంది. అదే సమయంలో ఇంధన ఖర్చులను కూడా ఆదాయ చేస్తుంది.

# ఆర్మీ జవాన్ అనిల్ కుటుంబానికి సర్కారు అండదండలు



**తెలంగాణ మంత్రి కెటిఆర్ సంతాపం.. నేడు అంత్యక్రియలకు ఏర్పాట్లు**

**సిరిసిల్ల బ్యూరో, మే 5, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో హెలికాప్టర్ ప్రమాదంలో ఆర్మీ జవాన్ పబ్బాల అనిల్ మృతి చెందడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. అనిల్ చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపించడం అందరిని కలచివేస్తోంది. హెలికాప్టర్ ప్రమాదంలో జవాన్ అనిల్ మృతి చెందడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సంతాపం వ్యక్తం చేశారు. జవాన్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనిల్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు అనిల్ మరణంపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కూడ అనిల్ చనిపోవడం పట్ల సంతాపం తెలిపారు. భారత సైన్యానికి చెందిన ధ్రువ్ హెలికాప్టర్ గురువారం ఉదయం ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్మూ కాశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో దించేందుకు ప్రయత్నిస్తుండగా కుప్పకూలిపోయింది. మరువా నదీ తీరాన క్షతగాత్రులను హెలికాప్టర్ శకలాలను స్థానికులు గుర్తించారు. ఆర్మీ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాల వారు కూడ వారికి సహకరించారు. ఈ ప్రమాదంలో సాంకేతిక నిపుణుడు పబ్బాల అనిల్ (29) మృతి చెందగా మరో ఇద్దరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన అనిల్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలానికి చెందినవాడు. సిఎఫ్ఎస్ ఏవిఎన్ టెక్నిషియన్ అనిల్ మృతితో జిల్లాలోని మల్కాపూర్ గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పబ్బాల మల్లయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు అనిల్ డిగ్రీ పూర్తి చేసి గత పదకొండు సంవత్సరాలుగా ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నాడు. అనిల్‌కు బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన సౌజన్యతో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఆ దంపతులకు ఇద్దరు కుమారులు ఆయాన్, అరవ్‌లున్నారు. కాగా నెల రోజుల క్రితం జవాన్ అనిల్ స్వగ్రామానికి వచ్చాడు. చిన్న కుమారుడి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని అలాగే అత్తగారి గ్రామం కోరెంలో జరిగిన ఒక ఉత్సవంలో పాల్గొన్నారు. పది రోజుల క్రితం తిరిగి విధులకు వెళ్లారు. ఇంతలోనే అనిల్ చనిపోయాడన్న వార్త తెలిసి అతడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అనిల్ మృదేహం శనివారం ఉదయం స్వగ్రామానికి తీసుకురానున్నారు. ఈ మేరకు ఆర్మీ అధికారులు వచ్చి గ్రామంలో అంత్యక్రియల ఏర్పాట్లను పరిశీలించారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతిమయాత్ర రూట్ మ్యాప్ ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆర్మీ అధికారి విక్రమ్ సింగ్ ఆద్వర్యంలోని బృందం మల్కాపూర్ గ్రామానికి వచ్చింది. అనిల్ కుటుంబ సభ్యులతో అంతిమ యాత్రపై చర్చించింది.



## స్వర్ణరథం పై శ్రీ పద్మావతి అమ్మవారి సాక్షాత్కారం

**తిరుచానూరు, మే 5 ప్రభాతవార్త** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం సుప్రభాతంతో అమ్మవారిని మెల్కొల్పి సహస్రనామార్చన నిర్వహించారు. ఆలయంలో ఉదయం వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తిని అర్చకులు సర్వాంగ సుందరంగా అలంకరించి స్వర్ణరథం పై ఆశీనురాలిని చేసారు. భక్తులు తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం వేడుకగా శ్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి ఆలయ మాడా వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమాలలో టిడిపి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో ప్రభాకర్ రెడ్డి, సూపరింటెండెంట్స్ శేషగిరి, మధు, ఇన్స్పెక్టర్స్ సుభాస్కర్, ప్రసాద్, అశోక్, ఏవిఎస్‌వో శైలేంద్ర బాబు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## డా.దేవులపల్లి పద్మజకు గణపతిరాజు స్మారక పురస్కారం



కళా ప్రపూర్ణ గణపతిరాజు అచ్యుత రామరాజు స్మారక పురస్కారం అందుకుంటున్న డాక్టర్ పద్మజ

**విశాఖపట్నం,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** సాహితీవేత్త డాక్టర్ దేవులపల్లి పద్మజకు ప్రతిష్టాత్మక కళా ప్రపూర్ణ గణపతిరాజు అచ్యుత రామరాజు స్మారక సమాఖ్య (విశాఖ) స్మారకప్రతిభా పురస్కారం లభించింది, అచ్యుత రామరాజు శతజయంతి ఉత్సవాలు ద్వారకా నగర్‌లో సెంట్రల్ లైబ్రరీలో ఆయన కుమార్తె లలిత వాశిష్ట, పెన్మెత్స జగన్నాధరాజు దంపతులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేషమైన సేవలను అందిస్తున్న ముగ్గురు ప్రముఖులకు అచ్చుత రామరాజు స్మారక ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేసారు. వారిలో విద్యా, విజ్ఞాన, భాషా, ఆధ్యాత్మిక రచనలతో అలరిస్తున్న డాక్టర్ దేవులపల్లి పద్మజ ఉన్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్ఎస్ రాజు విచ్చేసారు. ఆచార్య దామెర సూర్యారావు సమీక్షులుగా. గౌరవ అతిధిగా దండు శ్రీనివాసవర్మ, మేడా మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు. పలువురు వర్థిష్ట సాహితీవేత్తలు, అభిమానులు ఈ కార్యక్రమాని హాజరయ్యారు.



## అమరరాజాలో లెడ్‌కాన్ ఎడిషన్

**రేణిగుంట, మే 5 ప్రభాతవార్త:** వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇన్సులార్ సహకారంతో రేణిగుంట అమరరాజా బ్యాటరీస్ లిమిటెడ్ ప్రాంగణంలో లెడ్‌కాన్ 9వ ఎడిషన్ శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 5,6 తేదీల్లో ఇవి జరుగుతాయి. పలువురు ప్రముఖులు ఎడిషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరరాజా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హార్షవర్ధన్ గౌరనేని మాట్లాడుతూ మొదటి నుంచి అమరరాజా ఆరోగ్యం, భద్రత పర్యావరణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విస్తృత శ్రేణి పరిశ్రమల్లో విస్తరిస్తున్న ఉత్పత్తులతో ఒక ప్రపంచ సమ్మేళనంగా వృద్ధి చెందినట్టు తెలిపారు. తిరుపతిలోని అమరరాజా ప్రాంగణంలో లెడ్‌కాన్ 2023 జాతీయ సమావేశ్యాన్ని మొదటి సారి నిర్వహించడం గర్వకారణంగా అన్నారు. సీసం యొక్క ప్రాసెసింగ్‌లో అత్యుత్తమ పరిశుభ్రత పద్ధతులు, అత్యుత్తమ శ్రేణి కాలుష్య నియంత్రణ సాధనాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చే చర్యలు అతి పెద్ద ప్రాధాన్యంగా ఉన్నాయని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి నరసింహులు నాయుడు చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, డాక్టర్ చంద్రబాబు నలగట్ల కార్య నిర్వాహక కార్యదర్శి హెడ్ ఆక్యుపేషనల్ హెల్త్, డాక్టర్(ఎంఏజే) బిశ్వదీప్ పాల్, అధ్యక్షులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఆక్యుపేషనల్ హెల్త్ సీనియర్ డైరెక్టర్ హెచ్ఆర్ మెడికల్, ప్రోక్టర్ గాంబుల్, లెడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ తుప్పిల్ వెంకటేష్, నేషనల్ చైర్మన్, ఇండియన్ సొసైటీ ఫర్ లెడ్ అవేర్‌నెస్ రీసెర్చ్ డైరెక్టర్ సీఈవో ప్రొఫెసర్ డాక్టర్ అబ్బాస్ అలీ మహదీ, పాట్రాన్, ఇండియా సొసైటీ ఫర్ లెడ్ ఆవేర్‌నెస్ రీసెర్చ్ క్వాలిటీ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ గిరిధర్ జ్ఞాని, డైరెక్టర్ జనరల్ అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ (ఇండియా) హాజరయ్యారు.

## ఎఎన్‌యు దూరవిద్య పిజి కోర్సుల ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే5, ప్రభాతవార్త:** వర్సిటీ దూరవిద్యా కేంద్రం నిర్వహించిన పీజీ కోర్సుల పరీక్షల ఫలితాలను శుక్రవారం వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ విడుదల చేశారు. ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్‌వర్క్, జర్నలిజం, హెచ్ఆర్ఎం, ఎంఎస్సీలో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, ఐటి, కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, మాథమాటిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్ అండ్ న్యూట్రీషనల్ సైన్స్, ఎంకాం, ఎంబిఏ, బిఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, ఎల్ఎల్ఎం కోర్సుల ఫలితాలు ఉన్నాయి. ఫలితాలకు సంబందించి రీవాల్యుయేషన్‌కు ఈనెల 17లోగా ఫీజులు చెల్లించి 19వ తేదీలోగా కోఆర్డినేటర్ కార్యాలయానికి అందేలా పంపాలని డిప్యూటీ రిజిస్ట్రార్ ఎన్.యోబు తెలిపారు. ఫలితాల విడుదల సందర్భంలో దూరవిద్య డైరెక్టర్ డా॥బట్టు నాగరాజు, కోఆర్డినేటర్ డా॥ కె.సోమశేఖర్, డిప్యూటీ రిజిస్ట్రార్ జైనులుద్దీన్, వలి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో మళ్లీ బిజెపి విజయ ఢంకా

### పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** కర్నాటకలో మరోసారి బిజెపి విజయడంకా మోగడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ స్పష్టం చేశారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా, శుక్రవారం రాయచూరు రూరల్ నియోజకవర్గం యాపల్ దిన్నే మండలంలో బిజెపి అభ్యర్థి నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ, మైసూర్ పార్లమెంటు సభ్యుడు ప్రతాపసింహతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నాటకలో మరోసారి బిజెపి విజయం సాధిస్తుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా మండలాలు, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కేవలం బిజెపితో సాధ్యం అన్నారు.

## మానసిక ఆరోగ్యంపై సైకాలజిస్టులు అవగాహన కల్పించాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 5, ప్రభాతవార్త:** మానసిక సమస్యల నివారణలో సైకాలజిస్టుల పాత్ర కీలకమైనదని మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు మరింతగా అవగాహన కల్పించడం అవసరమని తెలంగాణ సైకాలజిస్ట్స అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. సమాజంలో మనస్తత్వ శాస్త్ర, కౌన్సిలింగ్ ప్రాధాన్యతను తెలియజేయడంలో సైకాలజిస్టులు సఫలీకృతం అయినందుకు ఆయన అసోసియేషన్ సభ్యులను అభినందించారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ తమ సంఘం ఆరు వసంతాలు పూర్తి చేసుకుని 7 ఏడాదిలోకి అడుగుపెడుతున్నందుకు సంఘ సభ్యులు గర్వపడాల్సిన విషయమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు సైకాలజి రంగ ప్రాధాన్యతను గుర్తించి వివిధ రంగాలలో సైకాలజిస్టులను నియమించడం సంఘం సాధించిన ఘనతని చెప్పారు. ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని గమనించాలని, వ్యక్తి శారీరకంగా ఆనందంగా ఉండాలంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నో వత్తిడీలకు గురవుతూ రకరకాల వ్యాధుల బారినపడుతున్నారని



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత సైకాలజిస్టులదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డార్టర్ షర్మిలా, శ్రీవూజ, క్రిష్ణసాహితి, డాక్టర్ శివరాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అంగవైకల్యానికే ఉద్యోగాల్లో రిజర్వేషన్లు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** శాశ్వత అంగ వైకల్యం ఉంటేనే ఉద్యోగాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు వికలత్వ నిర్ధారణ విషయంలో కచ్చితమైన నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ రూపొందించిన మార్గదర్శకాలతో కూడిన ప్రతిపాదనలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా జీవో నెంబరు 41ను జారీ చేసింది. ఇప్పటి వరకూ తాత్కాలిక వైకల్య ధృవపత్రం ఉంటే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలోనూ, అలాగే పదోన్నతుల్లో రిజర్వేషన్లను అమలు చేసేది. అయితే ఇప్పుడు తాత్కాలిక వైకల్యం కాకుండా శాశ్వత అంగవైకల్యం ఉన్నట్లయితేనే రిజర్వేషన్లను వర్తింప చేయనున్నట్లు తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు వికలాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వ ఉద్యోగ నియామక సంస్థలకు పంపించింది.

## 9న ఇంటర్మీడియట్ ఫలితాలు!

### ముగిసిన మూల్యాంకన అనంతర ప్రక్రియ

### రెండు విడతలుగా తనిఖీ చేశాకే విడుదల చేయనున్న ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో మార్చి 15 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 9న విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే మూల్యాంకనాన్ని పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. అనంతరం నిర్వహించాల్సిన కోడింగ్, డీకోడింగ్ పనులను సైతం పూర్తి చేసింది. వార్షిక ఫలితాలను విడుదల చేయడానికి ఇప్పటికే రెండు విడతలుగా డీకోడింగ్ చేసిన ఫలితాలను క్రాస్ చేసుకున్నట్టు సమాచారం. అయితే ఫలితాల వెల్లడికి సంబంధించి ప్రభుత్వ అనుమతి కోసం ఇంటర్ బోర్డు అధికారులు ఎదురుచూస్తున్నట్టు సమాచారం. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమయం మేరకు ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి అనుమతిస్తే ఈ నెల 9న ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే మంత్రి 9వ తేది కంటే ముందుగానే అంటే 8వ తేదిన సమయం ఉంటే అదే రోజైన ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 23 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరిగాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. పరీక్షలకు 9,47,699 మంది పరీక్ష ఫీజును చెల్లించారు. ఫీజు చెల్లించిన వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ సంస్కృతం జవాబు పత్రాలకు సంబంధించిన మూల్యాంకనాన్ని మార్చి 24 నుంచే ప్రారంభించి.. సబ్జెక్టులు.. మిగిలిన లాంగ్వేజెస్‌కు సంబంధించి మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని నిర్వహిచారు.

## 765డి జాతీయ రహదారిపై ప్రమాదం

**కౌడిపల్లి, మే 5, ప్రభాతవార్త:** 765 డి జాతీయ రహదారిపై బస్సు-ఆటో ఢీ కొన్న రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందిగా, మరో నల్గురికి తీవ్ర గాయాలై ఒక్కరి పరిస్థితి విషమంగా మారిన విషాదకర సంఘటన మండల పరిధిలోని మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు చోటు చేసుకుందని తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి తెలిపారు. తూప్రాన్ డిఎస్పీ యాతగిరి రెడ్డి కథనం ప్రకారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం సాయిబాబా నగర్‌కు చెందిన శేర్ నాగరాజు తన కుటుంబ సభ్యులతో ఏడుపాయల వనదుర్గ దేవి దర్శనం చేసుకోని తిరిగి టాటా ఎసీ 15టిల 8609ు ఇంటికి తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలో మహమ్మద్ నగర్ గ్రామ గెట్ సమీపానికి రాగానే లారీని ఆటో ఓవర్ టెక్ చేస్తున్న క్రమంలో మెదక్ వైపు వెళ్లుతున్న బస్సు ఎదురుగా వచ్చి ఆర్‌టిసి బుస్స టిఎస్ 08 యూహెచ్ 3336 నంబర్ గల వాహనం ఢీ కొన్నంది. ఈ ఘోరరోడ్డు ప్రమాదంలో ఒక్కరికి ఒక్కరు తోడునీడగా ఉంటామని పెద్ద సమక్షంలో ప్రమాణాలు చేసుకొని సు:ఖ జీవనం పొందాల్సిన భార్యభర్తలు సప్పిడి నాగ లింగ రాజు (36), అతని భార్య సప్పిడి రమ(33) ఇద్దరు ఘటన స్థలంలోనే మృతి చెందడం పలువురి హృదాయాలను కలిచి వేసింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మి, అమృత, వైశాలి, అవంతిక నల్గురికి తీవ్ర గాయాలైనట్లు డిఎస్పీ తెలిపారు. మహమ్మద్‌నగర్ గేట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే తూప్రాన్ డిఎస్పీతోపాటు నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, కౌడిపల్లి ఎస్సై శివ ప్రసాద్ రెడ్డిలు సంఘటన స్థలంకు చెరుకోని ప్రమాదానికి గల కారాణాలను వెలికి తీసుకున్నారు. కాగా బస్సు డ్రైవర్ చెల్మెటి శేఖులును ఆదుపులోకి తీసుకున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగడానికి ప్రదాన కారణం ఆటో డ్రైవర్ ముందుగా వెళ్లుతున్న లారీని ఓవర్ టెక్ చేయబోతుండగా ఎదురుగా వస్తున్న బస్సును గమనించలేక ఢీ కొట్టాడని ఆయన తెలిపారు. బస్సు డ్రైవర్ ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరగకుండా ఉండెందుకు గట్టి ప్రయత్నం చేసిన, మహమ్మద్ నగర్ గెట్ నుండి మెదక్ వెళ్లే రోడ్డు చాలా లోంపుగా (దిగుడు)గా ఉన్న డ్రైవర్ చాలా ప్రయత్నం చేసిన ఫలితం రాలేదని రోడ్డుపై పడ్డ బస్సు టైర్ల గీతలు బలంగాపడినట్లు డిఎస్పీ గమనించారు.



శుక్రవారం మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ జయంతి సందర్భంగా ఒడిశాలో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ముంచిన అకాల వర్షం

≫మిర్చి సాగు రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. అకాల వర్షాలు ప్రధానంగా మిర్చి రైతులకు శరాఘాతంగా సంభవించాయి. నిండైన సాగుతో మిర్చిఅధికంగా పండినప్పటికీ చేతికొచ్చే సయయంలో విస్తారంగా వర్షాలు కురవటంతో సంబంధిత రైతులు ఒకింత నష్టపోయారు.బాగా ఎదిగిన మిర్చి తాలుకాయగా మారటంతో మార్కెట్ రేటు తీవ్రంగా క్షీణించింది..పంట కొనేందుకు వ్యాపారులు ఒకింత ముందుకురాని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా మిర్చిరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, ఆరగాలం కష్టించి పండించిన మిర్చి అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. మిర్చికు సంబంధించి రాష్ట్రంలో పేరొన్నికగల గుంటూరు జిల్లాలో మిర్చి రైతులు ఇపుడు అల్లాడిపోతున్నారు.. మిర్చి కోత పూర్తయి పంటను ఆరబెట్టుకుంటున్న తరుణంలో అకాల వర్షంతో పరిస్థితి తలకిందులైంది. దీంతో జోరు వాన నుంచి చేతికొచ్చిన మిర్చిని సంరక్షించుకునే పనిలో రైతులు నిద్రాహారాలుకు దూరమై పంటను రక్షించుకునేందుకు ఒకింత శ్రమిస్తున్నారు.. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రధానంగా మిర్చిసాగు చేసే రైతులు అన్నింటా నష్టపోయారు.. ఒకవైపు కోసిన పంట వర్షాలకు దెబ్బతినటం, మరోవైపు కోత పూర్తిచేసుకుని కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షం పాలు కావటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.పండినపంట కోత పూర్తయ్యాక ఆరబెట్టిన మిర్చికి పట్టాలు కప్పినప్పటికీ చాలా మిర్చి బస్తాలు పూర్తిగా వర్షం కారణంగా తడిసిపోయాయి.. మరో వైపు కొన్ని ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి వర్షం పాలైంది.. దీంతో మిర్చిలో తేమశాతం ఎక్కువగా ఉండటంతో ఇపుడుఆరబెడుతున్నారు.. ఇదిలా ఉండగా గత అయిదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పండిన మిర్చి ఆరబెట్టే దశలో ఉండికూడ బూజుపట్టింది.. పలు ప్రాంతాల్లో ఆరబెట్టిన మిర్చి కుళ్లిపోయింది.. అధికశాతం ఈఏడాది మిర్చి పంట తాలుకాయలుగా మారిపోయాయి.. కనీసం ఎకారానికి 5 నుంచి 6 క్వింటాళ్ల దాకా తారు కాయలుగా మారిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమిస్తే తమకు దక్కేది తారు కాయలేనా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా మార్కెట్ పరంగా చూస్తే తడిసిన మిర్చికు ధర తగ్గిపోయే ప్రమాదంఉంది.. గతంలో క్వింటా మార్చి రూ.20 వేలు ఉండగా, ఇపుడు పండిన పంట తడిసిపోవటంలో రూ.15 వేలకు దిగజారిపోయింది.. కాగా తాలుకాయలకు సంబంధించి గతంలో రూ.10 వేలు ఉండగా, ఇపుడు సగానికి సగం రూ.5వేలు మాత్రమే ఉంది.. దీనికి ప్రధాన కారణం అకాల వర్షంతో మిర్చి కాయలకు మచ్చ పడటమే అని అంటున్నారు. దీంతో ధర సగానికి పడిపోయిందని రైతులు లబోదిబోమంటున్నారు. అంతేకాదు ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ముఖ్యంగా మిర్చి సాగుచేసిన కౌలు రైతులు ఒకింత తీవ్రంగా నష్టపోయారు. ఎకరానికి రూ.20 వేల చొప్పున కౌలుకు తీసుకున్న రైతులు తీవ్ర వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నారని తెలుస్తోంది. ఇపుడున్న పరిస్థితుల్లో చేతికొచ్చిన పంటను కాపాడుకోవటం కౌలు రైతులకు శక్తికి మించిన భారంగా మారింది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మిర్చి పంట సాగు చేసిన రైతులు, కౌలురైతుల ఆశలను ఈఏడాది మే నెలలో కురుస్తున్న వర్షాలు అడియాశలు చేసింది..దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రధాన వాణిజ్య పంట అయిన మిర్చిని సాగు చేసిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వమే తమ పంటను కొనుగోలుచేసి తమను ఆదుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# 100% పట్టభద్రులు కావాలి

≫ వధూవరుల వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్ధికసాయం అందుతుందన్నారు. వేరిఫికేషన్ పూర్తయిన తరువాత ప్రతి మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు.17,709 మంది లబ్దిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ.68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందన్నారు. తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్ళికి ఇస్తామని, కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్ళికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు, ఎస్‌టీ వధువు పెళ్ళికి రూ.లక్ష, కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు, బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు, బీసీ వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు, మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష, విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవననిర్మాణ కార్మికవర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యావంతులైన కుటుంబాలు పూర్తిస్థాయిలో వృద్ధి చెందాలన్న లక్ష్యంతో ఈ రెండు పథకాలు అందించడానికి 10వ తరగతి విద్యార్హతను తప్పని సరి చేసామన్నారు. చిన్నారులు పదో తరగతికి వచ్చే సరికి వారికి 15ఏళ్ళు వస్తాయన్నారు. మన ప్రభుత్వం 1వ తరగతి నుంచిఅమ్మఒడికింద అందిస్తున్న రూ.15000వేల సాయాన్ని ఇంటర్ వరకు వర్తింప చేసిందన్నారు. కల్యాణ మస్తు, షాదీతోఫాలలో వధువు 18ఏళ్ళు, వరునికి 21 ఏళ్ళ వయోపరిమితి ఉండటం, మన ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన ద్వారా ఏటా రూ.20వేలు వరకు ఆర్ధికసాయం అందిస్తుండటంతో పాటు ప్రోత్సహకాలు కూడా ఉండటంతో వారు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తారన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా"లకు సంబంధించిన సలహాలు. సూచనలను, ఫిర్యాదుల 1902టోల్ ఫ్రీ నెంబర్‌కు చేయవచ్చునన్నారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమానికి వచ్చిన ఎంపిక చేసిన మైనార్టీ, ఇతర వర్గాలకు చెందిన లబ్దిదారుల అభిప్రాయాలను సీఎం జగన్ అడిగి తెలుసుకున్నారు. వారికి ఆశీస్సులు అందించారు. సీఎం జగన్ ఈ కార్యక్రమానికి మంత్రులు మేరుగ నాగార్జున గుమ్మనూరు జయరామ్, కెవి ఉషాశ్రీచరణ్, బీసీ వేల్ఫేర్ స్పెషల్ సీఎస్ జి.అనంతరాము, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సీఎస్ అజయ్‌జోన్, మైనార్టీ వెల్ఫేర్ సెక్రటరీ ఎఎండీ ఇంతియాజ్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ కె.విజయ, గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ లక్ష్మీషా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

≫అక్కడ పేదలకు ఎందుకు భూములు ఇవ్వకూడదని రైతులను ప్రశ్నించింది. హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీంకోర్టుకు రావడంపై ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో రైతులు సుప్రీంకోర్టులో తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామాలనడుమ హైకోర్టు ఆర్-5 జోన్ అంశంపై తీర్పును రిజర్వు చేసింది. నేడు తీర్పును ఇస్తామని తెలిపింది. అన్నట్లుగా హైకోర్టు చీఫ్‌జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తీర్పును వెలువరించారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ మిశ్రా కొన్ని కీలక వ్యాఖ్యలు చేసారు. రాజధాని ఏ ఒక్కరికో, ఒక వర్గానికో పరిమితం కాదని వ్యాఖ్యానించారు. సీఆర్డీఏకి అప్పగించిన తరువాత రాజధాని భూములు ఆ పరిధిలో ఉంటాయన్నారు. ఇప్పుడు భూములు రైతులవి కావు. వాటి విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. ఈ భూముల్లో నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నిరోధించలేమన్నారు. నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వవిధుల్లో భాగం అన్నారు. హైకోర్టు రైతుల పిటిషన్‌ను కొట్టివేయడంతో రాజధానిపరిధిలో పేదలకుప్రభుత్వం ఇళ్లస్థలాలు కేటాయించడానికి మార్గం సుగమమం అయ్యింది.

# రాపాకకు ఇసి తాఖీదు

≫ మీనా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ఈ మెయిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు లోతైన విచారణ జరిపి సమగ్ర నివేదిక పంపాలని మీనా ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం రాజోలు ఎంఎల్ఎ గడిచిన మార్చి 24న అంతర్వేదిలో మాట్లాడుతూ తన ఎన్నికలో గెలుపొందడం కోసం పెద్దఎత్తున ఓట్ల వంచనను ప్రోత్సహించి, కొన్ని ఎన్నికల నేరాలకు పాల్పడినట్లు తానే అంగీకరించిన వీడియోను సఖినేటిపల్లికి చెందిన జనసేన నాయకులు యెనుమల వెంకటపతి రాజా ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ముఖేష్ కుమార్ మీనా స్పందించి, వారం రోజులు లోగా విచారణ చేసి నివేదిక పంపవలసిందిగా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఆదేశాలు జారీ చేశారు.



శుక్రవారం అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో రోగిని పరామర్శిస్తున్న మంత్రి విడదల రజని

# ఆరోగ్య సేవలు భేష్

≫నుండి అడ్మిషన్లు బోధన తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయనగరం, నంద్యాల, ఏలూరు, మచిలీపట్నం కాలేజీల్లో అడ్మిషన్లకు అనుమతులు వచ్చాయని, రాజమండ్రి మెడికల్ కాలేజీకి సైతం అనుమతి దక్కుతుందని ఆశాబావం వ్యక్తం చేశారు. జిల్లాలో మెడికల్ కాలేజి విస్తరణ కోసం మంజూరు చేసిన 300కోట్ల విలువైన పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రత్యేక బడ్జెట్ కావాలి:అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి:** అనంతపురం సర్వజన ఆసుపత్రికి ఇతర జిల్లాల నుండి సైతం ప్రజలు రావడం వల్ల నిత్యం 1800 నుండి 2 వేల మంది ఒపి సేవలు వద్ద వుండే పరిస్థితి వుందని, రద్దీకి అనుగుణంగా సరస్వజన ఆసుపత్రి సామర్ధ్యం 550 పడకలకు, ఎంసిహెచ్ బ్లాక్ సామర్ధ్యం 600పడకలకు, ఎంసిసి సామర్థ్యం 200 పడకలకు పెంచాల్సి వుంది. క్యాజువాలిటీని సైతం 75 పడకలకు పెంచాలని, పడకల ఏర్పాటు చేసుకునేందుకు నూతన గదులు నిర్మించుకోవాల్సిన అవసరం వుంది. మెడికల్ కాలేజీ విస్తరణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. కోవిడ్ సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వాసుపత్రులపైనే జనాలు ఆధారపడ్డారు. ప్రభుత్వాసుపత్రులకు క్రమం తప్పకుండా రద్దీ పెరుగుతోంది. అందుకు తగ్గట్టు వసతులు పెంచాలి. ప్రభుత్వాసుపత్రిలో రోజు వారి ఖర్చులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

**వైద్యసేవలు మెరుగు పర్చడంలో ప్రభుత్వం నిమగ్నం: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి:** కోవిడ్ తరువాత వైద్య సేవలు మెరుగుపరిచే కార్యక్రమంలో ప్రభుత్వం నిమగ్నమైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను పటిష్టం చేయడం జరిగింది. జిల్లాలోని ఇతర పట్టణాల్లో 30పడకల ఆసుపత్రులను 50 పడకలకు పెంచడం, 50పడకలను 100కు పెంచడం వల్ల రానున్న రోజుల్లో జిల్లా సర్వజన ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఉచిత, నాణ్యమైన వైద్యసేవలు గ్రామాల్లోనే అందుతున్నాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎంపిఎంఎస్ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిఎం ఇ సత్యవరప్రసాద్, సూపరింటెండెంట్ రఘునందన్, డిఎంహెచ్ఒ వీరబ్బాయి, ఆర్డీఓ మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో మణిపూర్

≫ ఇంకా వెల్లడి కాలేదు.

## రాష్ట్రపతి పాలనకు కాంగ్రెస్, ఆర్‌జెడి డిమాండ్

మణిపూర్‌లో శాంతి, భద్రతలను కాపాడటంలో అటు రాష్ట్రంలోనూ..ఇటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు విఫలమయ్యాయని కాంగ్రెస్ విమర్శించింది. ప్రధాని మోడీ కర్నాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనే బదులు మణిపూర్‌పై దృష్టి సారించాలని కాంగ్రెస్ సూచించింది.

హింసను అదుపు చేయడంలో విఫలమైనందుకు హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రినాటే ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

మరోవైపు మణిపూర్ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్‌జెడి రాజ్యసభ సభ్యుడు మనోజ్‌ఝా..రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు లేఖ రాశారు. అక్కడ పరిస్థితి హింసాత్మకంగా మారినందున రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పలు జాతులతో కూడిన మణిపూర్‌లో నెలకొన్న సమస్యలు సంక్లిష్టమైనవని, వలస పాలనా కాలం నుంచే ఆ ప్రాంతంలో జాతుల మధ్య సమస్యలున్నాయని ఆయన లేఖలో గుర్తు చేశారు. తమకు ఎస్‌టి హోదా కల్పించాలన్న మైతై వర్గానికీ, ఇప్పటికే ఎస్‌టి హోదా పొందిన ఇతర వర్గాలకు మధ్య వివాదం ఇప్పటిది కాదని ఆయన లేఖలో పేర్కొన్నారు.

మైతై వర్గానికి ఎస్‌టి హోదా కల్పించే అంశాన్ని.. ఎస్‌టి హోదా పొందిన వర్గాలు గతంలోనే గట్టిగా వ్యతిరేకించాయని ఆయన తెలిపారు.

# బదలీ ప్రక్రియ

≫ చెప్పారు. అవసరమైతే బదలీలకోడ్ తీసుకుని వస్తామన్నారు. పాత జీవోను యథాతథంగా అమలు చేస్తామన్నారు. 1752 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీని చేపడతామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే భర్తీ ప్రక్రియను మొదలపెడతామన్నారు.

## సిబిఐ కోర్టులో లొంగిపోయిన ఎర్ర గంగిరెడ్డి

≫హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఇతను బయట ఉంటే సాక్షులను ప్రలోభ పెడుతున్నారని వాదించడంతో తెలంగాణ హైకోర్టు బెయిల్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం సీబీఐ కోర్టులో లొంగిపోయిన ఎర్రగంగిరెడ్డిని చెంచల్‌గూడ జైలుకు తరలించారు. అంతేకాకుండా ఇతనిని విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ అధికారులు అఫిడవిట్ దాఖలు చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితులుగా ఉన్నవారందరు సీబీఐ అదుపులో ఉన్నట్లు అయింది. మరి కొంతమందిని త్వరలో అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### వారం - వర్జ్యం

6-5-2023 శనివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి

పాడ్యమి రా.09-50; విశాఖ 09-31

వర్జ్యం రా.01-27 ల 03-01

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** శారీరక, మానసిక ఒత్తిడి ఉంటుంది. గృహ సౌఖ్యం.

**వృషభం:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుపుతారు.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. అనుకోని ధన లాభం.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కన్య:** గృహ రుణాలు తీరుస్తారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**తుల:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** మొండి బకాయిలు వసూలు. చిరు వ్యాపారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఇష్టమైన పనులు పూర్తి. వివాదాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:05/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 987275
2nd Prize Rs.7000/- 81262
3rd Prize Rs.3500/-
04655 07299 23719 36848 37834
40406 42294 45670 46601 61507
4th Prize Rs.200/-
0324 1486 1514 4098 4509 4513 5302
6599 8241 8750
5th Prize Rs.100/-
1407 1897 2408 2930 2961 4965 5660
5934 7713 9003
6th Prize Rs.50/-
0149 1707 3456 5352 6638 8532 9526
0166 1729 3773 5383 6706 8655 9554
0660 1751 3925 5513 6738 8725 9555
0726 1894 3964 5643 6752 8758 9637
0804 2014 3983 5832 7099 9099 9653
0808 2031 4385 5884 7300 9116 9658
0899 2101 4408 6023 7341 9122 9778
1095 2359 4414 6033 7665 9155 9940
1186 2509 4439 6194 7939 9325 9967
1345 2584 4788 6258 7984 9359 9989
1470 2615 4887 6301 8107 9370
1512 2884 4983 6363 8228 9406
1518 2972 5255 6364 8256 9465
1566 3330 5274 6397 8328 9489
1650 3377 5306 6524 8510 9519

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 136523
2nd Prize Rs.7000/- 33993
3rd Prize Rs.3500/-
05948 07060 13464 25557 31959
47837 65203 87285 91550 97750
4th Prize Rs.200/-
1808 1835 1940 2058 3296 3576 6278
7052 7710 7796
5th Prize Rs.100/-
0750 0804 1512 1531 2304 3456 4048
4128 9135 9610
6th Prize Rs.50/-
0352 1669 2963 4201 5897 7107 8519
0397 2092 3253 4215 6104 7168 8690
0435 2144 3391 4218 6257 7272 9162
0447 2284 3475 4266 6299 7412 9283
0513 2285 3483 4343 6417 7458 9343
0661 2386 3495 4466 6451 7509 9535
0919 2400 3529 4851 6582 7604 9644
0951 2467 3637 4906 6658 7798 9748
1007 2511 3741 4910 6697 7807 9785
1288 2644 3746 4914 6805 7809 9890
1332 2678 3804 5018 6808 7839
1401 2794 3849 5134 6832 8155
1526 2851 4027 5803 6833 8268
1542 2881 4043 5839 6908 8277
1645 2882 4157 5889 7007 8359

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:05/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 665251
2nd Prize Rs.7000/- 58791
3rd Prize Rs.3500/-
19339 25199 39113 40558 44551
54386 54590 57164 59808 61441
4th Prize Rs.200/-
0402 0594 2167 2189 2502 2684 4398
7197 9044 9221
5th Prize Rs.100/-
0180 0295 0709 1078 1307 1567 2092
2324 6222 7961
6th Prize Rs.50/-
0201 1560 2729 4571 5998 7617 8541
0231 1720 3071 4582 6137 7668 8799
0442 1782 3388 4604 6342 7696 8882
0509 1788 3480 4684 6408 7777 9076
0516 1841 3639 4889 6466 7963 9100
0783 1890 3708 5013 6530 8006 9370
0791 1906 3723 5021 6819 8023 9515
1094 1997 3767 5179 6870 8031 9668
1193 2158 3851 5206 6892 8061 9680
1297 2163 4012 5478 7079 8214 9951
1324 2346 4143 5480 7150 8241
1342 2441 4160 5484 7191 8253
1351 2481 4184 5777 7287 8259
1418 2583 4268 5857 7428 8344
1473 2611 4492 5990 7455 8531

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 783949
2nd Prize Rs.7000/- 99545
3rd Prize Rs.3500/-
03437 09677 11564 14986 26066
44904 48186 51571 59829 87200
4th Prize Rs.200/-
1408 2267 3351 3477 3922 4897 6830
8485 8696 9265
5th Prize Rs.100/-
0212 1439 1466 2848 4003 5850 6032
7748 8540 9427
6th Prize Rs.50/-
0367 1596 2780 4358 6040 7958 9081
0415 1603 2788 4518 6254 8029 9392
0543 1748 2837 4567 6602 8162 9441
0761 1752 2916 4739 6685 8403 9589
0769 1827 2962 4772 6789 8481 9614
0916 1961 3045 5078 6861 8529 9680
0931 1990 3106 5104 6900 8539 9704
1044 2070 3180 5164 6913 8603 9847
1083 2138 3388 5292 7118 8678 9906
1102 2159 3640 5393 7223 8701 9940
1144 2168 3828 5403 7324 8770
1162 2384 3834 5634 7407 8784
1178 2557 3907 5839 7620 8840
1270 2655 4031 5984 7865 8888
1310 2773 4127 5986 7868 8964

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:05/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 542964
2nd Prize Rs.7000/- 74921
3rd Prize Rs.3500/-
19105 47067 52672 58656 62254
78125 82009 83667 89077 93410
4th Prize Rs.200/-
0719 2737 2887 3519 5426 6181 7044
7624 8023 9816
5th Prize Rs.100/-
1561 1720 2115 5097 6133 7272 7929
8434 8968 9364
6th Prize Rs.50/-
0148 1477 3634 5366 6314 7642 8879
0158 1594 3682 5406 6430 7660 9058
0262 1655 3829 5611 6551 7718 9098
0317 1965 4082 5612 6701 7840 9304
0597 2053 4213 5629 6742 7883 9362
0656 2082 4344 5802 6761 7971 9438
0744 2246 4407 5816 6812 8010 9525
0785 2593 4498 5820 6863 8028 9858
0887 2690 4512 5887 7095 8152 9910
0899 2879 5065 5913 7266 8420 9984
0906 3273 5073 6050 7317 8604
1281 3328 5153 6053 7330 8639
1338 3392 5167 6070 7483 8644
1344 3489 5183 6088 7555 8684
1457 3516 5313 6135 7568 8822

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 257486
2nd Prize Rs.7000/- 92056
3rd Prize Rs.3500/-
10132 18457 26775 30126 36930
42270 46364 76308 88069 89361
4th Prize Rs.200/-
0218 0565 1276 1403 2842 3162 6515
8316 8858 9817
5th Prize Rs.100/-
1015 3417 3530 5721 6205 6233 7023
9540 9628 9905
6th Prize Rs.50/-
0008 1622 2931 4303 6190 7590 8934
0016 1717 3071 4304 6417 7707 8990
0055 1787 3083 4341 6456 7931 9095
0131 1790 3121 4578 6762 7991 9124
0447 1804 3270 4698 6782 8041 9390
0619 2160 3271 4785 6845 8210 9481
0788 2177 3326 4822 6925 8393 9732
0867 2253 3562 4837 6951 8435 9789
0885 2295 3727 4875 7118 8444 9947
1050 2332 3784 5340 7256 8456 9994
1096 2514 3844 5373 7306 8502
1101 2561 3858 5406 7446 8643
1215 2567 3968 5614 7502 8663
1232 2744 4082 5898 7505 8835
1553 2748 4286 6063 7522 8856

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:05/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 815831
2nd Prize Rs.7000/- 60063
3rd Prize Rs.3500/-
08875 34699 39019 41259 42284
56071 71569 80544 85483 88429
4th Prize Rs.200/-
1009 1537 1806 3544 4217 6684 6864
8690 8820 9367
5th Prize Rs.100/-
0137 0190 1768 3597 5176 5182 5508
5551 6041 7633
6th Prize Rs.50/-
0083 1063 2838 4493 5961 7321 8683
0129 1156 3008 4558 5994 7347 8892
0296 1234 3175 4591 6018 7551 9123
0309 1256 3224 4931 6040 7639 9252
0339 1367 3301 5067 6073 7679 9517
0397 1407 3354 5165 6139 7724 9621
0455 1450 3407 5178 6174 7829 9639
0493 1469 3439 5304 6253 7952 9723
0530 1555 3540 5323 6470 7968 9892
0533 1698 3643 5615 6602 8005 9997
0620 1797 3713 5627 6737 8033
0668 1906 3995 5725 6865 8149
0698 2018 4006 5750 6959 8258
0706 2037 4134 5816 7001 8414
0772 2234 4354 5889 7302 8614

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 591985
2nd Prize Rs.7000/- 27283
3rd Prize Rs.3500/-
02808 05192 15715 18903 22242
22344 24994 62339 73973 92337
4th Prize Rs.200/-
2463 2873 5015 5549 7785 7895 8174
8293 8757 9556
5th Prize Rs.100/-
0351 1658 2624 3628 5808 6175 6909
7275 8510 9911
6th Prize Rs.50/-
0426 1257 2957 4626 5541 7081 9463
0495 1339 3105 4627 5610 7137 9491
0520 1568 3132 4635 5683 7217 9617
0910 1598 3166 4654 5730 7314 9673
0919 1609 3362 4845 5822 7400 9683
0981 1674 3671 4890 5907 7643 9694
1055 1859 3748 4936 5954 7872 9714
1093 1912 3832 5058 6268 8187 9718
1104 2020 4029 5068 6330 8247 9761
1123 2220 4082 5094 6404 8399 9893
1174 2286 4090 5141 6406 8732
1205 2376 4164 5325 6409 8847
1206 2442 4381 5337 6710 9345
1242 2450 4573 5379 6827 9425
1248 2815 4598 5499 6953 9426

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:05/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 934642
2nd Prize Rs.7000/- 55124
3rd Prize Rs.3500/-
18286 36537 51459 51626 69410
77046 79072 93057 96692 99455
4th Prize Rs.200/-
0973 1532 2656 5898 6042 6768 8585
8913 9242 9584
5th Prize Rs.100/-
0073 5138 5876 6200 7059 8462 8494
8509 9295 9703
6th Prize Rs.50/-
0035 1315 2673 4098 6143 7813 9183
0312 1406 2735 4154 6152 7916 9219
0420 1470 2838 4290 6384 8080 9389
0467 1488 2894 4336 6587 8093 9515
0480 1539 2977 4384 6807 8185 9539
0519 1679 3054 4590 6967 8210 9555
0666 1898 3076 5017 7074 8419 9562
0857 2013 3185 5125 7196 8586 9622
0870 2076 3368 5201 7198 8686 9799
0981 2459 3457 5204 7249 8769 9971
1079 2472 3462 5248 7575 8875
1092 2474 3632 5546 7698 8974
1150 2493 3795 5667 7748 9089
1226 2524 3845 5806 7764 9115
1259 2625 4082 6045 7769 9151

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 853692
2nd Prize Rs.7000/- 73332
3rd Prize Rs.3500/-
02085 12732 35804 37861 66079
86488 88662 90315 91904 99277
4th Prize Rs.200/-
1068 1460 1732 5080 5802 8205 8736
9063 9438 9641
5th Prize Rs.100/-
0041 0918 1402 1484 2503 3986 4029
7528 7607 9563
6th Prize Rs.50/-
0025 1370 2961 5003 5919 7948 9069
0101 1377 3118 5098 5941 8073 9107
0153 1534 3243 5124 6324 8083 9162
0223 1667 3265 5248 6447 8202 9319
0250 1712 3687 5276 6554 8286 9557
0269 1829 3731 5478 6583 8312 9691
0346 2007 3796 5531 6614 8531 9837
0355 2305 3797 5690 6801 8591 9922
0417 2338 3818 5703 7160 8614 9974
0503 2414 3965 5807 7530 8619 9991
0649 2523 4133 5817 7606 8678
0924 2656 4168 5848 7619 8739
1014 2711 4186 5859 7660 8794
1260 2780 4648 5861 7715 8802
1346 2853 4970 5891 7767 8853

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:05/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 625345
2nd Prize Rs.7000/- 58100
3rd Prize Rs.3500/-
14300 25824 36125 36741 47243
58539 69730 71971 82336 82906
4th Prize Rs.200/-
0846 1730 5611 6270 6347 6857 7139
8309 8419 9113
5th Prize Rs.100/-
0196 0528 0986 2244 2933 5059 5098
5134 6642 7816
6th Prize Rs.50/-
0111 1827 2842 3682 5385 6813 8952
0138 1862 2888 3918 5435 7181 9201
0260 1926 2930 3986 5934 7344 9214
0299 2094 3021 4013 6064 7347 9474
0521 2227 3057 4373 6082 7351 9513
0585 2248 3108 4387 6208 7361 9574
0885 2317 3143 4523 6261 7375 9585
0918 2330 3200 4548 6301 7602 9649
0954 2377 3291 4574 6326 7652 9904
0998 2418 3330 4623 6440 7775 9932
1161 2427 3358 4658 6495 7837
1220 2431 3388 4663 6537 8153
1398 2568 3460 4735 6570 8191
1616 2610 3489 4791 6704 8397
1741 2658 3670 5280 6786 8819

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 357252
2nd Prize Rs.7000/- 68135
3rd Prize Rs.3500/-
13122 13796 35840 46345 46841
57594 68468 79422 81316 92167
4th Prize Rs.200/-
2056 2762 2784 4009 4157 4199 6924
7493 9011 9968
5th Prize Rs.100/-
0276 0856 1180 2187 3545 6267 7515
7802 8786 9462
6th Prize Rs.50/-
0063 1179 2105 3296 5714 7301 9101
0118 1214 2264 3593 5777 7396 9268
0153 1257 2308 3678 6020 7405 9366
0168 1427 2413 3695 6036 7440 9387
0233 1537 2577 3837 6091 7665 9451
0268 1543 2666 4179 6337 7948 9468
0392 1591 2917 4307 6400 7995 9586
0481 1607 2923 4474 6574 8239 9740
0533 1609 2959 4602 6656 8249 9829
0833 1616 3056 4646 6916 8362 9838
0929 1629 3168 4879 6940 8367
0946 1729 3175 5103 7036 8375
1032 1882 3177 5316 7176 8686
1063 2069 3211 5467 7277 8746
1155 2073 3218 5525 7285 9073

# పవార్ రాజీనామా ఉపసంహారణ

**ముంబయి, మే 5:** ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్ తన రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆ పార్టీలో జరిగిన అనూహ్య పరిణామాలతో ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుంటున్నట్లు స్వయంగా వెల్లడించారు. పార్టీ కార్యకర్తల ప్రేమ, అభిమానం, నమ్మకం తనను కదలించాయని పవార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారి అభీష్టం మేరకే రాజీనామాను ఉపసంహరించుకుంటున్నానన్నారు. పార్టీ కార్యకర్తల సెంటిమెంట్‌ను తాను కాదలనలేనన్నారు. ఎన్నోయేళ్లుగా వాళ్లు తనతో ఉంటున్నారంటూ పవార్ ఒకింత భావోద్వేగంతో మాట్లాడారు. తనరాజీనామా అనంతరం కొన్ని పుకార్లు ప్రచారమయ్యాయని, వాటిలో నిజంలేదని పవార్ అన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు కొందరు బిజెపిలో చేరుతున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని పవార్ అన్నారు. మంగళవారం తన ఆత్మకథ రెండోభాగం పుస్తకం విడుదల సందర్భంగా ఎన్‌సిపి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు శరద్‌పవార్ ప్రకటించారు. ఆయన ప్రకటనపట్ల ఆ పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.

# గణనీయంగా తగ్గిన ఎపి విద్యుత్తు గ్రిడ్ డిమాండ్

## కొత్త రికార్డు నమోదు చేసిన విద్యుత్తు గ్రిడ్

**విజయవాడ,మే5,ప్రభాతవార్త ప్రతినిధి:** అనుహ్యాంగా ఈ వేసవిలో గత కొద్ది రోజులుగా ఏపీ విద్యుత్తు గ్రిడ్ డిమాండ్ తగ్గింది. దీంతో గ్రిడ్ కొత్త రికార్డును నమోదు చేసింది. ఇటీవల కురుస్తున్న వరుస వానల కారణంగా ఈ రికార్డును గ్రిడ్ సాధించినట్లు ఇంధనశాఖాధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ నెల14న గ్రిడ్ గరిష్ట డిమాండ్ 12,494 మెగా వాట్లుగా నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో12,293 మెగా వాట్ల గరిష్ట డిమాండ్‌న్ దాటింది. ఈ నెల ఆరంభం నుంచి గ్రిడ్ డిమాండ్ 10 నుంచి 12వేల మెగావాట్లు మధ్య ఉంటుంద. విద్యుత్తు డిమాండ్లు సర్దుబాటుకు మార్కెట్లో కొనుగోళ్ళు అధికారులు చర్యలు తీసుకున్నారు, దీంతో పాటు జెన్‌కో, ఇతర ఉత్పత్తి సంస్థల నుంచి గరిష్ట స్థాయిలో విద్యుత్తు ఉత్పత్తి జరిగ విధంగా చర్యలను అధికారులు తీసుకున్నారు. గత కొద్ది రోజులుగా వానలతో అంచనాలకు భిన్నంగా విద్యుత్తు డిమాండ్ పడిపోయింది. గ్రిడ్ డిమాండ్ 8,500లకు తగ్గింది. గ్రిడ్ కొత్త రికార్డు పమోదు చేసినట్లయింది. మే నెలలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం రివాజు, అందువలన ఈ నెలలో విద్యుత్తుకు తీవ్ర డిమాండ్ ఉంటుంది. అయితే తాజా పరిస్థితి వలన విద్యుత్తు డిమాండ్‌తగ్గడంతో ఉత్పత్తిని తగ్గించాల్సి ఉంది. అధికారులు చెప్పిన సమాచారాన్ని అనుసరించి విద్యుత్తు వినియోగం 188ఎంయూలకు తగ్గింది. డిమాండు అధికంగా ఉన్నప్పుడు గ్రిడ్ ఫ్రీకెన్సీ దెబ్బతినకుండా నిర్వహించడం స్టేట్‌లోడ్ డిస్పాచ్ సెంటర్(ఎస్ఎల్‌డీసీ)కు ఇబ్బందికరంగా ఉండేది. పుసరుత్పాతక విద్యుత్తుసంస్థలకు ముందుగా షెడ్యూల్ నిర్ణయం జరిగేది. డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు జెన్‌కో థర్మల్, జలవిద్యుత్తు యూనిట్లు నుంచి గరిష్టంగా 107.942 ఎంయూల విద్యుత్తు ఉత్పత్తి చేయాలి. కేంద్ర విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి రోజుకు సుమారు40 ఎంయూల విద్యుతును డిస్కంలు తీసుకున్నాయి. ఇప్పుడు వానలు కారణంగా డిమాండ్ తగ్గడంతో గ్రిడ్‌పై ఒత్తిడి చేసే పరిస్థితి లేదు. దీంతో జెన్‌కో థర్మల్ యూనిట్లునుంచి 10ఎంయూలు, కేంద్ర విద్యుత్తు ఉత్పత్తిసంస్థల నుంచి 25ఎంయూలు తగ్గించాల్సి ఉంటుంది. వాతావరణ మార్పులతో పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి సంస్థల నుంచి 40 ఎంయూలు తగ్గింది.

# ఆర్టీసీలో బ్రేక్ జర్నీకి అవకాశం,మల్టీ టికెటింగ్ సదుపాయం

**విజయవాడ,మే5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ ప్రయాణికుల కోసం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తోంది. తాజా ప్రయాణికుల కోసం బ్రేక్ జర్ని అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు కోసం మల్టీ టిక్కెటింగ్ సదుపాయాన్ని కల్పించింది. విమానాల్లో అందుబాటులో ఉండే ఈ సదుపాయాన్ని ఆర్టీసీ కుడా ప్రయాణకులకు కోసం తీసుకుని వచ్చింది. దీని వలన ఆర్టీసీ ప్రయాణికులకు నేరుగా తమ గమ్యానికి చేరడానికి ఆర్టీ బస్సు సర్వీసు లేనప్పుడు మార్గంలో మరో బస్ స్టేషన్‌లో ఆగి, అక్కడ నుంచి మరో బస్సులో వెళ్ళడానికి వీలు కలుగుతుంది. ప్రయాణీకుడు ప్రారంభం స్థానం నుంచి ఎక్కే బస్సుకు, అక్కడ నుంచి బ్రేక్ అయి తన గమ్యస్థానానికి ఎక్కే బస్సుకు ఏకకాలంలో ఆర్టీసీ రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తుంది. తిరుపతి నుంచి భద్రచలానికి వెళ్ళేందుకు నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశాలున్నాయి, ఇక ముందు అలా కాకుండా తిరుపతి నుంచి విజయవాడ, అక్కడ నుంచి భద్రచలానికి ఒకేసారి రిజర్వేషన్ చేసుకోవచ్చు. అదే విధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చెన్నయి, బెంగుళూరు వంటి దూరప్రాంతాలకు కుడా బస్ రిజర్వేషన్ చేసుకునే వీలు కల్పించారు. ఇక బ్రేక్ జర్నీ సమయం కనీసం రెండు గంటల నుంచి గరిష్టంగా 22 గంటల వరకు ఉండవచ్చునని ఆర్టీసీ తెలిపింది. దీని వలన ప్రయాణికులకు ఇతరత్రామంచి వెసులుబాటు కలుగుతుందని ఆర్టీసీ అభిప్రాయపడింది. మొదటి దశలో రాష్ట్రంలోని 137 పట్టణాలు, నగరాల నుంచి ఈ మల్టీటికెటింగ్ సదుపాయాన్ని ఆర్టీసీ ప్రవేశపెట్టింది. క్రమంగా ఈ మల్టీ టిక్కెటింగ్ సదుపాయాన్ని ఇతర పట్టణాలకు, నగరాలకు విస్తరిస్తామని ఆర్టీసీ తెలిపింది.

# గోనె విమర్శలపై మండిపడ్డ బాలినేని

## - నాపై విమర్శలు చేసే నీచులకు పార్టీపై ప్రేమలేదు

## - గడపగడపకు తిరిగేందుకే కోఆర్డినేటర్ పదవికి రాజీనామాచేశా

**ఒంగోలు, ప్రభాతవార్త** తనపై తెలంగాణాకు చెందిన గోనె ప్రకాష్‌రావు విమర్శలు చేయడాన్ని, అదే విధంగా కొంతమంది నీచులు తనపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి భావోద్వేహానికి గురై కంటతడి పెట్టారు. శుక్రవారం సాయంత్రం ఒంగోలులోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, తనపై బురదజల్లే ఆరోపణలు గోనె ప్రకాష్‌రావు చేశారని, అదే విధంగా వందల కోట్లు సంపాదించాననడంపై మండిపడ్డారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని పొగిడిన గోనె ప్రకాష్ .. సియం జగన్ జైలు కెళతాడనడం.. భారతికి నోటీసులు వస్తాయనడం, తనను తిట్టడాన్ని ఏవిధంగా చూడాలో అర్థంకావడం లేదన్నారు. వైజాగ్‌లో భూఆరోపణలు, సినిమాల్లో పెట్టుబడలు పెట్టారని తనపై లేనిపోని ఆరోపణలు పనికట్టుకుని చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తాను నెల్లూరు, చిత్తూరు, కడప మూడు జిల్లాలో తిరగలేకనే, ఒంగోలు నియోజకవర్గంలో పార్టీని ప్రతిష్టంచేసేందుకు కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేశానని ఆయన స్పష్టంచేశారు. తాను పార్టీకి నిబద్ధతతో కట్టుబడి ఉన్నానని, అయితే కొంతమంది దానిని అలుసుగా తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో తాను టికెట్ ఇప్పించినవారే తనపై అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తాను ఎన్నడూ పార్టీకి నష్టంచేయలేదని, తనపై ఆరోపణలు చేసేవారికి పార్టీపట్ల ప్రేమలేదన్నారు. తాను వైయస్ కుటుంబానికి వీరవిధేయుడునని పేర్కొన్నారు. 1999 ఎన్నికల్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఒంగోలు టికెట్ ఇప్పించారని, నాకు రాజకీయ భిక్షపెట్టింది వైయస్సేనని పేర్కొన్నారు. 2004,2009లో కూడా టికెట్ ఇచ్చి గెలిపించారని, ఆ తరువాత మంత్రి పదవికూడా ఇవ్వడం జరిగిందన్నారు. వైయస్ మృతి అనంతరం జగన్ ఓదార్పుయాత్ర చేపడితే నేను కూడా మంత్రి పదవికి రాజీనామచేసి జగన్ బాటలో పయనించానన్నారు. అయితే కొంతమంది ఇప్పుడు తనపై బురద జల్లుతున్నారన్నారు. పార్టీ కోసం పాటుపడతానని పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలు, నాయకులకు తాను వెన్నంటి ఉంటానన్నారు. ఒంగోలు డిఎస్పీ పోస్టింగ్ వ్యవహారంపై కొంతమంది విలేకరులు ప్రశ్నించగా ఆయనను మారుస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం మీద ఆయన విలేకరుల సమావేశంలో భావోద్వేగానికి లోనైయ్యారు. సమావేశంలో బాలినేని తనయుడు ప్రణీత్‌రెడ్డి, మేయర్ గంగాడ సుజాత, వైకాపా నాయకులు గంటా రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవునికి హైదరాబాదు వాస్తవ్యులు బంగారు కవచం

**శ్రీకాళహస్తి,మే 5 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న సేవలు,పూజలకు భక్తుల నుంచి విరివిగా విరాళాలు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోని



కాలభైరవ స్వామి ఆలయం వద్ద బంగారు ఉరువులను అందిస్తున్న భక్తులు

ఈశాన్యమూల వెలసిన కాలభైరవునికి హైదరాబాదు వాస్తవ్యులు బంగారు కవచాలను బహూకరించారు. లక్షల విలువ చేసే దీనిని వారు ఆలయంలోని కాలభైరవుని ఆలయం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు.

విరాళాల వెల్లువ: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా గత మార్చి 1న అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు.అప్పటి నుంచి ఆయన వచ్చిన అతిథులకు అందిస్తున్న ఆతిథ్యంతో మంచి స్పందన వస్తుంది.విరాళాల వెల్లువ కురుస్తుంది.ముఖ్యంగా పరివార దేవతలకు బంగారు ఆభరణాలు,ఉరువులు అందిస్తున్నారు. నిత్యాన్న పథకానికి లక్షల్లో విరాళాలు అందిస్తున్నారు. ఒక్క తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా శ్రీనివాసులు బాధ్యతలు తీసుకున్న తరువాత పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు,కర్నాటకలే కాకుండా విదేశాల నుంచి కకూడా విరాళాలను అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాదుకు చెందిన సీతారాంరెడ్డి కుటుంబసమేతంగా శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు.తరువాత ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులును కలసి తాము గత కొన్ని సంవత్సరాలుగా ఆలయానికి నిత్యభక్తులుగా వస్తున్నామన్నారు.తాము మొక్కుకున్న మేరకు 'కాలభైరవునికి' బంగారు కవచాలు తయారు చేసామని వాటిని అందించాలని కోరారు. ఛైర్మెన్ వెంటనే స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డికి సమాచారం అందించగా ఆయనహాజరయ్యారు. ఆయన సమక్షంలో సీతారాం రెడ్డి కుటుంబం బంగారు ఉరువులు అందించారు. పూజలు జరిపి కాలభైరవునికి అలంకరించి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతోపాటు బోర్డు సభ్యుడు బుల్లెట్‌జయశ్యామ్, దేవస్థానం సూపరింటెండెంట్ నాగభూషణం, ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, వేదపండితులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంప పెట్టు

## - మంత్రి రోజా విమర్శలు

**అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త** అమరావతి ప్రాంతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని హై కోర్టు ఇచ్చిన తీర్పుచంద్రబాబునాయుడుకు చెంప పెట్టు లాంటిదని రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజా పేర్కొన్నారు. అనంతపురం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్ రెస్టారెంట్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రోజా, అంజాద్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సినీ నటుడు అలీ తదితరులు పాల్గొన్నారు. హోటల్ ప్రారంభ కార్యక్రమం అనంతరం మంత్రి రోజా విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతి ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం పేదలకు, పెత్తందారులకు జరిగిన పోరాటంలో నేడు హైకోర్టు తీర్పు ద్వారా పేదలు గెలుపొందారన్నారు. అమరావతి ప్రజా రాజధాని అని చెప్పుకున్న చంద్రబాబునాయుడు పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే దానిని అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు లేకుండా అది ప్రజారాజధాని ఎలా



అవుతుందని ఆమె ప్రశ్నించారు. నేడు హై కోర్టులో పేదలకు అమరావతి ప్రాంతంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వడం కానీ, మొన్న అమరావతి ప్రాంతంలోజరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌లో సిట్ దర్యాప్తునకు సు ప్రీం కోర్టు అనుమతి ఇవ్వడం కానీ శుభ పరిణామం అన్నారు. నెట్‌కెంట్ చంద్రబాబునాయుడుకి ఈ రెండు తీర్పులు చెంప పెట్టు లాంటివని, ఈ తీర్పులతో చంద్రబాబునాయుడుకు బ్యాడ్‌టైం స్టార్ట్ అయిందని ఆమె పేర్కొన్నారు. పాపాలు పండే రోజులు దగ్గర్లో ఉన్నాయని జగనన్న చెప్పినట్లు దేవుడు ఉన్నాడని, తప్పు చేసిన చంద్రబాబుతోపాటు అమరావతి ప్రాంతంలో బినామీల పేరిట భూములు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరూ తొందరలోనే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపడుతూ గతంలో ఎన్ని ఊర్లు ఉన్నాయో నేడు అన్ని జగనన్న కాలనీలను నిర్మిసుత్న్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. పేదలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంత వరకైనా మ ఉందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అమరావతి ప్రాంతంలో జరిగిన ఇన్‌సైడ్ ట్రేడింగ్‌లో చంద్రబాబునాయుడు, నారా లోకేష్ దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ వియ్యంకులు, పరిటాల సునీత, పయ్యావుల కేశవ్, నారాయణ వంటి ఎందరో టీడీపీ నేతల బాగోతాలు బయటికి వస్తాయని మంత్రి రోజా పేర్కొన్నారు. నేడు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. రైతులకు మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని, అందులో భాగంగానే ఏ సీజన్‌లో పంట నష్టపోయిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆ సీజన్‌లోనే సాయం అందిస్తూ రైతు బాంధవుడిగా నిలుస్తున్నారన్నారు. రైతులకు తన పాలనలో ద్రోహం చేసిన చంద్రబాబుకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆమె సూచించారు. అంతేకాకుండా తాము అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తామని చంద్రబాబు, నారా లోకేష్ చెబుతున్నారని, మీరు వచ్చే దాకా అవసరం లేదని, నేడు అధికారంలో ఉన్న మేము ప్రజలకు అవసరమైన అన్ని చేస్తున్నామని స్పష్టం చేశారు.

అదే విధంగా చంద్రబాబు, నారా లోకేష్‌లు అధికారంలోకి వస్తే అంతు చూస్తామంటున్నారని, రౌడీ ఇజం చేస్తామంటే తోకలు కత్తిరిస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఫయాజ్‌తోపాటు రాష్ట్ర ఉర్దు అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# దేశ వ్యవస్థను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్‌ను నిర్మూలించండి

## - బళ్లారి బహిరంగసభలో ప్రధాని నరేంద్రమోడీ

**బళ్లారి, మే05, ప్రభాతవార్త ;** స్వాతంత్ర్యానంతరం దేశ వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని, దేశంలో ధర్మపరిరక్షణకు పాటుపడే ఆధ్యాత్మిక, ధార్మిక సంస్థలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందని, కాంగ్రెస్‌ను నిర్మూలించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆరోపించారు. బళ్లారి నగరశివారులో జరిగిన బీజేపీ నవకర్ణాటక సంకల్ప సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అవినీతి, అక్రమాలు చేసి దేశ ప్రజల్ని కాంగ్రెస్ వంచనకు గురి చేసిందని, కర్ణాటకలోనూ కాంగ్రెస్ నకిలీ సర్వేలు జరిపింది, డబ్బు మదంతో నకిలీ సర్వేలు సృష్టించి ప్రజల్లో గంధరగోళం సృష్టిస్తున్నారని, కర్ణాటకను దేశంలో నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అన్ని అంశాలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీమ్‌ల పేరిట ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిందని, అవన్నీ ఉత్తుత్తి మూటలేనని, ఎన్నికల ప్రణాళికలో భజరంగదళ్‌ను నిషేధిస్తామని ప్రకటన చేశారని, దమ్ముంటే భజరంగదళ్‌ను నిషేధం చేసి చూడాలని బీజేపీ కార్యకర్తల హర్షద్వానాల మధ్య సవాల్ విసిరారు. సుడాన్‌లో అంతర్గత యుద్ధం జరుగుతుండగా చిక్కుకున్న వేలాది మంది భారతదేశం ప్రజలను, ముఖ్యంగా కన్నడిగులను సురక్షితంగా సొంత ఊళ్లకు చేర్చామని, ఆపరేషన్ కావేరి పేరిట సుడాన్ నుంచి భయాందోళనతో కాలం గడుపుతున్న భారతీయుల్ని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చిన ఘనత తమదేనని చెప్పారు. ఎటువంటి కఠిన పరిస్థితులు ఎదురైనా విదేశాల్లో చిక్కుకున్న భారతీయులకు అండగా తాము ఉంటామని చెప్పారు. ఇదే సందర్భంలో వింగ్ కమాండర్ అభినందన్‌వర్ధమాన్ గురించి ప్రస్తావన తెచ్చిన ప్రధాని పాకిస్థాన్ నుంచి సురక్షితంగా అభినందన్‌ను తీసుకొచ్చామని చెప్పారు. వేలాది మంది విద్యార్థుల్ని ఉక్రెయిన్ నుంచి తీసుకొచ్చామని, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నడుమ చిక్కుకున్న విద్యార్థులతో పాటు వేలాది మంది భారతీయుల్ని క్షేమంగా తీసుకొచ్చామని వివరించారు. బళ్లారి ప్రజలు చూపుతున్న ప్రేమాభిమానం, విశ్వాసం తాను ఎన్నటికీ మరిచిపోలేనని, కార్యకర్తల



కేరింతల నడుమ తెలిపిన మోదీ బీజేపీ ఆదివాసీ, గిరిజన సముదాయాల ప్రజలను ముఖ్యవాహినిలోకి తీసుకొచ్చి వారికి ఉన్నతమైన పదవుల్లో కూర్చోబెడుతున్న ఘనత తమ బీజేపీదేనని చెప్పారు. అదే కాంగ్రెస్ వారు గిరిజనులకు, ఆదివాసీలను అవమానం చేస్తున్నదని, దేశప్రజలు ఇదంతా గమనిస్తున్నారని చెప్పారు. ఆదివాసీ తెగలకు చెందిన మహిళను రాష్ట్రపతిగా చేస్తే కాంగ్రెస్ వారు జీర్ణియించుకోలేక ఏవేవో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో ఈసారి తిరిగి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తీరుతుందని, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచి తీరుతారని తెలిపిన ప్రధాని, మీరంతా నా సమావేశానికి రావడం సంతోషంగా ఉన్నది, అయితే మీరు నాకు ఓ పని చేసి పెట్టాలి. పెడతారు కదా ప్రజలకు అభివాదం చేస్తూ ప్రసంగంలో తెలపగా, అందుకు హాజరైన జనం నుంచి మేము చేస్తామని చేతులెత్తి ప్రధాని మాటకు స్పందన తెలపగా, మీరు ఇళ్లకు వెళ్లి మీ చుట్టుపక్కల, మీ వీధుల్లో, మీ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ మిమ్మల్ని పేరుపేరున అడిగారని, మీకందరికీ నమస్కారాలు తెలిపారని, బీజేపీకి ఓటువేసి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేయాలని పిలుపునివ్వగా, అందుకు హాజరైన కార్యకర్తలు, బీజేపీ మద్దతుదారులు, అభిమానులు, తాము చేస్తామని ముక్తకంఠంతో సమాధానం ఇవ్వగా మోదీ నవ్వుతూ వారికి చేతులెత్తి నమస్కరించి అభివాదం చేసి ప్రసంగాన్ని ముగించారు. ఇదే సందర్భంలో వేదికపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాలైన బళ్లారి, బళ్లారి రూరల్, సిరుగుప్ప, కంప్లీ, సండూరు నియోజకవర్గాల నుంచి వచ్చిన బీజేపీ అభ్యర్థుల్ని వేదికపై పలకరించి తప్పనిసరిగా ఎన్నికల్లో గెలిచి తనకు సందేశం పంపాలని చెప్పడం కనిపించింది. అభ్యర్థులు గాలి సోమశేఖర్‌రెడ్డి, ఎం.ఎస్. సోమలింగప్ప, సురేష్‌బాబు, శిల్పా రాఘవేంద్ర, బి.శ్రీరాములను ప్రధాని మోదీ కరచాలనం చేసి విజయసంకేతం చూపారు. బి.శ్రీరాములు తన ప్రసంగంలో మోదీ సాధించిన ఘనతను బీజేపీ హయాంలో జారీలోకి తెచ్చిన అనేక చారిత్రక అభివృద్ధి యోజనల గురించి వివరించారు.

# రైలు మార్గం పనులతో తెలుగు రాష్ట్రాల రైళ్ల నిర్వాణకు అంతరాయం

## - పలు రైళ్ల రద్దు - ఇంకొన్ని పాక్షిక రద్దు - మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, మే 5 ప్రభాతవార్త** జోన్‌లలో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైళ్ల నిర్వాణకు అంతరాయం ఏర్పడింది.

రద్దైన రైళ్లు :

దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోని వాల్తేరు డివిజన్‌లోని దువ్వాడ రైల్వే స్టేషన్‌లో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న రైలు మార్గం సాంకేతిక పనుల కారణంగా కాచిగూడ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12862 విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 6, 8 తేదీల్లో రద్దు చేశారు. అలాగే ఆగ్నేయ మధ్య రైల్వే జోన్ పరిధిలోని రాయ్‌పూర్ రైల్వే స్టేషన్ యార్డులో జరుగుతున్న పునర్నిర్మాణం, సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 08న విశాఖపట్నం న ఉంచి దుర్గ్‌కు బయల్దేరాల్సిన 10530 ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 09న దుర్గ్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరాల్సిన నెంబర్ 18529 దుర్గ్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :

ఈ నెల 8న సికింద్రాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12771 రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 09న రాయ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12772 సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రాయ్‌పూర్ దుర్గ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 05, 10 తేదీల్లో రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరాల్సిన నెంబర్ 08527 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, ఈ నెల 09 విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 08528 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను మహాసముంద్-రాయ్‌పూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :

ఈ నెల 08న సికింద్రాబాద్ నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12771 రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 9న రాయ్‌పూర్ నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12772 సికింద్రాబాద్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రాయ్‌పూర్ దుర్గ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 5, 10 తేదీల్లో రాయ్‌పూర్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరాల్సిన నెంబర్ 08527 ప్రత్యేక పాసింజర్ రైళ్లను, ఈ నెల 09 విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 08528 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను మహాసముంద్-రాయ్‌పూర్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 08న కొచ్చిన్ నుంచి ఖోర్బా వెళ్లే నెంబర్ 22648 ఖోర్బా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, దర్భాంగ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17008 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు రాయ్‌పూర్‌లో హాల్టింగ్‌ను ఎత్తి వేశారు.

దారి మళ్లించిన రైళ్లు :

ఈ నెల 06, తేదీల్లో బిలాస్‌పూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 17481 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను, రాయ్‌పూర్, గొండియా, బల్హార్షా, వరంగల్, విజయవాడలో మీదుగా మళ్లించారు. అలాగే ఈ నెల 09న బిలాస్‌పూర్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 17481 తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను జర్సుగూడ, సంబల్పూర్, తిత్లాఘర్ రైల్వే స్టేషన్ల మీదుగా మళ్లించారు. ఈ నెల 08న అహ్మదాబాద్ నుంచి పూరికు బయల్దేరే నెంబర్ 12844 పూరి ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 08న ముంబై ఎల్‌టిటి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 22848 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును సరోన, ఉర్కుర, బిలాస్‌పూర్ జర్సుగూడల మీదుగా మళ్లించారు.

ఈ నెల 09న, కొర్బా నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 18517 ఎక్స్‌ప్రెస్ రైలును జర్సుగూడ సంబల్పూర్ తిత్లాఘర్‌ల మీదుగా మళ్లించారు. ఈ నెల 09న, విశాఖపట్నం నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరాల్సిన నెంబర్ 12807 సమత సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడ, బల్హార్షా, నాగ్‌పూర్ మీదుగా మళ్లించారు.

అలాగే ఈ నెల 09న బయల్దేరాలి చేసిన నెంబర్ 17481 బిలాస్‌పూర్-తిరుపతి-కొర్బా-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జర్సుగూడ, సంబల్పూర్, తిత్లాఘర్‌ల మీదుగా మళ్లించారు.



# అద్దంకి ఆర్‌టిసి బస్టాండ్ అంటేనే బెంబేలు ఎత్తుతున్న జనం

## మురికి కుంటలను తలపిస్తున్న ఇన్‌గేటు, అవుట్‌గేటు

**అద్దంకి, మే 5, ప్రభాతవార్త** ఆర్‌టిసిలో ప్రయాణించండి సురక్షితంగా గమ్యం చేరండి అనే నినాదంతో అర్‌టిసి ప్రయాణికులను రాబట్టంలో కొంత మేరకు సఫలమైయిందని చెప్పాలి. అయితే అద్దంకి పట్టణంలో మాత్రం ఆర్‌టిసి బస్టాండ్‌లోకి కొద్దిపాటి వర్షం పడితేనే వెళ్లాలంటే ప్రయాణికులు బెంబేలు ఎత్తిపోతున్నారు. అవుట్ గేటు, ఇన్‌గేటు రెండు పెద్ద మురికి గుంటను తలపిస్తుంది. ఈ రెండు మార్గాల ద్వారా బస్టాండ్‌లోకి వెళ్లాలంటే ఆందోళన చెందుతున్నారు. ఈ నీటిలో గుండా వెళితే ఎక్కడ అంటు వ్యాధులు అంటుకోంటాయే అని అందోళన చెందుతున్నారు. ఈ బస్టాండ్‌లోకి నిత్యమూ ఇటు అద్దంకి డిపోతో పాటు నరసరావుపేట, వినుకొండ, పొదిలి, కనిగిరి తదితర డిపోలతోపాటు, రాత్రి ఉదయ సమయాలలో హైదరాబాద్ నుండి తిరుపతి వరకు వెళ్లే బస్సులు సుమారు 100 నుంచి 150 సర్వీసులు ఈ బస్టాండ్‌లోకి రావాల్సిందే. ఇంత ప్రాధాన్యత కలిగిన బస్టాండ్ ఇన్‌గేటు, అవుట్ గేటు మురికి కూపాన్ని తలిపిస్తుంటే సంబంధిత శాఖ అధికారులు తమకి ఏమి పట్టీనట్లు, వ్యవహరించే దోరణి పట్ల ప్రయాణికులు అవేదన చెందుతున్నారు.ప్రజల భద్రత ఎంత ముఖ్యమో వారి ఆరోగ్యం భద్రత విషయంలో కూడ అంతే శ్రద్ధ తీసుకోవాల్సిన అవశకత ఎంతైనా వుంది. ఈ బస్టాండ్‌లోకి నిత్యమూ వేలాది ప్రయాణికులు వచ్చి పోతుంటారు. ఈ విషయమై స్థానిక ఆర్‌టిసి డిఎం మోహనరావును ప్రభాతవార్త మురికి కుంటలపై వివరణ కోరగా త్వరలో ఈ కుంటలలోకి మట్టితోలిస్తామని వివరించారు.

# సత్యవేడులో గ్రావెల్ విషయంలో రగడ

## - వీధికెక్కిన వైఎస్సార్సీ నేతల తీరు

**సత్యవేడు, మే5 ప్రభాతవార్త:** సత్యవేడులో గత కొంతకాలంగా గ్రావెల్, మట్టి తరలింపు విషయాలపై వైకాపా శ్రేణుల్లో ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగుతోంది. ఇటీవల జగనన్న కాలనీలకు తెలుగుగంగ మట్టి తరలిస్తుండగా వాటిని పోలీస్ అధికారులు అడ్డుకుని వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అప్పట్లోనే పట్టుబడ్డ వాహనాలను భారీ మొత్తంలో అపరాధం కూడా చెల్లించారని సమాచారం. దాంతో వైకాపాలోని ఒక వర్గం విరుచుకుపడి తమను దెబ్బతీశారు..అవకాశం వస్తుంది మేము చూపిస్తాం సత్తా అంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇదిలా ఉండగా మండలంలోని కన్నావరం, ఏయం పురం నుంచి టిప్పర్‌లారీల్లో మట్టి తరలిస్తుండగా వైకాపాలోని మరో వర్గం వాటిని అడ్డుకుని అనుమతులు ఒకచోట ఉంటే మరోచోట నుంచి రాత్రుల్లో మట్టిని ఎలా తరలిస్తారని భీష్మించి నిలదీయడం జరిగింది. దాంతో రెవిన్యూ అధికారులు పది టిప్పర్‌లారీలను సీజ్ చేశారు. చివరకు రెవిన్యూ అధికారులు కొంత అపరాధం వసూలు చేసుకుని వాహనాలను వదిలివేసినట్లు సమాచారం. చివరకు వైకాపాలోని వర్గపోరు నేతలు రాజీ దిశగా ఒకేతాటిపై వచ్చి మీ వ్యాపారం మీది..మా వ్యాపారం మాది అనే దిశగా రాజీ ఫార్మూలకు వచ్చి సద్దుకున్నారని సమాచారం. ప్రజా సమస్యలు తీర్చాల్సిన అధికార పార్టీనేతలు ఇక్కడ మట్టి తరలింపే ధ్యేయంగా లక్షలాది రూపాయలు జోబుల్లో వేసుకుంటున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. వీరి అక్రమ వ్యాపారాలకు పల్లె సీమలు దుమ్ము దూళితో అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కులేదని, సర్వత్ర విమర్శలు ఉన్నాయి.



# ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి అండగా ఉంటాం

## - టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు

**రాజమహేంద్రవరం బ్యూరో, మే 5, (ప్రభాతవార్త):** మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆయన తనయుడు ఆదిరెడ్డి వాసులకు టిడిపి పార్టీ అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో అప్పారావు, వాసులను ములాఖాత్ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానిని కలిసి అన్ని విధాలా ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబానికి ప్రజలలో ఉన్న అభిమానాన్ని ఓర్వలేక అప్పారావు వాసులను అక్రమంగా అరెస్టులు చేయడం సీఎం జగన్ నియంతృత్వ పాలనకు నిలువుటద్దమన్నారు. త్వరలోనే ప్రజలు సీఎం జగన్ పాలనకు చరమగీతం పాడనున్నారని, ప్రజలలో తెలుగుదేశం పార్టీపై పెరుగుతున్న ఆదరాభిమానాలను చూసే సీఎం జగన్ ఆయన మంత్రులు తట్టుకోలేక దేశం పార్టీ నేతలపై అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి తెలపాలి

## -మాయావతికి మహాజన సోషలిస్ట్ పార్టీ డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 5 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై తన స్పష్టమైన వైఖరి తెలపాలని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పి),మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పిఎస్) నాయకులు గోపి మాదిగ,తురక అమర్నాథ్‌లు బహుజన సమాజ్ వాదీ పార్టీ(బిఎస్పీ) అధినేత్రి మాయావతిని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం తాము ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నాడు కాన్షీరామ్ బిఎస్పీ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాంటి ఆయన వారసత్వాన్ని



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎంఎస్‌పి,ఎంఆర్‌పిఎస్ నాయకులు గోపి మాదిగ,తురక

పుణికిపుచ్చుకున్న మాయావతి సామాజిక న్యాయ సూత్రానికి అనుగుణంగా ఉన్న ఎస్సీ వర్గీకరణపై ఆమె వైఖరేంటో స్పష్టం చేయాలన్నారు.దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు కేంద్రానికి లేఖలు ఇస్తుంటే..మాచావతి మౌనంగా ఉండటం దేనికి సంకేతమని ప్రశ్నించారు.6వ తేదీ శనివారం మాయావతి హైదరాబాద్ రానున్నారని,ఆమె తన వైఖరి చెప్పని పక్షంలో అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం శనివారం స్థానిక జగ్జీవన్‌రామ్ పార్కులో ఎంఎస్‌పి,ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహిస్తామన్నారు.



# నిండుపున్నమిన గరుడునిపై మలయప్ప

తిరుమల, మే 5 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరుడు తనకిష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని దివ్యమైన మంగళరూపంలో చల్లటి వాతావరణంలో...శుక్రవారం రాత్రి భక్తులను కటాక్షించాడు. నిండుపున్నమిరోజు శ్రీమలయప్ప స్వామి రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు. చల్లటివాతావరణంలో వింజామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య భక్తకోటిని కరుణించడానికి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు పాల్గొన్నారు.



# బాబర్ ఆజమ్ అరుదైన వరల్డ్ రికార్డ్!

**కరాచి:** పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రపంచ రికార్డు సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా ఐదువేల పరుగులు పూర్తిచేసిన బ్యాటర్‌గా రికార్డుసాధించాడు. బాబర్ 97 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు. గతంలో వేగవంతమైన ఐదువేల పరుగులు రికార్డు దక్షిణాఫ్రికా దిగ్గజబ్యాటర్ హాషీమ్ ఆమ్లాపేరిట ఉంది. ఆమ్లాకు ఈ మైలురాయిని దాటేందుకు 101 ఇన్నింగ్స్ అవసరం అయ్యాయి. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన నాలుగో వన్డేలో 19 పరుగుల వద్ద బాబర్ ఐదువేల పరుగుల మైలురాయిని దాటేసాడు. గత ఏడాది బాబర్ హాషీమ్ ఆమ్లా పేరిట ఉన్న వేగవంత మైన నాలుగువేలపరుగుల రికార్డును స్వల్పతేడాతో వదిలేసాడు. ఆమ్లా 81 ఇన్నింగ్స్‌లో ఈఫీట్ సాధిస్తే బాబర్ 82 ఇన్నింగ్స్‌లో ఆఫీట్‌సాధించాడు. రెండేళ్లుగా ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న బాబర్ ఐదువేల పరుగులు పూర్తిచేసిన 14వ పాకిస్థానీ క్రికెటర్‌గా రికార్డుల్లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న నాలుగో వన్డేలో తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్ 28 ఓవర్లుముగిసేసరికి మూడు వికెట్లనష్టానికి 149 పరుగులుచేసింది. భీకర ఫామ్‌లో ఉన్న ఫకర్‌జమాన్ 14 సత్వరమే ఔట్ కాగా షాన్‌మసూద్ 44, మహ్మద్ రిజ్వాన్ 24 పరుగులుచేసి పర్వాలేదనిపించారు. బాబర్ ఆమ్ 55, అఘాసల్మాన్ ఏడుపరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను పాక్ ఇదివరకే 3:0 సిరీస్‌తో కైవసంచేసుకుంది. ఈ మ్యాచ్‌కాకుండా సిరీస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉంది. అంతకుముందు ఈపర్యటనలో ఐదు జట్లమధ్యజరిగిన్నైదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌డ్రాగాముగిసింది.



# ఆసీస్ ప్లేయర్లు ఐపిఎల్‌ను వదిలేలా లేరు!

## ఐపిఎల్ ప్లేయర్లపై మైకేల్ క్లార్క్ అసహనం

**సిడ్నీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్, యాషెస్ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా ఆటగాళ్లు సిద్ధం అవుతుంటే, మరోపక్క ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌లో ఆసీస్ ఆటగాళ్లు ఆడుతుండటంపై ఆసీస్ మాజీ ప్లేయర్ మైకేల్ క్లార్క్ మండిపడ్డాడు. ఆసీస్ ప్లేయర్లు జోష్ హేజిల్‌వుడ్‌పై తీవ్రస్థాయిలో క్లార్క్ మండిపడ్డాడు. హేజిల్‌వుడ్ ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎందుకు ఆడుతున్నాడో అర్థం కావడంలేదని ఓ పక్క ఆసీస్ ప్లేయర్లంతా యాషెస్ టెస్టుసిరీస్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు సిద్ధం అవుతుంటే జోష్ హేజిల్‌వుడ్‌మాత్రం భారత్‌లోనే ఉన్నాడని విమర్శించారు. నెట్స్‌లో అందరికంటే ఎక్కువగా బౌలింగ్‌చేస్తూ కనిపించాడని, ఆతనికి ఏవిధంగా ఉపయోగమని వీరు ఐపిఎల్ ఆడకుండా ఉండలేక పోతున్నారని, భారత్‌కు మేం ఆడలేం అని చెప్పే ధైర్యంలేకనే ఐపిఎల్ ఆడుతున్నారని క్లార్క్ వెల్లడించాడు. ఆసీస్ ప్లేయర్ గ్రీన్‌తో మాట్లాడానని, కానీ ఆతడు మాత్రం ఐపిఎల్ ఆడతానని చెప్పాడు. ఆసీస్ క్రికెట్‌బోర్డు ఐపిఎల్‌కంటే డబ్బులు ఎక్కువ ఇస్తే తప్ప ఐపిఎల్‌ను వదిలేలా లేరని క్లార్క్ అసహనం వ్యక్తంచేసాడు. ఆసీస్ టెస్టు జట్టులోని హేజిల్‌వుడ్ ఆర్సీబీకి ఆడుతున్నాడు. గ్రీన్ ముంబయి ఇండియన్స్, డేవిడ్ వార్నర్ డిల్లీకేపిటల్‌న కెప్టెన్‌గాను ఉన్నారు. వీరు ఆసీస్ టెస్టుజట్టులో కీలక ఆటగాళ్లు. ఇటీవలే గాయంనుంచి కోలుకున్న హేజిల్‌వుడ్ ఆర్సీబీ తరపున లక్నోతో బరిలోకి దిగాడు. మూడు ఓవర్లు వేసి 15 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు హెలెన్ స్కీవర్ గుడ్‌బై

**లండన్:** ఇంగ్లండ్ స్టార్ మహిళాక్రికెటర్ కేథరీన్ హెలెన్ స్కీవర్ బ్రంట్ 19 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలుపలికింది. అంతర్జాతీయ క్రికెట్ లోని అన్నిఫార్మాట్లనుంచి వైదొలుగుతున్నట్లు ఆమె ప్రకటించింది. ఇంగ్లండ్ జాతీయ జట్టు తరపున బ్రంట్ చివరిసారిగా ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికాలో జరిగిన టి20 వరల్డ్‌కప్‌లో పాల్గొన్నది. 2004లో అంతర్జాతీయ క్రికెట్‌కు వచ్చిన 37 ఏళ్లబ్రంట్ ఇంగ్లండ్ గెలిచిన రెండు ప్రపంచకప్‌ల్లో ఒక టి20 ప్రపంచకప్‌లోభాగంగా ఉంది. రైట్ ఆర్మ్ ఫాస్ట్ బైలర్, లోయర్ ఆర్డర్‌లో ఉపయోగకరమైన బ్యాటర్ అయిన బ్రంట్ 14 టెస్టుల్లో 51 వికెట్లు 184 పరుగులుతీసారు. 141 వన్డేల్లో 170 వికెట్లు 1090 పరుగులుచేసాడు. 112 టి20ల్లో 114 వికెట్లు 590 పరుగులుచేసింది.

బ్రంట్ టెస్టుల్లోమూడుసార్లు, వన్డేల్లో ఐదు సార్లు ఐదు వికెట్లను తీసిన రికార్డునమోదుచేసింది. ఈమె ఖాతాలో రెండు వన్డే హాఫ్‌సెంచరీలు, ఒక టెస్ట్ అర్థశతకం కూడా ఉన్నాయి. కెరీర్ చివరివరకూ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన బ్రంట్ ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాలుగుసార్లు ఎంపిక యింది. బ్రంట్ 2009 టీ20 ప్రపంచకప్‌ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఉత్తమప్రదర్శన చేసింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ గెలిచింది. బ్రంట్ 2022మేలో సహచర మహిళాక్రికెటర్ నాట్ స్కీవర్‌ను వివాహం చేసుకుంది.




# ఎంఎస్‌ధోనీ బయోపిక్ మళ్లీ విడుదల

ముంబయి: దివంగత బాలివుడ్‌నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ అభిమానులకు గుడ్‌న్యూస్‌వచ్చింది. ఆయన నటించిన ఎంఎస్‌ధోనీ ది అన్‌టోల్డ్ స్టోరీ ఇపుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో మళ్లీ విడుదల ట్రెండ్ నడుస్తోంది. ఇప్పటికే అలా ఎన్నో సినిమాలు బాక్సాఫీస్‌వద్ద దుమ్ము రేపాయి. టీమిండియా క్రికెటర్ మహేంద్రసింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా 2016లో విడుదలయి బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలతిచింది. ఈ చిత్రంలో సుశాంత్‌సింగ్‌దోనీ పాత్రలో నటించగా దిశా పటాని, కియారాఅద్వానీలు హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు ముందు, ఆ తర్వాతకూడా పలుక్రీడాకారుల బయోపిక్‌తో సినిమాలు వచ్చినా ఎంఎస్‌ధోనీ చిత్రానికున్నంత ఎఫెక్ట్ రాలేదు. వసూళ్ల సాధించలేదు. ఇపుడుఐపిఎల్ సీజన్‌కూడా నడుస్తుండటంతో అటు క్రికెట్, ఇటు సినీ అభిమానులకోసం ఈసినిమాను ఈనెల 12వ తేదీ మరోసారి ప్రేక్షకులకోసం విడుదల చేస్తున్నారు. మహీ ఫిర్ ఆరహాహై అన్న ట్యాగ్‌లైన్‌తో ఇపుడు ప్రచారం కూడాప్రారంభించారు.

# సూర్యభాయ్‌కి డబ్ల్యుటిసికి ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో మంచి ఫామ్ అందుకున్న స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్‌ను ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ టీమ్‌కు పంపించేయోచనలో బిసిసిఐ ఉంది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేసిరీస్‌లో వరుసగామూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌చేరిన ఆతడు ఐపిఎల్ 2023ను కూడా విఫల హీరోగానే ప్రారంభించాడు. ఇపుడు మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. చివరిగా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడు అర్ధశతకాలుసాధించాడు. ఈ క్రమంలోనే ఆతడిని డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు పంపించాలని బిసిసిఐ భావిస్తోంది. అద్భుత ఫామ్ చూపించిన సూర్య భాయ్ రంజీట్రోఫీలో కూడా పర్వాలేదనిపించాడు.

దీనితో ఆతనికి టెస్టుల్లోకూడా ఛాన్స్ ఇవ్వాలని బిసిసిఐ భావించింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలిటెస్టులో అయ్యర్‌కు గాయం కావడంతో సూర్యకు ఛాన్స్‌వచ్చింది. గతంలోని వైఫల్యాలు పట్టించుకోకుండా సూర్యకుమార్‌కు డబ్ల్యుటిసి ఫైనల్ ఆడించేందుకు పంపించాలనే భావనలో బిసిసిఐ ఉంది.



# డగౌట్‌లో కోచ్‌లు గ్రౌండ్‌లోకి దేనికి?

## గంభీర్, కోహ్లీ వివాదంపై మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ ఓపెనర్ లక్నో సూపర్‌జెయింట్స్ మెంటార్ గౌతమ్ గంభీర్‌పై ఇంగ్లండ్‌మాజీ క్రికెటర్‌మైఖేల్ వాన్‌అగ్రహం వ్యక్తంచేసాడు. కోచ్‌లు డగౌడ్‌లోనే ఉండాలని మైదానంలోకి రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. కోహ్లీతో గొడవపై స్పందించిన మైఖేల్ వాన్ గంభీర్ తీరును తప్పుపట్టాడు. ఆట గాళ్ల మధ్యవివాదంతలెత్తితే కోచ్‌లో మధ్యలో దూరిపోవా ల్సిన అవసరం లేదంటూ గంభీర్ తీరును తప్పుపట్టాడు. కోచ్‌లు సంయమనం పాటించాలని సూచించాడు. మైదానంలో ఆట గాళ్లు గొడవలు పడటం సహజమని ఆటలో భావోద్వేగాలు కూడా మిళితమై ఉంటాయని, అలా అని ప్రతిరోజూ ఇలాంటి వివాదాలు జరగ వని అన్నాడు. ఏదేమైనా ఇలాంటివి జరిగినపుడు కోచ్‌లు సంయమనం పాటించాలని, క్రికెటర్లు కాకుండా ఇతర సహాయ సిబ్బంది ఆటలో ఎందుకు జోక్యంచేసుకుంటారో నాకు అర్థం కావడంలేదని అన్నాడు.

మైదా నంలోజరిగింది మైదానం వరకే పరిమితం చేయాలని, గొడవ పెద్దది చేయకూడదన్నాడు. ఇద్దరు ఆటగాళ్లమధ్య వాగ్వాదం జరిగితే వాళ్లే కాసేపటికి సర్దుకుంటారని, డగౌట్‌లో కూర్చో వాల్సిన కోచ్‌లు వెళ్లిమధ్యలో దూరిపోకూడదని సూచించాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో నుంచి గమనిస్తూ పరిస్థితిని గమనించి అందుకు తగ్గచర్యలు తీసుకోవాలని అన్నారు.

# తగ్గిన డీమ్యాట్ ఖాతాలు!

**ముంబై, మే 5:** డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు డిసెంబర్ 2020 తర్వాత ఈ ఏప్రిల్‌లో కనిష్టస్థాయికి చేరాయి. ఏప్రిల్‌లో కేవలం 1.60 మిలియన్ ఖాతాలు మాత్రమే ఓపెన్ అయ్యాయి. 18నెలలుగా అస్థిరమైన మార్కెట్లు, ఆకర్షణీయమైన ధరలతో కూడిన భారీ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లు లేకపోవ డం, ముఖ్యంగా స్మాల్, మిడ్ క్యాప్ సెగ్మెంట్లలో తగ్గుదల వంటి కారణాల వల్ల డీమ్యాట్ ఖాతా ఓపెనింగ్‌లు తగ్గుముఖం పట్టాయని విశ్లేషకులు చెబు తున్నారు. ప్రస్తుతం దేశంలో డీమ్యాట్ ఖాతాల సంఖ్య 116.04 మిలి యన్లను దాటింది. ఇది ఒక నెల క్రితం కంటే కేవలం 1.6 శాతం ఎక్కువ. ఒక సంవత్సరం క్రితం కంటే 26శాతం పెరిగింది. సెప్టెంబరు 2021 నుంచి మార్చి 2023 మధ్య సెన్సెక్స్ 0.23 శాతం, నిఫ్టీ 1.5శాతం పడిపోయాయి. అయితే ఈ కాలంలో బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఒక్కొక్కటి 4శాతానికి పైగా పడిపోయాయి. మార్కెట్‌లో ఇటీవలి అధిక అస్థిరత ఫలితంగా కొత్త తరం క్రియాశీల వ్యాపారులకు నష్టాలు వచ్చాయి. దీంతో చాలా మంది మార్కెట్ నుంచి నిష్క్రమించారు.




మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్ట మేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్‌లు) స్థిరమైన వృద్ధి నెలకు రూ.14వేల కోట్లను అధిగమించడం, మార్కెట్‌కు సానుకూల పరిణామంగా చెబుతున్నారు. డీమ్యాట్ ఖాతాలపై ఆసక్తి కోల్పోవడానికి ఐటి రంగంలో కొనసాగుతున్న సంక్షోభం కూడా కారణమని కొందరు విశ్లేషకులు పేర్కొన్నా రు. కొత్త ఖాతా తెరవడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐటి, తీవ్రమైన అనిశ్చితిలో ఉందని చెబుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోం సౌకర్యాల లభ్యత తగ్గడం, ఎక్చేంజ్ మార్జిన్‌లను కఠినతరం చేయడం కూడా మార్కెట్ కార్యకలాపాల క్షీణతకు కారకాలు కావచ్చని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ రీసెర్చ్, ప్రశాంత్ తాప్సే అన్నారు. 2021 అక్టోబర్‌లో అత్యధికంగా 3.5 మిలియన్ల డీమ్యాట్ అకౌంట్లు ఓపెన్ చేశారు. ఆ తర్వాతి మూడు నెలలు కూడా డీమ్యాట్ ఖాతాలు భారీగా ఓపెన్ అయ్యాయి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతి కూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. అమెరికా ప్యాక్‌వెస్ట్ బ్యాంక్‌కార్ప్ కూడా పతనం అంచుకు చేరుకుందన్న వార్తలు ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. మరోవైపు ఐరోపా కేంద్ర బ్యాంకు వడ్డీరేట్లను పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయంగా ఆర్థిక, బ్యాంకింగ్ రంగ షేర్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 694.96 పాయింట్లు క్షీణించి 61,054.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 186.80 పాయింట్లు క్షీణించి 18,069 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, నెస్లే ఇండియా, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గుజరాత్‌లోని ప్లాంట్ నుంచి వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభమైనట్లు గ్రీన్‌ప్లై ఇండస్ట్రీస్ ప్రకటించింది. కంపెనీ షేరు శుక్రవారం 9.32 శాతం పెరిగి రూ.156 వద్ద నిలిచింది.




# ఆపిల్‌కు భారత్ మంచి మార్కెట్

**వాషింగ్టన్, మే 5:** భారత మార్కెట్‌పై ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పటితో పోలిస్తే, భారత్‌లో మధ్య తరగతి కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని పేర్కొన్నారు. వీరిలో కొంత మందైనా ఐఫోన్ కొనే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో భారత విపణి కీలక దశకు చేరుకుందని తెలిపారు. పరోక్షంగా ఐఫోన్ సహా ఆపిల్ ఉత్పత్తులకు ఆదరణ పెరిగే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ పనితీరుపై కాన్ఫరెన్స్ కాల్‌లో షేర్‌హాల్డర్లతో కుక్ మాట్లాడారు. ఆపిల్‌కు భారత్ "అద్భుతమైన మార్కెట్ " అని, కంపెనీ ప్రధా నంగా ఇక్కడి విపణిపై దృష్టిసారించిందని అన్నారు. మార్చితో ముగిసిన మూడు నెలల వ్యవధిలో భారత్‌లో ఆపిల్ రికార్డుస్థాయి వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. వార్షికంగా చూస్తే రెండంకెల వృద్ధితో బలమైన ఫలితాలు నమోదయ్యాయని వెల్లడించారు. ఆపిల్ బ్రాండ్‌పై ఇక్కడి ప్రజలకు ఉన్న ఆసక్తిని తాను ఇటీవలి పర్య టనలో స్పష్టంగా గమనించినట్లు తెలిపారు. భారత విపణిపై ఎంతో ఆశావహంగా ఉన్న కుక్, సమావేశంలో దాదాపు 20సార్లు భారత్ గురించి నొక్కి చెప్పినట్లు తెలిసింది. కేవలం విక్రయాలపరంగానే కాకుండా ఆయిల్ తయారీ విషయంలోనూ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. చైనా నుంచి ఇతర దేశాలకు విస్తరించే క్రమంలో ఇండియాపై ప్రధానంగా దృష్టిసారించింది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి ఆపిల్ దాదాపు 5.5 బిలియన్ డాలర్లు విలువ చేసే ఉత్పత్తులను ఎగుమతి చేసింది.



# వాణిజ్యం

# యుఎస్ అధ్యక్షుడితో సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల భేటీ

**వాషింగ్టన్, మే 5:** అల్ఫాబెట్, గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సహా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీల సిఇఒలతో అమెరికా అధ్యక్షుడు గురువారం భేటీ అయ్యాడు. ఏఐ ఉత్పత్తులను వినియోగానికి తీసుకొచ్చే ముందు అవి సురక్షితమేనని నిర్ధారించుకోవాలని వారికి బైడెన్ సూచించారు. జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ యేడాది ప్రచారానికి నోచుకుం టున్న విషయం విదితమే. చాట్‌జిపిటి ఎన్నో సంచనాలకు కేంద్ర బిందువుగా మారింది. దీనికి వచ్చిన ఆదరణతో సెర్చింజిన్ దిగ్గజం గూగుల్ బార్డ్ పేరుతో అప్లికేషన్‌ను తెచ్చింది. ఇది కూడా చాట్‌జిపిటి మాదిరే పనిచేస్తుంది. ఈ తరహా టూల్స్‌ను లక్షలాది మంది పరీక్షిస్తున్నారు. స్క్రీన్‌ప్లే, రెజ్యూమ్, ఇలా కావాల్సిన ప్రతి అంశంపై స్పష్టమైన సమాచారం ఇవ్వడం చాట్‌జిపిటి ప్రత్యేకత. దీంతో టెక్నాలజీతో గోప్యతకు భంగం కలుగుతుందన్న ఆందోళన మొదలైంది. చాట్‌జిపిటిని అమెరికా అధ్యక్షుడు కూడా పరీక్షించి చూశారు. ఆర్టిఇఫిషియల్ ఇంటెలిజెన్స్ వ్యక్తులు, సమాజం, జాతీయ భద్రతకు ముప్పుగా మారకుండా రిస్క్‌లను అధిగమించాలని బైడెన్ సూచించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్ ప్రకటన విడు దల చేసింది. కంపెనీలు తమ ఏఐ సిస్టమ్స్ విషయంలో విధానకర్తలతో పారదర్శకంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సమావేశం ఎత్తి చూపించింది. "అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ టెక్నాలజీకంపెనీల అధిపతులతో మాటా ్లడుతూ, టెక్నాలజీ జీవితాలను మెరుగుపరు స్తుంది.

కానీ భద్రత, గోప్యత, పౌర హక్కుల విషయం లో ఆందోళనలకు కారణమవుతోంది. ఆర్టిఫిషియ ల్ ఇంటెలిజెన్స్ ఉత్పత్తులు భద్రమేనటూ చట్ట పరమైన బాధ్యత తీసుకోవాలి. అవసరమైతే ఈ విషయంలో నూతన చట్టాలను తీసుకురావడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ప్రకటించారు.



# భారత్‌లో డిజిటలైజేషన్ జెట్ స్పీడ్..

**న్యూఢిల్లీ, మే 5:** పెద్దనోట్ల రద్దు, కరోనా వంటి సంక్షోభాల వల్ల పలు దేశాల పరిస్థితి హీన స్థితికి దిగజారిపోయింది. కానీ వీటి కారణంగా భారత్‌లో మాత్రం డిజిటల్ చెల్లింపుల్లో భారీ మార్పులు జరిగాయని చెప్పుకోవచ్చు. రిలయన్స్ జియో మార్కెట్లోకి అడుగుపెట్టడంతో మొదలైన డిజిటల్ విప్లవం, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతూ విస్తరి స్తోంది. వ్యాపారలావాదేవీల్లో డిజిటల్ విధానంలో చెల్లింపుల వాటా 2026 నాటికి 1.5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని ఓ నివేదిక వెల్లడించింది. రానున్న మూడేళ్లలో 50శాతం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుదని అంచనా వేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ పేర్కొంది. అప్పటికి భారతదేశ గృహ వినియోగం మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది. ఎగువ-మధ్యతరగతి, అధిక ఆదాయ విభాగాల ప్రజలు డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా చేస్తున్నట్లు బైన్ అండ్ కంపెనీ నివేదిం చింది. వ్యక్తి-వ్యాపారి విభాగంలోని యుపిఐ చెల్లింపులు కూడా దాదాపు ఒక లక్షకోట్ల డాలర్లు దాటినట్లు పేర్కొంది. ప్రస్తుతం సాంకేతికత, ఆర్థిక రంగం ఊపందుకోవడంతో భారత దేశం నగదు రహిత ఆర్థిక వ్యవస్థగా మారనుంది. దాదాపు 350-400 మిలియన్ల డిజిటల్ వినియోగదారులతో వచ్చే మూడేళ్లలో సుమారు 50శాతం నగదు రహిత విధాన్ని ఇండియా అవలంభించనున్నట్లు తెలిసింది.

# 250 మందికి మీషో ఉద్వాసన

**న్యూఢిల్లీ, మే 5:** సాఫ్ట్ బ్యాంకు మద్దతు ఉన్న ఇ-కామర్స్ యూనికార్న్ మీషో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 15శాతానికి సమానమైన 251 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఉద్యోగులకుఅంతర్గత ఇ-మెయిల్ ద్వారా సమాచారం అందచేసింది. యేడాది వ్యవధిలో ఉద్యోగులను తొలగించడం ఇది రెండోసారి. గతంలోనూ 250 మందిని తీసివేసింది. స్థూల ఆర్థిక పరిస్థితులు సవాల్‌గా మారిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు తప్పనిసరైనట్లు మీషో సిఇఒ విదిత్ ఆత్రే లేఖలో పేర్కొన్నారు. ఉద్వాసనకు గురైన ఉద్యోగులు వారి మేనేజర్లతో వ్యక్తిగతంగా మాట్లాడే వెసులు బాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల నియామకాల్లో జాగ్రత్తగా వ్యవహరించాల్సిం దని అన్నారు. అలాగే సిబ్బందిని సమర్థంగా వినియోగించుకోవడంలోనూ కొన్ని తప్పులు జరిగాయని వ్యాఖ్యానించారు. వీటిని నివా రించడంలో ఇంకా మెరుగ్గా పని చేయాల్సిం దని పేర్కొన్నారు. ఉద్యోగం కోల్పోయిన వారికి కంపెనీ తరపున సహకారం అందిస్తామని ఆత్రే తెలిపారు. ఏకకాలంలో 2.5 నుంచి 9 నెలల వేతనాన్ని పరిహారంగా అంద చేస్తామని వెల్లడించారు. ఉద్యోగుల పదవి, పని చేసిన కాలం, వేతనం ఆధారంగా పరిహార ప్యాకేజీ ఉంటుందని పేర్కొన్నారు. బీమా ప్రయోజనాలను కొనసాగిస్తామని తెలిపారు.

# నష్టాల్లో హెచ్‌డిఎఫ్‌సి షేర్లు

**ముంబై, మే 5:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం 6శాతం క్షీణిం చాయి. విలీన హెచ్‌డిఎఫ్‌సి ఎంటిటి అవుట్‌ఫ్లోలలో 150-200 మిలియన్ డాలర్లను చూడవచ్చని ఇండెక్స్ అగ్రిగేటర్ ఎంఎస్‌సిఐ క్లయింట్‌లకు అప్‌డేట్‌లో తెలిపింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు బిఎస్‌ఇలో 5.56 శాతం క్షీణించి రూ.1,631 కనిష్టస్థాయికి చేరుకున్నాయి. హెచ్‌డి ఎఫ్‌సి షేర్లు 4.97శాతం పడిపోయి రూ.2,720కి చేరాయి. రెండు కంపెనీల మార్కెట్ విలువ ట్రేడింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే రూ.63,870కోట్లు పడిపోయింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 74శాతం విదేశీ యాజమాన్య పరిమితికి లోబడి ఉంటుంది. ప్రస్తుత విదేశీ పెట్టుబడులు పరిమితి కంటే 15శాతం తక్కువగా ఉంది. అందుబాటులో ఉన్న తాజా షేర్‌హోల్డింగ్ బహిర్గతం ఆధారంగా, కొనుగోలుతర్వాత సంస్థ విదేశీపెట్టుబడులు పరిమితికంటే 15శాతం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.